


Volume Two

# THE VOICE OF TRUTH
# సత్యవాణి
# INTERNATIONAL


నీదేవుని కలిసి కొన్నావా?
పేజీ -7

విశ్వాస చిత్రములు
పేజీ - 38

బాప్తిస్మము ఏల ముఖ్యము
పేజీ - 57

దీనిని నేను చేసాను
పేజీ - 63

మనుష్యులు ఎక్కువ లోబడే ఆజ్ఞ
పేజీ - 85



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టు బాక్సు నెం. - 80, కాకినాడ, ఆం.ప్ర. - 533 001.

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A Word....

How easy it is to drift through life, allowing the days to slide by each other, with very little sensd of urgency about their passing. often it is only as dramatic changes are on the brink of being made that we realize, with the impact of a physical blow, just how urgent this matter of "iife" really is.

We have a few short years to learn God's truth and then to develop as children in HIs family for our own spiritual and physical welfare.

Sadly, we have even less time to understand and mould and shape the children God has given into our hands. Looking from the vantage point of the birth of a baby, the road to its independence seems long and filled with opportunities to instill values and truth in his/her heart. But a few breaths later, parents are waving goodbye to a newly married son or daughter, while realizing that the opportunity to seriously form that child has come and gone.

The haunting question, then, will be an eternal one: Did we pass on to that soul - dearest to us - a living faith in God, a strength and conviction which will weather every challenge, every storm?

Living - and teaching our children to live - can be done only once. God help us not to fail.

******


**STAFF :**

**Editor-in-Chief:** J.C. Choate
**Managing Editor:** Byron NIchols
**Layout Editor:** Betty Burton Choate
**Art Consultant:** Steven B. Choate
**Computer Consultant:** Bradely S. Choate

**WRITERS:**

George Akpabli
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roy Beasley
Tom Blake
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Willard Collins
Sunny David
Hans Dederscheck
David Deffenbaugh
Clarence DeLoach, Jr.
Bobby G. Dockery
Demar Elam
Garell L. Forehand
E. Claude Gardner
R. Gnanasundaram
Gary C. Hampton
W. Douglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keese
Tom Kelton
Dalton Key
Connie lee Krute
Mack Lyon
Cecil May, Jr.
Bill McFarland
Hollis Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
DonL. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
Harvey Porter
G. F. Raines
Betty Tucker
Ken Tyler
Don L. Walker
Steve Williams
William Woodson


Sister magazines for which **THE VOICE OF TRUTH INTERNATIONAL** Serves as a feeder:

**The Bible Teacher,** English, New Delhi, India
**The Word of Truth,** Telugu, Kainada, India
**The Way of Truth,** Tamil, Bangalore, India
**The Voice pf Truth,** Tami, Erode, India
**The Bible Truth,** Malayalam, Trivandrum, India
**The Voice of Truth,** Angami Naga, Nagaland, India
**The Voice of Truth,** English, Colombo, Sri Lanka
**The Voice of Truth,** B. Indonesia, Kakarta, indonesia
**The Evangelist,** English, Singapore for Sarwak
Copies printed in bulk for the philippines and Russia


**THE VOICE OF TRUTH INTERNATIONAL** is published by churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వాయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
Telugu Edition
Managing Editor : **Joshua Gootam**
P.O. Box - 80, **Kakinada**
A.P. - 533 001, India.


Readers' requets for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. our goal is to strive for excellence.

# విషయ సూచిక


**దేవుడు**

| | | |
|---|---|---|
| నీదేవుని కలిసికొన్నావా? | – | 7 |
| దైవత్వము | – | 8 |
| క్రీస్తు యొక్క అవతారము | – | 12 |
| సిలువమీద | – | 14 |
| మానవుల – జ్ఞానము | – | 15 |

**ఋజువులు**

| | | |
|---|---|---|
| అవిశ్వాసము యొక్క నిర్వీర్యత | – | 17 |
| నీవు ఏ విశ్వాసము నెంచుకొందువు? | – | 19 |

**దేవుని వాక్యము**

| | | |
|---|---|---|
| బైబిలు స్టడీలో గల యభిప్రాయములు | – | 23 |
| దేవుడు చెప్పాడు.. అదేచాలు | – | 25 |
| గొప్ప సంగతులు | – | 93 |

**జీవన విధానము**

| | | |
|---|---|---|
| సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము | – | 26 |
| మానవ ప్రమాణములు విసర్జింపబడాలి | – | 28 |
| బాప్తిస్మము యొక్క ప్రయోజనము | – | 29 |
| యోగ్యముగా ఇచ్చుట | – | 31 |
| పాపము | – | 34 |
| ప్రభురాత్రి భోజనము | – | 36 |
| విశ్వాస చిత్రములు | – | 38 |
| ఆయనను శ్రద్ధగా వెదకు కొద్దిమంది | – | 41 |
| దేవుడు కోరునది | – | 43 |

**సంఘము**

| | | |
|---|---|---|
| సంఘము కొరకు ప్రభువు యొక్క ఆసక్తి | – | 45 |
| ఆదిమ సంఘము ఏల విజయమొందెను? | – | 47 |
| క్రొత్త నిబంధన క్రైస్తవ్య పునరుద్ధరణ | – | 49 |
| సంఘ సభ్యుడగుటను గూర్చి | – | 51 |
| దేవుని బిడ్డలను గుర్తించుట | – | 52 |
| క్రీస్తు సంఘమును పరిశోధింపవలెను | – | 53 |
| క్రీస్తు సంఘమనగా నేమి? | – | 84 |

**క్రైస్తవ జీవితము**


| | | |
|---|---|---|
| తెలివి యొక్క పాత్ర | – | 54 |
| సేవించుటకు విమోచంపబడితిమి | – | 55 |
| బాప్తిస్మము ఏల ముఖ్యము? | – | 57 |
| క్రైస్తవునిగా ఎందుకు ఉండాలి? | – | 59 |
| దేవుడు జతపర్చినవి | – | 61 |
| దేవుని బిడ్డ పతనమవగలడా? | – | 88 |


**క్రైస్తవ గృహము**


| | | |
|---|---|---|
| స్త్రీయొక్క విలువ | – | 63 |
| దేవుని కంటే జ్ఞానులమా? | – | 65 |
| ఏలీ కుమారులనుండి పాఠములు | – | 67 |
| కాలము గడిచి పోవుచున్నది | – | 69 |
| పసి పాపకు బాప్తిస్మమిచ్చుదమా? | – | 70 |
| ప్రమాదకర ఆలోచన | – | 75 |



**క్రైస్తవ కృషి**


| | | |
|---|---|---|
| ఆకలిగొని యుండుడి | – | 74 |
| అనేక సంఘములు | – | 76 |
| మీ వలలు వేయుడి | – | 77 |
| సంతోషముగా జీవించుట యెట్లు | – | 79 |
| మౌనమా? లేక విధేయతా? | – | 80 |
| నీవు ఏశాఖకు చెందినవాడవు? | – | 82 |
| ఒనేసిఫోరును ఎరుగుదువా? | – | 86 |
| మనుష్యులు ఎక్కువ లోబడే ఆజ్ఞ | – | 85 |


## POEMS & FEATURES


| | | |
|---|---|---|
| Teen Prayer | - | 20 |
| Bible Word Power | - | 21 |
| How well do you know ? | - | 24 |
| Born into Poverty | - | 27 |
| Book of Mark | - | 30 |
| Who is Jesus? | - | 42 |
| Who Am I? | - | 44 |
| The Strength of Love | - | 48 |
| Portrait of One winning | - | 56 |
| Dangerous Thinking | - | 60 |
| The Clock | - | 61 |
| Verse Search | - | 62 |
| Your Name | - | 87 |

# INTRODUCING



## WHAT A JOY !

J.C. CHOATE
EDITOR - IN - CHIEF

What a joy it is to know that there is one true and living God, the creator of the universe and all things therein, and that He still reigns and is in charge of all things! What a joy to know that Christ is the Son of God and that He was willing to die on the cross that we might be saved! What a joy to be able to read and study the Bible and to know that it is the inspired word of God revealing the Lord's will to us!

What a joy to have the gospel and to be able to obey its commands for the remission of our sins! What a joy it is to be a Christian, to be a child of God, to be able to wear the Lord's name, and to represent Him! What a joy it is to be a member of the Lord's family, the church, the greatest institution in all the world! What a joy it is to worship Him each first day of the week in spirit and in truth, engaging in those acts of adoration He has specified in His word!

What a joy to be able to preach and teach the gospel and to take it to every creature under heaven! What a joy it is to live the Christian life, to know it is the superior way of life and brings blessings and hope to all who are a part of it!

God is the creator, dealing with His creation. God is all-wise, but man is not always so wise. The Lord is perfect and without sin, but we are not perfect and we do have sin. In spite of our imperfections, God loves us. He thinks in our interest, and wants to save us and bless us, but He does these things on His terms, not ours. Who are we to tell Him what He must do or must not do? We can only thank Him that He has revealed His will to us, has made it plain and simple, and that we can know the truth and obey it in order to be saved. Why shouldn't that be enough?

How sad it is that most people of the world choose every way but the right way. They follow every voice but the Lord's. They reject the only one who can save them.

Even in the church, there are those who grow bored with the Lord's way, deciding it is too narrow and strict. They mock it and belittle it, and want to liberalize and change it. Like Israel of old who wanted a king as the nations around her, some Christians want to be like their religious neighbors, preaching what they preach, worshipping as they worship, desiring to be accepted by them.


God told Israel the great price she would have to pay if she rejected Him. Those of our day who reject the Lord will like wise have to pay with the loss of their souls, and the loss of the souls of their children for perhaps generations to come.

What we must realize is that the Lord is the way, that there is but one way, and that His people must be a peculiar people, different from the world and different even from the religious world. Those who find no joy in that way will turn aside to follow human reasoning, to their own destruction.

The Lord's way is perfect and cannot be improved on. Certainly, as humans we have our failures, our weaknesses, and our needs, but we should not blame these short-comings on the Lord. And we must not seek to change the pattern of His truth simply because we find ourselves not properly living up to His standard. We are the ones who need to change: change from our way and the ways of men to the way of he Lord, change from sin to righteousness, change from disobedience to obedience, change from mockery to reverence, and change from unfaithfulness to faithfulness. Furthermore, as God's people, we need to change from inactivity to work and service, from methods that are ineffective to those that will bear fruit (based on God's teaching, of course), from sitting to going, from being negative to being positive, and from unbelief to a life of faith.

How sad it is when insignificant men become dissatisfied with the Lord and His way, and actually set about to correct God! Such heresy will cause us to miss all He has in store for us in this life, and in heaven itself. We need to repent, set our eyes on the Lord, and go forward to do all of those things He wants us to do. When we busy ourselves in His cause we will find joy and satisfaction, which will allow us no time for negative attitudes.

Why should we ever question the Lord and His way? Certainly, we are not to be blind and gullible, but truth is truth, and it does not change, even as God does not change. What a joy to belong to God and to be faithful to Him that we may be saved in this world and in the world to come! There is no better way. There is no other way.



# OUR APPROACH

Byron Nichols
Managing Editor


The early response to the first issue of this new publication has truly been gratifying. Words of commendation and encouragement have come from a wide array of sources, all of which serves to reinforce our conviction that **THE VOICE OF TRUTH INTERNATIONAL** is a much-needed tool.

We are the first to realize and acknowledge that the first volume reveals the human involvement - yes, there are some errors. Hopefully there were no errors with respect to what was being taught. Your patience with us as we work out some of the flaws in our operation is anticipated and will most definitely be appreciated.

Many have expressed appreciation for the biblical emphasis of the contents, the brevity of the articles, the wide variety of subjects dealt with, the fact that the

articles are not difficult to read and understand, and that the size, quality, and overal appearance of the magazine are appealing to you. These are the kinds of things that we need very much to know if we are to succeed in producing a magazine that is going to fill a significant need.

We are engaged in a very difficult task as we try to present material which will meet the needs of our readers. Our reading audience is exceedingly diverse. Our readers come from many different religious back grounds, a wide variety of interests and needs, and very different levels of spiritual maturity and understanding. All of this means that we will never be able to produce an issue of the magazine with every article being what is most suitable for any individual. However, with each issue containing so many articles and with as much variety as ours will have, we believe and earnestly desire that there will always be several articles each time that will be profitable for everyone.



## వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
## జాషువా గూటం
## అసోషియేట్ ఎడిటర్

"సత్యమునందు వారిని ప్రతిష్ట చేయును, నీవాక్యమే సత్యమని" యేసు ప్రభువు పలికారు. ఆయన సత్యవాక్యాన్ని సాధ్యమైనంతమట్టుకు కలుషితం చేయడానికే అపవాది మొదట్నుండీ ప్రయత్నించుచున్నాడు . అందువలన నేటి మత ప్రపంచములో అనేక బోధలు, ఆచారాలు, సంఘాలున్నాయి. ఇవన్నీ బైబిల్నుండే కలిగినవని వారంటారు. అవన్నీ బైబిలు నుండి కలిగినవి కావని సత్యవాక్యం నెరిగిన ప్రతివారు చెప్పగలరు, చెబుతారు.

సత్యవాక్యాన్నెరుగని వారు సయితము ఎరిగే లాగున **Voice of Truth International** ప్రచురించు చున్నాము. వేల కొలది గృహాలకు ఉచితంగానే పంపిణీ చేస్తున్నాము. ఈ దిశగా మా ప్రయత్నంలోని మొదటి సంచిక మీ యొక్క ఆదరణలను, అభినందనలను అందుకొన్నందుకు చాల సంతోషం. కొందరు తమ అభిమానాన్ని దిగువ రీతుల్లో లిఖించారు;

"క్రీస్తు సంఘాభివృద్ధికి మీరు చేస్తున్న కృషికి మా వందనములు. ముఖ్యంగా సత్యవాణి ఇంటర్నేషనల్ ఎంతోమందిని సత్యంలోనికి నడిపించు చున్నది. ఆ మేగజైనును తెలుగులో కూడ తీసుకొనివచ్చి నందుకు మీరు ఎంతైనా శ్లాఘనీయులు. చిన్న చిన్న వ్యాసాలే అయినప్పటికీ గొప్ప గొప్ప సత్యాలతో ఆద్యంతం ఎంతో ప్రయోజన కరంగా ఉన్నాయి"

– ఎ. శ్రీనివాస్ రావ్, తెనాలి.

" **Voice of Truth International** తెలుగు అనువాదం చదివాను. విషయ సూచికలో వివిధ శీర్షికల విభజన వర్గీకరించి చూపుట ద్వారా సామాన్యులకు ప్రత్యేకించి బోధకులకు "సత్యవాక్యమును సరిగా విభజించుటను గూర్చి (2 తిమోతి 2:15) విపులీకరించునట్లుంది. ఆయా అంశములు శీర్షికలకు సందర్భానుసారంగా చిత్ర పటములను సయితము చిత్రించుటలోను పత్రిక సంపాదక వర్గము వారికున్న అచంచల చిత్తశుద్ధి, హృదయ నిర్మలత్వము, భక్తి విశ్వాసములే యా పత్రికను సర్వాంగ

సుందరముగా సర్వసృష్టికి (సర్వ జనులకు సువార్త) అందించుటలో యావన్మంది కృషి ప్రశంశనీయము. ఇట్టి తలాంతులకు తలంపుకును దేవుడు వారికి ఆశీర్వాదకరముగా యిచ్చినందుకు సమస్త చదువరులు ఆత్మీయానందము పొందుటతో పాటు మరిన్ని ఆత్మ ఫలసేకరణకు అనువుగానున్నదనుట సత్యము. చక్కటి అనువాదములకై మీకు వందనములు. నా ప్రత్యేక మనస్సుమాంజలులు. ఆంధ్ర క్రైస్తవ లోకానికి యిటువంటి ఆత్మీయ ఆధ్యాత్మిక పత్రికలు బహుశ యిదే ప్రధమము. ఇట్టి కృషికి సాటియైనది తెలుగున మరొకటి లేదు. మతశాఖల వారికిది సుత్తె కనువిప్పు కలిగిస్తుందని, విసరినవలయై ప్రభువు నిర్దేశించిన రీతిలో పనిచేసి సత్యసామ్రాజ్య విస్తరణ సమృద్ధిగా జరుగును గాక! ”

– కె.యస్.సంగీతరావ్, హైదరాబాదు.

“సత్యమును అమ్మి వేయక దానికొని యుంచుకొనుము. జ్ఞానమును ఉపదేశమును వివేకమును కొని యుంచుకొనుము” అని జ్ఞానియైన సొలొమోను చెప్పాడు(సామె 23:23). ఏలయనగా “ కృపా సత్యముల వలన దోషమునకు ప్రాయశ్చిత్తము కలుగును” (సామె 16:6). దేవుని యొక్క మహా కృపవలన సత్యవాక్యము మన చేతిలో యున్నది. దానిని తెలిసికొనుట మనవిధి. తెలిసికొనుటయే కాదు గాని దానికి లోబడాలి. సత్యవాక్యమునకు విధేయులమవుట వలన మన మనుస్సులను జీవితమును పవిత్ర పరచుకొనిన వారమవుతాము.(1పేతురు 1:23). గనుక సల్యమును అన్వేషిద్దాం. “దుష్కార్యము చేయుప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగునొద్దకురాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగు నొద్దకురాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడి యున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును”(యోహాను 3:20-21). దేవుని సత్యవాక్యపు వెలుగు మీ చేతిలో, హృదయంలో ప్రకాశించునట్లు ఈ గ్రంధాన్ని మీ కందించుటలో మాకు కలుగు ఆనందం ఇంతా అంతా కాదు.

మొదటి సంచిక వలెనే ఈ రెండో సంచిక కూడా మీ ఆదరాభిమానములను చూడ గొనగలదని మా అభిప్రాయము.

– జాషువా గూటం

# నీ దేవుని కలిసి కొన్నావా?
# (Have you met your God?)

*Jack W.Carter*

ఆమోసు గ్రంథములో ఒక వింతైన మాట ఉన్నది. ఆ గ్రంథములో కొంత భాగం ఇశ్రాయేలీయులను గద్దించుటకుపయోగ పడింది. ఈ లోకంలోయున్న వారందరి కంటే, యూదా వారు, ఇశ్రాయేలు వారు దేవుని బాగుగా ఎరిగిన వారై యుండాలి. అయినను ఇశ్రాయేలీయులతో దేవుడు,"ఇశ్రాయేలీయులారా, మీ దేవుని సన్నిధిని కన బడుటకై సిద్ధపడుడి" యని హెచ్చ రించారు (ఆమోసు4:12).

ఆమోసు గ్రంథాన్ని మనం పరిశీలిస్తే, ఇశ్రాయేలీయులు నిజానికి దేవుడెవరో గ్రహించుకోలేదని అర్థం అవుచున్నది. నిజానికి ఆయనే వారిని ఒక జనాంగ ముగాచేసినా, వారి శత్రుల చేతినుండి వారిని పదేపదే విడిపించినా, వారు విలాస వంతులై వారాయనను తమ తలంపు లలో నుండియే తొలగించినట్టున్నారు.

ఆమోసు గ్రంథం వ్రాయబడే సరికి ఇశ్రాయేలు ప్రజలు గొప్ప సంపదనను భవించుచుండిరి. అయినను ముప్పది సంవత్సములలోపే అష్షూరు దేశము వారిపై దండెత్తి నాశనము చేసెను.

దేవుని గూర్చిన వారి చులకనభావ ములను బట్టి వారి ఆరాధన కూడ చులకనగా యుండెను. దేవుడు వారిని చూచుటలేదని, లేదా చూచినా పట్టించుకోదని తలస్తు వారు బీదలను దారుణంగా బాధించేవారు. బహిరంగ ముగా విగ్రహారాధన చేసేవారు, ఆయన కట్టడలను అనుసరింపక బుద్ధి పూర్వ కముగా అవిధేయత చూపించేవారు. ఆయనను నిర్లక్ష్యము చేసేసారు.

దేవుని గూర్చి వారేమనుకొనినా, ఆయన లక్షణాలను గూర్చి వారి తలంపులలెట్లున్నా, వారి క్రియలలో ఆయన ఆసక్తిని గూర్చి వారేమనుకొనినా, వారిని గూర్చి దేవుడు ఖచ్చితమైన తలంపులను కలిగియుండెను.

" నేనెవరినో, ఏమైయున్నానో మీకు తెలుసని మీరనుకొనుచున్నారుగాని, నన్ను నేనే పరిచయం చేసుకోనీయండి" అని ఆయన వారికి చెప్పినట్లున్నది. దేవుని గూర్చిమీకెట్టి తలంపులున్నా, మీరాయనను నిజానికి ఎన్నడు కలిసికోలేదనుట సాధ్యమా?

- జేక్ కార్టర్.

"*యెహోవా మాటలాడుచున్నాడు ఆకాశమా, ఆలకించుము; భూమీ, చెవి యొగ్గుము.*" (యెషయా1:2)

# దైవత్వము
## (The Godhead)

*Joshua Gootam*

" దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవుని గూర్చి నీకు పరిపూర్ణ జ్ఞానము కలుగునా?" యని యోబు యొక్క మిత్రుడగు జోఫరు అతని ప్రశ్నించెను (యోబు 11:7). "నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదై యున్నదని" అపో. పౌలు వ్రాసాడు (1తిమోతి 3:16). అంతేకాదు,"ఆహా!దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంత గంభీరము, ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములు ఎంతో అగమ్య ములు" అని అతడు ఆశ్చర్యాన్ని వ్యక్తపరచాడు (రోమా 11:33).

దేవుని గూర్చిన మర్మము గొప్పదై యున్నను, మనమాయనను తెలిసి కోవాలని దేవుడు కోరుచున్నాడు. " అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము" అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 17:3). అంటే, నిజదేవుని మనం తెలుసు కొనాలి. ఆయన అద్వితీయ కుమారుడగు యేసుక్రీస్తును మనం తెలుసుకొనాలి. నిజదేవుని తెలుసుకొన్న వారికే నిత్యజీవం అని యేసుప్రభువు యొక్క మాటలలో ఇమిడియున్నది. దేవుడు తన్నుతాను మనకు బయలు పరచుకొన్నారు. గనుక ఆయన మాటలను వినినవారు "మూఢులైనను దానిలో నడుచుచు త్రోవతప్పక యుందురు" (యెషయా 35:8). అందువలన మనం అవివేకులము కాక ప్రభువుయొక్క చిత్తమేమిటో తెలిసికొనాలి (ఎఫెసీ 5:17).

దేవుడు అనుపదము గ్రీకు భాషలో Theos అను పదమునుండి వచ్చినది. హెబ్రీ భాషలో అది Elohim అను పదమునుండి వచ్చినది. Elohim అనగా ఆరాధనామూర్తి (a being to be worshipped) అని యర్థము. అయితే Elohim అను మాట ఒకే ఒక్క దేవునికే వాడబడినను, అది బహు వచనమును సూచించును. ఆదికాండము 1:1లో "ఆదియందుదేవుడు(Elohim) భూమ్యా కాశములను సృజించెను " అని వ్రాయ బడినను ఇక్కడ Elohimఅను బహువచనము హెబ్రీ భాషలో వాడబడినది. దేవుడొక్కడే అయినను Elohim (అనగా దేవుండ్లు అను భావము వచ్చును) బహువచనముఎందుకు వినియోగించ బడినది?"ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి. ఆయన నుండి సమస్తమును కలిగెను"(1కొరింధీ 8:6). దేవుడొక్కడే అయినను ఆయన త్రియేక దేవుడు.

దైవత్వంలోముగ్గురు మూర్తులున్నారు. వారందరు ఏకమై యున్నారు. ఆదికాండము మొదటి అధ్యాయము రెండో వచనములో, "దేవుని ఆత్మ జలములపై అల్లాడు చుండెను"అని యున్నది. తరువాత ఆదికాండము1:26లో "దేవుడు- మన స్వరూపమందు ,మన పోలికచొప్పున నరులను చేయుదము"అన్నప్పుడు ఆయన కుమారుడైనయేసుక్రీస్తుతోను, పరిశుద్ధాత్మునితోను సంభాషించు చుండెనని మనం ఎరుగుదుము. దీనిని బట్టి దైవత్వంలో తండ్రి ,కుమారుడు ,పరిశుద్ధాత్ముడు(ముగ్గురు మూర్తులు) ఉన్నారని మనం గ్రహించుకోవచ్చును. ఈ ముగ్గురు మూడుదేవుండ్లు కాదు గాని వారు త్రియేక దేవుడై యున్నారు. ఈ మర్మము మనకు గ్రాహ్యము కాకపోయినను, యిది బైబిలు బోధించు వాస్తవము.

# తండ్రియైన దేవుడు

"ఆత్మయు ఒక్కడే.....ప్రభువు ఒక్కడే ...అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే''యని బైబిలు బోధించుచున్నది(ఎఫెసీ 4:4). ఈ లోకములో యుండగా యేసు ప్రభువు తాను తండ్రియైన దేవునినని ఎన్నడు చెప్పకో లేదు. ఆయన జననమును గూర్చి చెబుతూ నిత్యుడగు తండ్రియని ఆయనకు పేరు పెట్టబడునని యెషయా ప్రవచించాడు(యెషయా9:6). అయితే ఆదిమ హెబ్రీ భాషలో ఆయన నిత్యుడగు తండ్రి యని గాక, నిత్యత్వానికి తండ్రి యనియున్నది. అంటే యేసు ప్రభువు నిత్యము ఉన్నవాడు. He was Father of eternity. నిత్యము ఉన్నవాడు, నిత్యుడు .

ఈ లోకంలో యున్నప్పుడు యేసు తరుచు ప్రార్థించేవారు. ఆయన "తండ్రీ''యని సంబోధించుచు ప్రార్థించేవారు(యోహాను 17:1). ఆయన ప్రసంగాలో పరలోకపు తండ్రివైపు ప్రజల మనస్సులను మళ్ళించేవారు. "పరలోక మందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి ''(మత్తయి 5:44)."మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు''అని ఆయన బోధించారు(మత్తయి 5:48). ప్రజలు ప్రార్థించునప్పుడు దేవునిని "పరలోక మందున్నమాతండ్రీ''యని సంబోధిం చాలని ఆయన నేర్పారు (మత్తయి 6:9).బేతనియలో చనిపోయిన లాజరును సమాధిలో నుండి బ్రదికింపక ముందు, "తండ్రీ నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతా స్తుతు లు చెల్లించు చున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగు దును''అని ఆయన ప్రార్థించారు(యోహాను 11:41-42).

యేసు తన్నుతానే తండ్రీయని

సంబోధించుకొనక, తన కంటె వేరైన మూర్తిని అట్లు సంబోధించారు. ఈయనకు జీవన్మరణములపై శక్తియున్నట్లు ఆయన ఎరిగియుండెను. ఆయన తండ్రీయని ఎవరిని సంబోధించారో ఆయనకు పాపములు క్షమించే అధికారమున్నదని కూడ ఆయన ఎరుగును. ఏలయనగా తాను సిలువలో వ్రేలాడుచుండగా, "యేసు-తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని"ప్రార్థించారు (లూకా 23:34). అందువలన కుమారుడైన దేవుని నుండి, పరిశుద్ధాత్ముడైన దేవుని నుండి వేరుగా యున్న తండ్రియైన దేవుడున్నారని మనం గ్రహించుకొనవచ్చును.

## కుమారుడైన దేవుడు

"నరులను చేయుదము"అని దేవుడు పలికినప్పుడు తండ్రియైన దేవుడు కుమారుడైన దేవునితో సంభాషించుచుండెనని ఆది.కా.1:26లో మనం గమనించాము. దేవుని యొక్క అద్భుతమైన సృష్టి అంతయు తండ్రి, కుమారుడైన యేసుద్వారా జరిగించె ను."సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు".(యోహాను 1:2-3).

దైవత్వములోని రెండోమూర్తి పాతనిబంధనకాలములోనే పనిచేయుచున్నట్లు మనం చూడగలము. ఆయన ద్వారా సమస్తమును సృజింపబడెను.పాత నిబంధనలో "యెహోవా దూత"యని చెప్పబడే వ్యక్తి యేసే యని అనేకులు భావిస్తారు. (ఆది.కా.16:7;22:15-16;నిర్గమ 3:2-4). ఆయన అరణ్యములో ప్రయాణించుచున్న ఇశ్రాయేలీయులతో కూడ ఉండెను. వారందరు ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి. ఆ బండక్రీస్తే యని క్రొత్త నిబంధనలో చెప్పబడియున్నది(1 కొరింథీ 10:4).

ఒక విధంగా చూస్తే మానవులందరు దేవుని కుమారులే (లూకా 3:38).అట్లే దేవదూతలు కూడాను (కీర్తన 29:1;యోబు 1:6).అయితే యేసుప్రభువు ఒక్కడే దేవుని ఏకైక కుమారుడు (యోహాను 1:18;కీర్తన 2:4). భౌతికంగా ఆయన కన్యయైన మరియ గర్భంలో పరిశుద్ధాత్ముని ద్వారా జన్మించెను(లూకా 1:35).అయితే ఆయన ఉనికి మరియకు జన్మించడం ద్వారా ఆరంభము కాలేదు. ఆయన ఆదినుండి యుండెను.ఆయనే ఆదియై యుండెను."నేనే అల్ఫాయు, ఓమెగయు,మొదటి వాడను,కడపటి వాడను, ఆదియు అంతమునైయున్నానని" ఆయన సెలవిచ్చెను (ప్రకటన 22:13). ఆయన మానవుల కంటె,దేవదూతల కంటె ఉన్నతుడు. ఆయనే దేవుడు. తండ్రియైన దేవునితోను, పరిశుద్ధాత్ముడైన దేవునితోను సమానుడు.


# పరిశుద్ధాత్ముడైన దేవుడు

సృష్టిలో తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మాత్రమే గాక, పరిశుద్ధాత్మ దేవుడు కూడా పాల్గొనినట్లు మనం చూడగలము. దేవుని ఆత్మ చీకటి అగాధ జలము లపైన కమ్మియుండెనని ఆది.కా.1:2 చెప్పు చున్నది. పరిశుద్ధాత్ముడు ఇశ్రాయేలీయుల మధ్య నివసించెను. న్యాయాధిపతులను, ప్రవక్తలను ఆయన నడిపించెను(2 సమూ 23:2). అయినను ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దు:ఖింపజేసిరి (యెషయా 63:10).

యేసుప్రభువు బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మ పావురము వలె ఆయన మీదికి దిగెను(మత్తయి 3:16). పరివుద్ధాత్మ ఆయనకు కొలత లేకుండా అనుగ్రహించబడెను (యోహాను 3:34).పరిశుద్ధాత్మునికి సమస్తమును తెలియును (1 కొరింథీ 2:11).ఆయన వినును,మాట్లాడును, మన పక్షమున విజ్ఞాపనము చేయును (యోహాను 16:13;రోమా 8:26).ఆయున నిత్యుడు (హెబ్రీ 9:14).ఆయనతో అబద్ధమాడితే దేవునితోఅబద్ధమాడినట్లే (అపో.కా.5:3-4). ఏలయనగా ఆయన దేవుడు. అందువలన మారుమనస్సు పొందిన విశ్వాసి తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడినది(మత్తయి 28:18-20).

దైవత్వములోని ముగ్గురు మూర్తులు సమానులు. తండ్రియైన దేవుడు సమస్తాధికారము కుమారునికి అప్పగించి యున్నారు. ఆయన చిత్తము పరిశుద్ధాత్మ ప్రేరణ వలన లిఖించబడిన క్రొత్త నిబంధన ద్వారా ప్రజలకు తెలియజేయబడుచున్నది. తీర్పునాడు ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యమును అప్పగించును;అప్పుడు అంతము వచ్చును(1 కొరింథీ 15:24).

బైబిలు బయలుపరచు నిజ దేవుని తెలిసికొనుట అత్యవసరం. మనం నిత్యజీవంలో ప్రవేశించాలంటే తండ్రియైన దేవుని గూర్చి ,కుమారుడైన యేసు క్రీస్తును గూర్చి తెలిసికొనాలి. యేసు ప్రభువు నందు విశ్వానముంచి, ఆయున చెప్పినట్లు చేయుట ద్వారా దేవుని చిత్తమును తెలిసికొనగలము. - జాషువా గూటం.



# క్రీస్తు యొక్క అవతారము
## (The Incarnation)

*Steve Williams*



క్రీస్తు వారు పరలోకమును వీడి భూమి మీద మానవునిగా జన్మించడమే ఆయన యొక్క అవతారము.

ఆయన దేవుని స్వరూపము గలవాడై యుండియు మానవావతారమెత్తి ఈ లోకమునకు వచ్చారు. యోహాను 1:14 ఆయన అవతారాన్ని చక్కగా వర్ణించు చున్నది. "ఆ వాక్యము శరీరధారియై కృపా సత్యసంపూర్ణుడుగా మన మధ్య నివసించెను". క్రీస్తు యొక్క మానవావతారము క్రైస్తవ్యము యొక్క ప్రాథమిక సిద్ధాంతము. అది సహవాసము యొక్క పరీక్ష. ఎవడైన క్రీస్తు యొక్క మానవావతారాన్ని అంగీకరించకపోతే అట్టివాడు క్రైస్తవుడు కాజాలడు. క్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొననివాడు వంచకుడును, క్రీస్తు విరోధియు నని చెప్పిన తరువాత అట్టి వానికి క్రైస్తవ సహవాసము నిరాకరించాలని

యోహాను చెప్పెను(2 యోహాను:7-11).

ఒక్కోసారి లేఖనములలోనే క్రీస్తు యొక్క మానవావతారమును గూర్చి బలంగా గోచరమవుతుంది. ఉదాహరణకు "కాలము పరిపూర్ణమై నప్పుడు దేవుడు తన కుమారుని పంపెను ఆయన స్త్రీకి జన్మించినందున ఆయన మానవావతార మెత్తారని దాని భావం.

మానవులు మానవులకే జన్మ నిస్తారు. యేసు మానవుడు అయితే మానవు డైన ఈ యేసు నిత్యము, ఆది నుండి యున్న దేవుని కుమారుడు. అందువలన యేసుక్రీస్తు కేవలం మానవ మాత్రుడుగాక, ఆయన దేవుని కుమారుడు. మానవావతా రమెత్తిన దేవుని కుమారుడు అదే రీతిగా యేసుకొక రక్తమాంస ములుగల మానవ శరీరముండెను గనుక, ఆయన అవతార మెత్తిన మూర్తియని గ్రాహ్యమవ చున్నది. (ఎఫెస్సీ 2:15; కొలస్స 1:22; రోమా 8:3; 1పేతురు 3:18; 4:17).

ఆయన అవతారమును గూర్చిన కొన్ని లేఖన భాగములు దిగువ నీయబడినవి.

" కాబట్టి ఆపిల్లలు రక్తమాంస ములు గల వారైనందున ...ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను.'' (హెబ్రీ 2:14).

"ఆయన సశరీరుడుగా ప్రత్యక్ష మాయెను''(1తిమోతి3:16). " యేసు క్రీస్తు శరీరధారియై వచ్చెనని యే ఆత్మ ఒప్పు కొనునో అది దేవుని సంబంధమైనది; యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు" (1 యోహాను 4:2). " ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచు కొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపిన వాడై తన్నుతాను తగ్గించుకొనెను.'' (ఫిలిప్పీ 2:6-8).

- స్టీవ్ విలియమ్స్

**"నిరాక్షేపముగా దైవ భక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది. ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడ య్యెను. ఆత్మ విషయమున నీతి పరుడనితీర్పునొందెను. దేవ దూత లకుకనబడెను.రక్షకుడని జనము లలో ప్రకటింపబడెను. లోకమందు నమ్మబడెను. ఆరోహణుడై తేజో మయుడయ్యెను."**

**(1 తిమోతి 3:16)**

# సిలువ మీద
## (On the Cross)

*Gary Moore*



పాపము యొక్క ద్వేషమును గూర్చి, దాని యెడల దేవుని తత్వమును గూర్చి కనుగొనాలంటే, దుష్టుల శిక్షణలో గాక శిష్యుల రక్షణలో కనబడునని నాయభిప్రాయం.

పాపము యెడల దేవుని ద్వేషం సొదొమ, గొమొఱ్ఱాలను వెయ్యి అట్టి పట్టణాలను నాశనం చేయుటలో గాక కల్వరిలో నిజంగా కనబడుచున్నది. యిది పాపం యొక్క ఘోరత్వం. దేవుడు పాపాన్ని ఎంత ద్వేషించాడంటే తన ఏకైక కుమారుడు వచ్చి పాపమునకు ఏకైక జవాబిచ్చుటకు సిలువపై మరణించుటకాయన అనుమతి నిచ్చారు.

దేవుని యొక్క అపార ప్రేమ ఆయన దైనందిన అవసరాలను తీర్చుటలోగాక మన కల్వరిలో అపరాధికొరకు అమాయకుని బలియిచ్చుటలో కనబడునని నాయభిప్రాయం.

యేసు గెత్సేమనేలో ముమ్మారు చేసిన ప్రార్థనకు సుముఖంగా జవాబీయబడలేదు. ఆయన ఆ గిన్నెను త్రాగవలసిందే గాని ఆయన ప్రార్థనకు సుముఖంగా కూడ జవాబీయబడింది. ఏలయనగా ఆపాత్రను ఆయన త్రాగాలని దేవుని ఆదేశం. అందువలన దానిని త్రాగుటకు శక్తిని దేవుడు ఇచ్చారు.

అందువలన గెత్సేమనేలో యేసు ఆపాత్రను అంగీకరించారు. తాను మోయవలసిన భారాన్ని ఆయన సమ్మతించారు. దేవదూతలు ఆయనకు పరిచర్యచేయుటలో దాన్ని భరించుటకు శక్తిని కనుగొన్నారు.

సిలువపై నుండి కనబడే మహిమాన్విత దృశ్యం, మానవ చరిత్ర అంతటిలో మహిమాన్విత సమయం ఏమంటే యేసు ఘోరమైన బాధను అనుభవిస్తు కూడ, ఆయనను సిలువ వేసిన అవిశ్వాసులను భక్తిహీనులనుచూచి, " తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని ప్రార్థించుటయే".

- గేరీ మూర్

# మానవుల జ్ఞానము - దేవుని జ్ఞానము
## (The wisdom of Men Vs The wisdom of God)

*Hollis Miller*



ఈలోక జ్ఞానము దేవుని దృష్టిలో వెర్రి తనమని అపొ.పౌలు ప్రకటించక ముందెన్నడో, దేవుని తలంపులు మానవుల తలంపుల వంటివి కాదని, ప్రవక్తయైన యెషయా పలికాడు. "నా తలంపులు మీ తలంపుల వంటివి కాదు, మీ త్రోవలు నాత్రోవలవంటివి కావు"(యెషయా 55:8). దేవుని తలంపులు మార్గములు దోషరహితమైనవి. మానవుని తలంపులు మార్గములు బలహీనమైనవి, దోషపూరిత మైనవి. దేవుడు అబద్ధ మాడజాలడు గనుక పరిమితి గల జ్ఞానమును ఆయన అధిగ మించును. (తీతు 1:2). మానవుల జ్ఞానము దేవుని జ్ఞానముతో ఢీకొన్నప్పుడు ప్రతి మానవుడు అబద్ధికుడగునుగాని దేవుడు సత్యవంతుడు కాకతీరదు(రోమా 3:4).

1కొరింథీ 1:18-2:5 వరకున్న లేఖన భాగములోను, క్రొత్తనిబంధన అంతటిలోను కూడ యేసు క్రీస్తులో బయలు పర్చబడిన జ్ఞానమునకు వేరుగా మానవుడు తన ఆత్మను పాలించుటకు చేయు ప్రయత్నములను, అట్టి మానవ జ్ఞానమును పౌలు వెర్రితనమని చెప్పుచున్నాడు. అందు వలన సిలువను గూర్చిన వార్త నశించు చున్నవారికి వెర్రితనము అని అపొస్తలుడు ప్రకటించాడు (1కొరింథీ 1:18). ఈ లోక తర్కవాదులు తమ ప్రయత్నాలలో ఎన్నడు విజయాన్ని సాధించ లేదు. మానవ జాతి మార్గములో ఈలోక తర్కజ్ఞానము అక్కడకూడా కొంత వెలుగువలె కన్పడినా, నిజమైన వెలుగు రాగా అవి మాడి బుగ్గయిపోయాయి. మను ష్యులు, ఒక్కోసారి క్రైస్తవులు కూడ తమ స్వజ్ఞాన ముతో జయింపబడినప్పుడు వారికి కలుగు

దుఃఖకర అంతాన్ని పౌలు వర్ణించాడు; " ఓ అవివేకులైన గలతీయులారా! మిమ్మును ఎవడు భ్రమపెట్టెను? సిలువవేయబడిన వాడైనట్టు గా యేసుక్రీస్తు మీకన్నుల యెదుట ప్రదర్శింపబడెను గదా?... మీరింత అవివేకులైతిరా? మొదట ఆత్మానుసారముగా ఆరంభించి యిప్పుడు శరీరానుసారముగా పరిపూర్ణులగుచున్నారా?" (గలతీ 3:1-3).

యేసు ఎన్నడు జీవించి యుండకపోతే ఎవరు ఆయన వ్యక్తిత్వాన్ని గూర్చి తర్కించే వారుకారు. సమాధి నుండి క్రీస్తు యొక్క శరీర పునరుత్థానము అపొస్తలుల బోధలోని శక్తి కాకపోతే, ఎవరు దానిని పునర్వచింప ప్రయత్నించరు. సంఘము ఎన్నడు స్థాపించబడి యుండకపోతే దాన్ని గూర్చి ఎవరు తర్కించరు. క్రొత్త నిబంధన ఎన్నడు వ్రాయబడి యుండకపోతే దాని బోధలను ఎవరు ఎరుగక పోదురు. ఆది క్రైస్తవుల నిరీక్షణ పరలోకం కాకపోతే, దానిని గూర్చి ఎవరు నిరీక్షించకనే యుందురు. అయితే క్రీస్తు బోధలను ఎంత కించపరచాలని యితరులు ప్రయత్నించినా, అవి వారందరి కన్నా ముందే ఉంటాయి.

మానవులు యేసు క్రీస్తును ఎందుకు ఎదురాడతారు? అనే ప్రశ్న యిది వరకే వేయబడింది. అయితే ఈ ప్రశ్నకు జవాబును యేసుకంటే గొప్పగా ఎవరు ఇయ్యలేక పోయారు. ఆయన ఇట్లన్నారు."ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను. గాని తమక్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమించక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్ క్రియలుగా కనబడ కుండునట్లు వెలుగు నొద్దకు రాడు"(యోహాను 3:19). మానవుల జ్ఞానమునకు దేవుని జ్ఞానమునకు జరుగు సంఘర్షణకు జ్ఞాపకార్థచిహ్నముగా యేసు యొక్క సిలువ యున్నది.

దేవుని జ్ఞానమునకు బదులు మానవ జ్ఞానము నెంచుకొనుట సబబేనా? కాలం మారి పోవుచున్నది గనుక పాత పద్ధతులు, పారంపర్యములు కూడ మారాలంటారు. అయితే ఆ పారంపర్యములేమిటి?రోజులుమారి పోయి నంత మాత్రాన సత్యము అసత్యమై పోవునా? అసత్యం సత్యమైపోవునా? కాలం మారిపోతే క్రైస్తవ సత్యాలు ఎందుకు మారిపోవాలి? క్రైస్తవ సత్యములు చరిత్రలో పాతుకు పోయినవి. మనం చరిత్ర నేలాగు మార్చలేమో ఆలాగే సత్యాన్ని కూడ.

మానవుల విలువలు మారిపోవుటను బట్టి దేవుని జ్ఞానము మారిపోదు. అందువలన దేవుని జ్ఞానము నిరాకరింపబడినప్పుడు, దాన్ని నిరాకరించినవారు మానవ జ్ఞానమునకు అప్పగింపబడుదురు. దేవునికి వేరుగానున్న మానవజ్ఞానాన్ని గూర్చి పౌలు ఇట్లు చెప్పాడు: " వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదుగాని తమ వాదములయందు వ్యర్థులైరి, వారి అవివేక హృదయము అంధకారమాయెను. తాము జ్ఞానులమని చెప్పుకొనుచు. బుద్ధిహీనులైరి'' (రోమా 1:21,22). అందువలననే క్రైస్తవులు అపవిత్రమైన వట్టి మాటలకును, విపరీత వాదములములకును దూరముగా ఉండాలని పౌలు హెచ్చరించాడు (కొలస్స 2:8; 1తిమోతి 6:20).

- హోలిస్ మిల్లర్

# అవిశ్వాసము యొక్క నిర్వీర్యత
## (The Impotency of Unbelief)

Wayne Jackson

గలతీ 4:9లో అపొ.పౌలు గలతీయులు క్రీస్తులోనికి మార్పుజెందక ముందున్న స్థితిని బలహీన మైనట్టియు, నిష్ప్రయోజనమైనట్టిదియునని వర్ణించాడు అంటే వారి దేవతార్చన జీవితం శక్తిహీనమైనది. ప్రయోజనశూన్యమైనదని దాని యర్థము. అవిశ్వాసం ఆధునికమైనా, పురాతనమైనా శక్తిహీనమైనది. మానవ ఆత్మ కాంక్షించు సంపదల గని దానిలో కనబడదు. దిగువ సంగతులను గమనించుదాం.

1. **ఆరంభము**(Origin) మానవుడు ఎల్లవేళలా అన్వేషించువాడు తానెక్కడి నుండి వచ్చాడో తెలిసికోగోరే జీవి అత డొక్కడే. అతడు తన ఆదిని గూర్చి ఎల్లవేళలా వెదకుచున్నాడు. అయితే అవిశ్వాసం దీనికి జవాబియ్యకున్నది. పదార్థ సృష్టిని గూర్చి, క్రమబద్ధముగా చలించు విశ్వాన్ని గూర్చి దానికేమియు తెలియదు. జీవరహస్యమును వివరించుటకు అది విఫలప్రయత్నము చేయును. మానవుని ఉత్పత్తిని గూర్చి అది చెప్పు సిద్ధాంతములు స్వయం విరుద్ధములు, హాస్యాజనకములు; సాంకేతిక విద్యకు భిన్నములు. ఆరంభమును గూర్చి అవిశ్వాసానికేమీ తెలియదు.

2. **ప్రయోజనము** (Purpose) : భూమి మీద మానవుని ప్రయోజనం యేమిలేదని అవిశ్వాసం చెబుతాది. అతడు తన సంతానోత్పత్తి కొరకు మాత్రమే ఈ లోకంలో యున్నాడని, వీలైతే భవిష్యత్తులో ఎప్పుడో ఏదోరీతిగ పరిణామం చెందుతాడని అవిశ్వాసం చెబుతాది. అయితే అతని గమ్యం యేమిటి? ఎందుకు? ఏమిలేదని వారంటారు. అయితే మానవుడు దేవుని సేవించడానికి, తన సృష్టికర్తను సేవించడానికే భూమిపై యున్నాడని బైబిలు చెప్పుచున్నది (యెషయా 43:7; ప్రసంగి 12:13).

3. **మానవ ప్రవర్తన** (Human Conduct) : దేవుని నెరుగని వారిలో నైతిక ప్రవర్తనకు దోహదం చేయునదేమిటి? విజ్ఞతతో కూడిన కారణం యేమిలేదు. దేవుడే లేకపోతే మానవులు తమ స్వార్థం కొరకే ఎందుకు జీవించకూడదు? అన్యాయస్థుడైన తీర్పరిని గూర్చి యేసు చెప్పిన ఉపమానములో దేవునికి భయపడనివాడు మానవునికి కూడ భయపడడనే తలంపును ప్రభువు వారు వ్యక్తపరిచారు(లూకా 18:2-4). పాప భూయిష్టమైన పురాతన జనాన్ని గూర్చి చెబుతూ పౌలు, " వారి కన్నులయెదుట దేవుని భయము లేదని "' తెలియ జేసాడు (రోమా 3:18). దేవుడు లేనట్లయితే, అందరు లెక్కచెప్పవలసిన తీర్పులేదు, దుర్మార్గతకు బదులు సన్మార్గము నెంచుకొనుటలో విలువ ఏమిలేదు.

4. **మనశ్శాంతి** (Mental Tranguility) : అంతులేని మానవ చరిత్రలో భూమిపై తన జీవితం భావ రహితమైన స్వల్ప కాలము

మాత్రమేయని తలంచుకొను వానికి ఏరకమైన మనశ్శాంతి యుండును? డేవిడ్ హ్యూమ్ అను నిర్థేవుడు తన మానసిక వేదనను ఇట్లు వ్యక్తపర్చాడు; "నేనెవరిని? ఎక్కడున్నాను? నాఉనికికి కారణభూతమైన ఆధారమేది? నేనెక్కడికి వెళ్ళుచున్నాను? ఈ తలంపుల న్నిటితో నేను గందరగోళంలో చిక్కుకొ న్నాను." జాన్ స్టువర్ట్ మిల్ అను మరొక నిర్దేవుడు తన సమాధిపలకపై "చాల దుఃఖ ము'' (Very unhappy) అని వ్రాయించ మన్నాడు. దేవుడు లేనందున అతని జీవితం దుఃఖమయం అయ్యింది.

5. **భవిష్యత్ నిరీక్షణ** (Future Hope) సృష్టికర్తను గూర్చిన జ్ఞానము లేనివారి నిరీక్షణయేమిటి? అలెగ్జాండర్ కేంబెల్, రోబర్ట్ ఒవెన్ అను నిర్థేవునితో చేసిన సంభాషణ గుర్తువచ్చుచున్నది. ఒక రోజు వారిద్దరు కుటుంబసభ్యుల సమాధుల దొడ్డిలో నడుచుచుండగా, ఓవెన్ " క్రైస్తవుల కంటేనాకు ఒక అవకాశం ఉన్నది, నేను మరణించుటకు భయపడుటలేదని" చెప్పాడు, అయితే కేంబెల్ " మరణిస్తే నీకేమైనా నిరీక్షణ యున్నదా? అని అడిగాడు, '' లేదు'' అని ఒవెన్ జవాబిచ్చాడు. అక్కడ దగ్గరలోనే యున్న ఒక ఎద్దును చూపిస్తూ '' అట్లయితే నీవా జంతువుతో సమానంగా యున్నావు, దానికి భయములేదు, మరణిస్తే నిరీక్షణా లేదన్నాడు" కేంబెల్. ఓవెన్ చిరునవ్వు నవ్వాడుగాని, అతడు గందరగోళంలో పడ్డాడు.

- వేయిన్ జేక్సన్



# నీవు ఏ విశ్వాసము నెంచుకొందువు?

## (Which Faith will you Choose?)

Ancil Jenkins




విజ్ఞానశాస్త్ర జ్ఞానము వలన మన కాలముకంటే ఎక్కువ లాభం పొందిన వారు ఇంతకు ముందెవరు లేరు. ఎలక్ట్రానిక్, వైద్య, విద్య రంగాలలోను తదితర రంగాలలోను మనం గత పది సంవత్సరాలలో ఎంతో పురోగతిని సాధించాము. తత్ఫలితముగా విజ్ఞానశాస్త్రము సర్వశక్తియని, సర్వజ్ఞానియని కొందరు భావించడం మొదలు పెట్టారు.

విజ్ఞానముపై ఇంతగా ఆధారపడుటవలన కొందరు దేవునిపై మనం విశ్వాసం కలిగి యుండడం పొరబాటని, అనవసరమని కూడ తలంచడం జరుగుచున్నది. అయితే విజ్ఞానం దేవుడు లేడని చెప్పలేదు, నిరూపించలేదు, దాని వల్లకాదు. సైన్సు, బైబిలు కూడ మానవారంభ మును గూర్చి బోధించుచున్నవి. ఈ రెంటి దృక్పధములు ప్రయోగశాలలో నిరూపించడం వీలుపడదు గనుక వాటిని విశ్వాసమూలంగానే అంగీకరించాలి.

ఈ రెండు కోణములు ఆధారపడదగినవో, నమ్మదగినవో కాదోయను దానిపై విశ్వాసం నెలకొల్పబడతాది. బైబిలు – సైన్సు ఈ రెంటిలో ఏది శ్రేష్టమైనది? ఈ రెండిటిలో యేది నమ్మదగినది? యదార్థహృదయునికి బైబిలు, దేవుడు కూడ ఆధారపడదగినవిగా ఎక్కువ

కన్పడతాయి. అయితే విజ్ఞాన శాస్త్రవేత్తలు మోసగాండ్రని దీనియర్థము కాదు.

ముందు చెప్పుకొనినరీతిగా, నేటి ప్రపంచ ములోయున్న ప్రశ్నలన్నిటికీ సైన్సు జవాబీయలేదు. మేఘములలోయున్న అణువు లలో విద్యుచ్ఛక్తి యుండుట వలన మెరుపులు సంభవిస్తాయని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అయతే నేటికింకా ఆ అణువులలో విద్యుచ్ఛక్తి ఎట్లువస్తాదో నేటికింకా వారికి తెలియదు. అనేక మంది శాస్త్రవేత్తలు పరిణామ సిద్ధాంతాన్ని అంగీకరించినను దానిలో అనేక కష్టాలు లేకపోలేదు. ఉదాహరణకు పరిణామ క్రమములో పురుగులను వేటితో కలపాలో దానికింకా తెలియదు!

కొన్నిసార్లు నిరూపించదగు వాస్తవముల నధిగమించి సైన్సు ముందుకు పోయింది. సరిగదా ఎరుగబడినవి, పరీక్షింపబడినవి మాత్రమే నమ్మదగినవని అది కోరును. యిది స్వయం విరుద్ధం. ఏలయనగా సైన్సు ద్వారా పరీక్షింపబడలేని అనేక వాస్తవములున్నాయి. పరీక్షింపబడలేనందు వలన అవి సత్యం కాక మానవు.

ఈ భూమిపై మానవుడు ఎట్లు వచ్చాడో సైన్సు ఇంకా చెప్పలేకపోయింది. గాని వారి సిద్ధాంతాలను మాత్రం మనం అంగీకరించాలని చెప్పబడింది! అట్టి సిద్ధాంతాలు కరడుగట్టిపోయి వాటికి భిన్నమైన దృక్కోణమును పరీక్షించుటకు అంగీకరించవు. ఉదాహరణకు మిమ్స్ అనునతడు దేవుడున్నా డని నమ్ముచున్నందు వలన Scientific American అనే మేగజైన్‌కు లేఖకునిగా అంగీకరించబడలేదు!

- ఏన్సిల్ జెంకిన్స్

## Teen Prayer

God in Heaven, I am young and don't understand what it is like to be a parent, but it must be very hard because so many people are failing at it these days.

I pray for Mom and Dad, O God, that You will help them to be good parents — strong in the ways You want them to be, so I can look up to them with admiration and feel confident that their instruction is right.

Help me, dear Lord, to understand my parents. Remind me that when I don't get my way, it is because they love me and not because they want to be mean or deprive me of a good time.


Help me, God, when I become stubborn and refuse to listen, to accept the fact that they have wisdom and experience because they were once teenagers, but I have never been a parent.

Put in my heart the respect and consideration they deserve for their years of hard work and sacrifice. They raised me as best they could. Let me not repay them with grief or shame, rather help me to give obedience, respect, forgiveness and love. Most of all, God, while I still have my parents here on earth, help me to appreciate them and let them know that I do.

Selected

## It Helps to Enrich Your

# BIBLE WORD POWER




By Fenter Northern

Are you sure you are understanding the richest meaning of the Bible? Test your comprehension of the following words used in the beatitudes found in Matthew 5:1-12. After making your choices, turn the page for the correct answers.

1. **blessed** *adj.*—A: a prayer or benediction. B: to make holy or hallowed. C: happy. D: Sacred.
2. **poor** *adj.*—A: having difficulty paying bills. B: destitute. C: owning no home. D. Without a job
3. **spirit** *n.*—A: breath or wind. B: angel. C: vivacious. D: ghost or apparition.
4. **mourn** *v.*—A: hopeless. B: sob or weep. C: sympathy. D: deep sorrow over personal sins.
5. **kingdom of heaven** *n.*—A: God's rule in the heart. B: Christ's rule in Jerusalem. C: God's rule over the angels. D: The Garden of Eden.
6. **comforted** *v.*—A: to be strengthened or braced B: to remove all pain. C: to have your prayer answered. D: tranquilized in soul.
7. **meek** *adj.*—A: timid. B: under control. C: quiet. D: cowardly.
8. **hungering and thirsting** *v.*—A: slightly desiring a snack break. B: desiring a piece of bread and a cup of tea. C: avid desire for the whole meal. D: experiencing a fast
9. **righteousness** *n.*—A: being religious. B: doing good deeds. C: being right with man. D: being right with God.
10. **be filled** *v.*—A: to close cracks or crevasses. B: to be inflated. C: being sufficiently supplied. D: to want no more.
11. **merciful** *adj.*—A: part of an expression or byword. B: utter a kind word. C: help a friend in need. D: to forgive those who sin against you.
12. **pure** *adj.*—A: Uncontaminated. B: pious. C: true. D. penitent.
13. **heart** *n.*—A: the center or seat of all emotions. B: the muscle that circulatesthe blood. C: the center of any thing. D: a figure on a valentine.
14. **peacemakers** *n.*—A: live and let live. B: love the quiet. C: carry a gun. D. actively promoting harmony.
15. **persecuted** *v.*—A: be talked about. B: be disloyal to. C: to pursue for the purpose of hurt. D: to be arrested by the police.

## *Answers to*

## "It helps to Enrich Your Bible Word Power"

1. **blessed** (Gk. makarios) C: happy. A joy that endures suffering (Cp. John 16:22).
2. **poor** (Gk. ptochos) absolute poverty. D: destitute, therefore placing oneself completely in God's hands.
3. **spirit** (Gk. pneumati) wind; breath (of life); hence, life's rational emotions. A: breath or wind; ("poor in spirit" as opposite to pride, therefore one whose spirit is humbly open to God's instruction).
4. **mourn** (Gk. pentho) D: deep sorrow; penitently grieve over personal sins and regret sadly the sins of the world)
5. **Kingdom of heaven** (Gk. basileia) A: God's rule in the heart. (See Lu., 17:20); dominion or rule; i.e. , as God rules in heaven, even so on earth in the territory of the believer's heart under Jesus the King.
6. **Comforted** (Gk. parakaleo) A: to be strengthened or braced; to summon to one's side for assistance in time of need (as an attorney), Jesus as an advocate (I John 2:1) will come to our aid against the accusations of Satan.
7. **meek** (Gk. praus) B: under control, one who has surrendered his will to God, *e.g.* to break an untamed animal for a master's service.
8. **hunger and thirst** ( Gk. peinao; dipsao) C: an avid desire for the whole meal (in the context, a craving to feast upon all the righteous ness of God. The Greek tense of the sentence indicates a desire for the whole of righteousness. Nothing short of all God's spiritual bread will suffice.
9. **righteousness** (Gk. dikaiosune) D: being right with God; state obtained through obedient faith as Abraham in Gen. 15:6. (See also Romans 5:1)
10. **be filled** (Gk. chortazo) C: being sufficiently supplied; to supply bountifully, as one would fatten a stalled animal; to eat until fully satisfied.
11. **merciful** (Gk. 'eleos) D: to ease pain by forgiveness when one is hurting at having sinned against you; to place oneself in a suffering person's shoes and extend help because you share his pain.
12. **pure** (Gk. katharos) A: uncontaminated; to have all impurities removed as dross from precious metals, hence, to remove all sin from the heart, to harbor no uncleanness and thereby be acceptable to come into the presence of God in worship and service.
13. **heart** (Gk. kardia) A: the center or seat of all emotions; not in this context the physical heart, here it is the center of the mental powers where decisions are made—all from a basis of right motives.
14. **peacemakers** (Gk. eireneuo) D: actively promoting harmony; not just peacelovers, but to actively pursue accord where there is discord.
15. **Persecute** (Gk. diako) C: to pursue for the purpose of hurt; to burn (with desire to harm).

---

**Vocabulary Scale**

7–10 correct..............................good
11–13 correct................Bible Student
14–15 correct................Bible Scholar

# బైబిలు స్టడీలో అభిప్రాయములు
# (Attitudes in Bible Study)

Don W. Walker



"నరపుత్రుడా, యీ మనుష్యులు తమ హృదయములలో విగ్రహములనే నిలుపు కొని దోషముపుట్టించు అభ్యంతర మును తమ యెదుటనే పెట్టుకొని యున్నారు. వీరు నా యొద్ద విచారణ చేయదగునా ?'' (యెహెజ్కేలు 14:3)

క్రొత్త నిబంధన క్రైస్తవ్యములో motive, emphasis మరియు attitude అను మూడు మాటలు ప్రాముఖ్యమైనవి. మనం బైబిలు స్టడీని గూర్చి ఆలోచించు నప్పుడు దేవుని వాక్యమును గ్రహించు కొనుటలో మన యభిప్రాయ ములు గొప్ప పాత్రను వహిస్తాయి. అందుకే ''మీరేలాగు వినుచున్నారో జాగ్రత్తగ చూచుకొనుడి" యని ప్రభువు వారు హెచ్చరించారు(లూకా 8:18). మనం బైబిలు నుండి యేమిపొందాలని కోరు కొందుమో దాని నే బైబిలు స్టడీలో పొందెదము.

యెహెజ్కేలు కాలములో దేవుని వాక్యమును వినుటకు ప్రజలు ప్రవక్త దగ్గరకు వచ్చేవారు. గాని అప్పటికే తామొక అభిప్రాయమునకు వచ్చేసి యుండే వారు. వారి యభిప్రాయము తప్పు, వారికి స్వాతంత్ర్యము నిచ్చే సత్యమును వెదుకుటకు బదులు, తామనుకొన్నదానిని సమర్థించు కొనుటకు ప్రయత్నించేవారు.

అయితే యిది మనకెట్లు ఈనాడు వర్తించును? దేవుడు తన వాక్యాన్నిచ్చి మానవుడు దానిని గౌరవించాలని కోరుచున్నాడు. అంటే మానవుడు దానిని విశ్వసించి విధేయత చూపాలి. సరిగదా దానిని ఏరీతిగ మార్చకుండ జాగ్రత్త వహించాలి. దీనినే మనం లేఖనముల నిశ్శబ్ధత (silence of scriptures) అని చెప్పకొంటాము. అంతేగాకుండా ఇంకా కొన్ని సంగతులను గమనించాలి.

యాకోబు 1 : 21-22 ను గమనించుము "అందుచేత సమస్త కల్మషమును విర్రవీగుచున్న దుష్టత్వమును మాని లోపలనాటబడి మీ ఆత్మలను రక్షించుటకు శక్తిగల వాక్యమును సాత్వీకముతో అంగీకరించుడి. మీరు వినువారు మాత్రమై వుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండా వాక్యప్రకారము ప్రవర్తించు వారునై యుండుడి."మనం వాక్యాన్ని గౌరవించాలి క్రియ చూపించాలి లేఖనములను ఎరిగినంత మాత్రాన సరిపోదు. దేవుడు తన వాక్యము ద్వారా బయలు పరచిన దానిని చేయుటకు నిశ్చయించుకోవాలి. అందుకే యేసుప్రభువు "మీరు నా వాక్యమందు నిలచియున్నవారైతే నిజముగా నాకు శిష్యులై యుందురని" చెప్పారు(యోహాను 8:31).

ముగింపు

దేవుని వాక్యాన్ని సరిగ్గా పాటిస్తే స్త్రీ పురుషులకది మేలుకరము. దాన్ని మార్చడం, మరచి పోవడం ప్రమాదం. అందువలన బైబిలు పఠనం గావించునప్పుడు సరియైన అభిప్రాయంతో ఆ పని జరిగించుకుందాం.

**- డాన్ వాకర్.**


## How Well Do You Know God's Word?

**It takes 70 hours and 40 minutes to read the Bible at pulpit rate. It takes 52 hours and 20 minutes to read the Old Testament. It takes 18 hours and 20 minutes to read the New Testament.**

**It takes 4 hours and 28 minutes to read the longest section in the Old Testament, Psalms. It takes 2 hours and 43 minutes to read the longest book in the New Testament, Luke.**

**It takes 2 months and 10 days to read the entire Bible at the rate of 1 hour a day. It takes 1 year to read the Bible 5 times and be one-third of the way through the 6th time.**

***Do you really have some better way to spend your time than with the written word of God?***



# దేవుడు చెప్పాడు, నేను నమ్మాను, అదేచాలు
## ( God Said it, I Believe it, That settles it )

*David Wade*

దేవుని వాక్యము నందున్న విశ్వాసాన్ని పై విధముగా చెప్పడం నీవు వినే యుంటావు, అది చాల మంచిగానే యున్నా. చెప్పవలసిన దాని కంటే అది తక్కువే. "దేవుడు చెప్పాడు, నేను నమ్మినా, నమ్మకపోయినా అదేచాలు" అని అసలు చెప్పాలి. ఆయన వాక్యమందు మనకట్టి విశ్వాసముండాలి.

కీర్తనల గ్రంధకర్త ఇట్లు చెప్పాడు," యెహోవా నీ వాక్యము ఆకాశమందు నిత్యము నిలకడగా నున్నది. నీ వాక్య సారాంశము సత్యము, నీవు నియమించిన న్యాయములు, నీవాక్యమును గూర్చి నానాలుక పాడును" (కీర్తన 119 :89,160,172).

మనము బైబిలు చదువునపుడెల్ల ఆత్మనేర్పుమాటలతో ప్రభువు మనస్సు నెరిగే అవకాశమున్నదని మనం గ్రహించాలి (1కొరింథి 2:13,16). "ఏలయనగా ప్రవచనము ఎప్పుడు మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడిన వారై దేవుని మూలముగా పలికిరి" (2పేతురు 1:21). దేవుడు బైబిలు వక్తలను లేఖకులను పరిశుద్ధాత్మావేశము గల వారిగ చేసెను గనుక పేతురు ఇట్లు చెప్పాడు. " మరియు ఇంత కంటె స్థిరమైన ప్రవచన వాక్యము మన కున్నది. తెల్లవారి వేకువ చుక్క మీ హృదయములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగలచోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది" (2 పేతురు 1:19).

మనం ఎప్పుడైనా దేవుని వాక్యంతో ఏకీభవించలేనప్పుడు, " యెహోవా తమ మార్గము నేర్పరచుకొనుట నరులవశములో లేదనియు మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" అని యిర్మియా చెప్పినది జ్ఞాపకముంచు కొనవలెను (యిర్మియా10:23). పౌలు దేవుని వాక్యాన్ని ఆయన సంఘాన్ని ఎదురాడి నప్పుడు తనకుతానే హానిచేసుకొనుచుండెను(అపొ.కా. 9:5, 1తిమో1:13). సత్యము నెదురాడుట బుద్ధిహీనతయే(2తిమో3:8-9). మనం పరమందున్న తండ్రి చిత్తము జరిగించకుండినయెడల, "నేను మిమ్మును ఎన్నడును ఎరుగను అక్రమము చేయువారలారా నాయొద్దనుండి పొండని" తీర్పు దినమున యేసు మనతో చెప్పును(మత్తయి 7:21-23).

దేవుని వాక్యమునువిని విశ్వసించిదాని లోబడువారి మీదికి దేవుని ఆత్మీయా శీర్వాదములు వచ్చును (మత్తయి 7:21). దేవుడు దాన్ని చెప్పాడు, అంతేచాలు!!

-డేవిడ్ వేడ్

# సమస్త జ్ఞానమునకు మించిన సమాధానము
## (The Peace that Passeth all understanding)

*Grady Miller*



" అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకును మీతలంపులకును కావలి యుండును " (ఫిలిప్పీ 4:7). సమస్త జ్ఞానమునకు మించిన సమాధానమనగా యేమిటి? దాన్ని గ్రహించుకొనడం అసాధ్యమైతే. అది మనకున్నదో లేదో ఎట్లు ఎరుగుదుము ? అదేమిటో మనకు తెలియక పోతే, గ్రహించుకోక పోతే అది మన హృదయములకు తలంపులకు కావలిఎట్లుండును?

ఈ సందర్భముగా 'సమాధానము' అను మాట లూకా 2:14లో మొదటి సారిగా వాడబడింది. అక్కడ పరలోక దూతలు "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగును గాక అని దేవునికి స్తోత్రము చేయుచుండిరి."

తన కుమారుడు ఈ లోకములో జన్మించగా యుద్ధాలన్నీ అంతమైపోతాయని దేవుడు ప్రకటించలేదు. సరిగదా 33 సంవత్సరముల తరువాత " మీరు యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారములను గూర్చియు వినబోదురు" అని యేసు చెప్పెను (మత్తయి 24:6). దూతలును, పౌలును చెప్పినట్టి సమాధానము యేసు క్రీస్తు ద్వారా కలుగును. "నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నానని" యేసు తన శిష్యులకు చెప్పెను (యోహాను

16:33). మానవుడు పాపము చేసినప్పుడు దేవుని యెదుట తన స్థానాన్ని కోల్పోయాడు. దేవునితో సమాధానాన్ని కోల్పోయి మానవులు "పరదేశులును వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేని వారును, లోకమందు దేవుడులేని వారునై యుండి క్రీస్తుకు దూరస్థులై యుండిరి" (ఎఫెసీ 2:12).

కొర్నేలి యింటివారికి చెబుతు పేతురు, "ఆయన ద్వారా సమాధానకరమైన సువార్త ప్రకటించి ఇశ్రాయేలీయులకు పంపిన వర్తమానమును మీరెరుగుదురు" అని చెప్పెను (అపో.కా. 10:36). ఒకడు క్రీస్తు సువార్తకు లోబడినప్పుడు, అతడు విశ్వాసమూలమున నీతిమంతుడుగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుండునని పౌలు చెప్పాడు (రోమా 5:1). మరల యేసుక్రీస్తే మన సమాధానమై యున్నారని ఎఫెసీ 2:14-15 చెప్పుచున్నది. ఒకడు క్రైస్తవుడైనప్పుడు క్రీస్తు సంఘములో లేనివారి వలెగాక అతడు సమాధానము కలిగినవాడై యుండును.

"క్రీస్తు అనుగ్రహించు సమాధానము మీ హృదయములలో ఏలు చుండనియ్యుడి. ఇందు కొరకే మీరొక్క శరీరముగా పిలువబడితిరి" (కొలస్స 3:15).

నేను క్రీస్తు సువార్తకు లోబడి బాప్తిస్మము పొందినప్పుడు దేవునితో సమాధానపడితిని. అట్టి సమాధానము పొందగోరు ప్రతివాడు క్రీస్తు సువార్తకు లోబడ వలెను.

- గ్రేడి మిల్లర్

## BORN INTO POVERTY

When a Child is born into poverty,
Illiteracy,
Starvation,
The Consuming goal of a life time
Is to escape such existence;
And if he succeeds
He reaches out in turn,
Grasping opportunities.

When a child is born into a religion
Of poverty,
Illitereacy,
Starvation,
Often - too often -
He refuses to lift his eyes
To see what could be his,
What God would give
To opened, out - stretched hands,
But, duty bound,
He clings his whole life through
To death,
And never sees.

*- Betty Burton Choate.*

# మానవ విశ్వాస ప్రమాణములు విసర్జింప బడాలి
## (Human Creeds Should Be Abandoned)

G.F. Raines



క్రైస్తవుల మధ్య సహవాస పరీక్షగా మానవ కల్పిత విశ్వాస ప్రమాణములు, నియమములు మొదలగునవన్నీ విసర్జింప బడాలని చాల సంవత్సరముల క్రితమే నేననుకొన్నాను. యాజకనియమములతో కూడిన మానవ కల్పిత ఆర్గనైజేషన్లన్నియు క్రైస్తవ ఐక్యతకు వ్యతిరేకములు. అవి కేవలం లేఖన విరుద్ధములు.

పరిశుద్ధ లేఖనములను మనం పరిపూర్ణంగా అంగీకరించాలి. మన ఆరాధన సమయములలో మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సూక్ష్మ సువార్త బోధింపబడాలి.

మానవ కల్పిత ప్రమాణములు పురోహిత సూత్రములు మొదలైన వాటికి నేను దూరం. క్రీస్తు మనకనుగ్రహించిన స్వాతంత్ర్యములో నేను నిలకడగా యుండ గోరుదును (గలతీ 5:1).

విశ్వాసమునకు,ఆచరణకు బైబిలు ఒక్కటి మాత్రమే సరిపోవునను సూత్రముపై క్రైస్తవులందరు ఏకముకాగలరు.

జాన్ వెస్లీ ఇట్లు చెప్పాడు: “క్రైస్తవులను విభజించుచున్న అన్ని పార్టీ పేర్లు, లేఖన విరుద్ధ ఆచారములు విసర్జింపబడాలని కోరుకొనుచున్నాను. అందరం ప్రేమ, వినయముగల శిష్యులవలె ఆయన పాదముల యొద్ద కూర్చొని, ఆయన పవిత్ర వాక్యాన్ని చదువుచు, ఆయన ఆత్మను అలవరచు కొనుచు, ఆయన జీవితాన్ని మన జీవితం లోనికి అనువదించగోర్తాను”

**- జి.ఎఫ్. రెయిన్స్**



# బాప్తిస్మము యొక్క ప్రయోజనము నాకు కనబడదు
## (I can not see the Purpose of Baptism)

Demar Elam

సహృదయులును భక్తిగల వారైన అనేకులు "బాప్తిస్మము యొక్క ప్రయోజనము నాకు కనబడదని" చెబుతారు. కొందరేమో బాప్తిస్మము యొక్క అసలైన ప్రయోజనం నాకు తెలిస్తే బాప్తిస్మం పొందుతానంటారు. ఈవ్యాసంద్వారా దేవుడే దానిని మీకు బయలు పరచగోర్తాను. బాప్తిస్మమును గూర్చిన లేఖన భాగములన్నీ స్థలాభావము వలన ఇక్కడ చూపించలేము. అయితే సరిపడినన్ని లేఖనాలను పరిశీలించుము.

బాప్తిస్మము ఒకని క్రీస్తులో ప్రవేశింపజేయునని రోమా 6:3 చెప్పుచున్నది. మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందితిమి. క్రీస్తులోనికి ప్రవేశించుటకు బాప్తిస్మము పొందాలి. నీవట్లు చేసావా?

బాప్తిస్మము నూతన జీవితమును ప్రసాదిస్తాది. "మనము నూతన జీవము కలిగిన వారమై నడుచుకొనునట్లు" బాప్తిస్మ ము పొందితిమని రోమా 6:4 చెప్పుచున్నది. నూతన జీవితము ప్రసాదించడానికే బాప్తిస్మ ము ఉన్నది. నీకు నూతన జీవం కావాలా? బాప్తిస్మము పొందకుండా దానిని నీవు పొందలేవు.

బాప్తిస్మము ఆయన మరణం యొక్క సాదృశ్యము వంటిది. మనము ఆయన మరణం యొక్క సాదృశ్యములోనికి బాప్తిస్మము పొందితే ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యము కూడా మనదగును.


చివరిగా 1పేతురు 3:21లో బాప్తిస్మము యొక్క ప్రయోజనము ఇట్లు చెప్పబడినది: "దానికి సాదృశ్యము బాప్తిస్మమైన ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేమనగా శరీరమాలిన్యము తీసివేయుటకు కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థానము మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనఃసాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే". బాప్తిస్మము యొక్క ముఖ్య ప్రయోజనము రక్షణయని ఈ వాక్యము చెప్పుదానిని గమనించ గోరుతాను. నిన్ను రక్షించడానికే బాప్తిస్మము ఉద్ధేశింపబడినదని దేవుడు చెప్పగోరితే "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నదని" చెప్పుటకంటే ఇంకేలాగు ఆయన చెప్పగలడు?

క్రీస్తులోనికి బాప్తిస్మము పొందగోరితే దయచేసి మాకు తెలియజేయండి.

- డిమర్ ఈలమ్

# The Book of Mark for adults

-Mark 14 -16




## DOWN


1. Opposite of man
2. _____ the Baptist
4. Thief
5. Elisha's master
6. Criminal released by Pilate
8. Follower of Jesus
9. Female servant
10. Garden of _____
11. Queen's husband
13. Where Peter denied Christ
14. Opposite of mother
16. Simon's city (who carried cross)
17. City where Christ went after resurrection
19. Disciple named Simon
20. Copiers of scripture
25. Joseph of _______
26. Brother of John
27. Opposite of free
28. Owner of slaves
29. Army men
30. Number of disciples
31. The mountain called the skull
35. Jesus _____
37. King of the ____

## ACROSS

3. Captive
7. Protectors
9. Mary _________
12. Judas _________
15. Instructor
18. City of Simon the leper
19. Palace
21. Pontius _______
22. Son of ___
23. High _______
24. Person from Jesus' home town
26. Who was crucified
30. Place of worship
32. Leaders of the church
33. Carried cross for Jesus
34. Mount of _______
36. Guardian of sheep
38. Leader of 100 soldiers
39. Opposite of low
40. Not rich
41. Onlooker
42. Traitor

# యోగ్యముగా ఇచ్చుట
## (Giving worthily)

*Bill Nicks*



సార్దిస్‌లో యున్న కొందరు పరిశుద్ధులు తెల్లని వస్త్రములు ధరించుకొని క్రీస్తుతో కూడ నడుతురు ఏలయనగా వారు అర్హులు(ప్రక 3:4). ప్రభువుకు మనం యేమిచేసినా దాన్ని యోగ్యముగా చేయాలి(1కొరింధీ 11:27). మన పిలుపునకు తగినట్టుగా మనం నడుచు కోవాలి(ఎఫెసీ 4:1). భౌతిక సంబంధమైన ఆశీర్వాదములలో కొంత భాగాన్ని తిరిగి దేవునికి యిచ్చుటలో యిది మరీ ముఖ్యం. దీనిని అతి ముఖ్యమైనదిగా మనం ఎంచాలి. యేసు ప్రభువు చెప్పిన అనేక ఉపమానాలలో ఆయన ఇచ్చుటను గూర్చి వక్కాణించారు. అవినీతిపరుడైన గృహ నిర్వాహకుడు, ధనవంతుడు-లాజరు, బుద్ధిహీనుడైన ధనవంతుడు మొదలగు ప్రభువు చెప్పిన ఉపమానములు, అపొస్తలులు చేసిన బోధలు దేవుడు మనకిచ్చిన ధనాన్ని సద్వినియోగం చేయాలనే బాధ్యతను మనకు నేర్పుచున్నవి.

2 కొరింధీ 8:1-15లో మనం యోగ్యముగా ఎందకు ఇయ్యాలో అయిదు కారణములను పౌలు తెలియజేయుచున్నాడు. అవి మొదటి శతాబ్ధములో ఎంత ముఖ్యమో ఈ 21వ శతాబ్ధములోను అంతే ముఖ్యం. మనం లోభత్వమునకు తావీయకుండుట మనకే మంచిది. లోభి, లోభత్వము అను మాటలు మంచివికావు. అవి అక్రమ ధనార్జనను, దురాశను సూచించు మాటలు. దురాశవలన ఒకడు నింపబడి దొంగతనమునకు, అబద్ధమాడుటకు, వ్యభిచరించుటకు, చివరకు నరహత్యకు నడిపించబడును. క్రీస్తు ద్వారా దేవుని కృప లేక పోతే మనం దురాశకు లోనై పోయేవారమే.

ఒకడు విశాల హృదయుడై ధారాళంగా ఇచ్చువాడగునట్లు క్రీస్తు మార్గము నడిపించును. తనకు కలిగిన దానిని బీదలకును అనాధలకును ఇచ్చుటలో అతడు సంతోషించును. మనకు మనమే సంతోషంగా యుండాలంటే స్వార్ధపరులగుదుము గాని మనకున్న దానిని ఇతరులతో పంచుకొని నప్పుడు ప్రేమ, సంతోషములధికములగును. అట్లుండకపోతే మనం స్వార్ధపరులము, లోభులమగుదుము. అశాంతి మనదగును.

1. యితరుల మాదిరిని బట్టి మనం యోగ్యంగా ఇయ్యాలని పౌలు చెబుతున్నాడు: మాసిదోనియలోని పరిశుద్ధుల మాదిరిని చూపిస్తు అకయలో నున్న వారిని పౌలు పురికొల్పుచున్నాడు. వారు నిరుపేదలైనను

వారి దాతృత్వము బహుగా విస్తరించెను. "పేదలే పేదలకు సహాయం చేతురని" ఒకాయన అన్నారు. అంటే బీదతనం యేమిటో వారెరుగుదురు గనుక వారు ఒండొరులకు సహాయ పడ్డారు. బీదలు, సామాన్య ప్రజలే యేసు ప్రభువును ఎక్కువ వెంబడించారు. ధనవంతులైన వారిలో ఎక్కువ మంది ఆయనను తిరస్కరించారు. "లోకరీతిని జ్ఞానులైనను ఘనులైనను గొప్ప వంశము వారైనను అనేకులు పిలువబడ లేదనుట" నిజమే(1 కొరింథీ 1:26)

ధనాన్ని మనం ఉపయోగించే విధానమును బట్టి అది మేలైనా చేయగలదు, కీడైనా చేయగలదు. ధనం కలిగి యుండుట తప్పుకాదు. దాన్ని ఇతరులతో పంచుకోకపోవడం తప్పు! లూకా 10:25-27 లో మంచి సమరయుని గమనించుము. దొంగల బారినపడిన వానికి సహాయ పడుటకతడు తన ధనాన్ని వినియోగించాడు. దేవుడు తమకిచ్చిన ధనమును సంఘ సహాయార్థం కొందరు వినియోగించుట నీవు చూచునప్పుడు,నీవు కూడ వారి మాదిరి ననుసరింపగలవు. పౌలుకు ఈ సంగతి తెలుసు. అందుకనే కొరింథీయులను పురికొల్పడానికి మాసిదొనియ వారిని ఉదాహరణగా అతడు వినియోగించాడు.

2."మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురుగదా!ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను"(2 కొరింథీ 8:9). ఇచ్చుట భూమి మీద కాదు గాని పరలోకంలో ఆరంభమయ్యింది. "దేవుడు లోకమునెంతో ప్రేమించి...తన అద్వితీయ కుమారుని అనుగ్రహించెను"(యోహాను 3:16). ఆయన యిచ్చిన బహుమానం యేమిటి?ఆయన ఏకైక కుమారుడు!!యేసు తనకు తానే తన ప్రాణమును పెట్టెను(యోహాను 10:18). కావలెనంటే ఆయన 12 సేనా వ్యూహములను పరలోకము నుండి రప్పించి తన్నుతాను రక్షించుకొనవచ్చును(మత్తయి 26:53) గాని ఆయన నశించిన శిథిలమై పోయిన మానవుని ప్రేమించారు. అట్టి వానిని రక్షించే దేవుని మార్గము ఆయన ఒక్కడే అని ఆయన ఎరుగును(రోమా 5:8). మన ప్రభువు యొక్క ఆశ్చర్యకరమైన దాతృత్వము ఉదారత మనం యోగ్యముగా ఇచ్చుటలో అగ్రస్థానము చేరుకొనునట్లు మనలను పురికొల్పాలి. సంఘము నొచ్చుకొనునంత మట్టుకు ఇయ్యడం నేర్చుకొంటేనే గాని లోకంలో నశించిన వారికి సువార్తను అందియ్యలేము. మనం నొప్పి కలిగేటంత వరకు ఇస్తుయుంటే కొంత కాలానికి అది నొప్పి అనిపించదు ఏలయనగా అప్పటికి ధారాళంగా ఇయ్యడం నేర్చుకొని యుంటాము.

సువార్తికులను దూరప్రాంతములకు పంపడానికి, సువార్తకూటములు జరిపించడానికి, వాక్యాన్ని ప్రకటించడానికి డబ్బు అవసరం.యేసు యొక్క ప్రేమకథ నలుమూలలా చాటించబడాలి.కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి గొప్ప ఆలయములు నిర్మించుకొని వాటిలో మిషనేరీలకు సువార్తికులకు స్థానం కల్పించని సంఘములు మృతి జెందుచున్నట్టివి. ఆలయములు నిర్మించు టలో తప్పులేదుగాని వాటిని నిర్మించుటలో

సంఘము యొక్క అసలైన పనిని, అనగా ఆత్మల రక్షణను మరచితే వాటి ప్రయోజనం శూన్యం. మనం దేవుని పనికి ఇయ్యాలి. త్యాగపూరితముగా ఇయ్యాలి.

3. కొరింథులోని సంఘము యొక్క గత చరిత్రను వినియోగిస్తు వారు నమ్మకముగా యోగ్యముగా ఇయ్యాలని పౌలు హెచ్చరించాడు. వారు సంవత్సరము క్రిందటనే ఈ కార్యము చేయుటయందేగాక చేయతల పెట్టుటయుందును కూడ మొదటివారై యుండాలని పౌలు వారిని హెచ్చరించాడు. (2కొరింథి 8:10). వారు మొదలు పెట్టిన దానిని ముగించడం అత్యవసరం. మనం అనేక మంచి సంగతులను మొదలుపెట్టి ముగించం గనుక అవి విఫలమవుతాయి. 'నీశ్రేష్టమైన స్థాయికి దిగువ జారిపోకు' అనుమాట జ్ఞాపకం ఉంచుకోవాలి. గతంలో సాధించిన గొప్ప వాటిపై ఆనుకొని విశ్రాంతి బొందుట మంచిదికాదు. గతంలో సాధించిన గొప్ప కార్యములను ప్రస్తుత అశ్రద్ధ కనబ డకుండా చేస్తాది.

4. సత్ భావములను క్రియా రూపకం చేయడం ఉత్తమము. మంచి కార్యము తలపెట్టుటకు వారికున్న సిద్ధమైన మనస్సునుబట్టి పౌలువారిని అభినందించాడు (2కొరింథి 8:11). మన శక్తి,సామర్థ్యములను బట్టి తరుణములను బట్టి దేవుడు మనకు తీర్పు తీర్చును, ఏలయనగా "శక్తికి మించికాదుగాని కలిమి కొలదియే యిచ్చిన ప్రీతికరము" (2కొరింథి 8:12). ఎవరు తమ విశ్వాసాన్ని జీవిస్తారో వారే మంచి బోధకులు. మంచి కార్యరూపం ధరిస్తే అదే అందరికి అవసరం.

5. జీవితం సంగతులను చదును చేస్తాది. అన్యజనులు యూదులకు ఇప్పుడు భౌతికంగా సహాయం చేయుచున్నారు. యూదులకు మొదట సువార్త అందియ్య బడింది. దాన్ని వారు అన్యులతో పంచుకొన్నారు. యూరోపియన్ గ్రీసు దేశంలోని అన్యులు సంపన్న పరులు గాని యూదులు కరువు నెదుర్కొను చున్నారు. అనేకులు యూదా మతాన్ని విడిచి పెట్టిక్రీస్తును అంగీకరించి నందున హింసింపబడుచుండిరి. ఇప్పుడు ఇరువురు సమానముగా కనబడుచున్నారు. "హెచ్చుగా కూర్చుకొనిన వానికి ఎక్కువ మిగల లేదనియు తక్కువగా కూర్చుకొనిన వారికి తక్కువ కాలేదనియు వ్రాయబడిన ప్రకారము అందరికి సమానము గా ఉండు నిమిత్తము ప్రస్తుమందు మీ సమృద్ధి వారి అక్కరకును మరి యొకప్పుడు వారి సమృద్ధి మీయక్కరకును సహాయమై యుండవలెను" (2కొరింథి 8:14-15).

"నీ ఆహారము నీళ్ళమీద వేయుము, చాల దినములైన తరువాత అది నీకు కనబడును" (ప్రసంగి 11:1).యేసు లూకా 6:38లో చెప్పిన మాటలను సొలొమోను తన శైలిలో చెప్పినట్లున్నది. "క్షమించుడి అప్పుడు క్షమింపబడుదురు; ఇయ్యుడి అప్పుడు మీకు ఇయ్యబడును; అణచి కుదిలించి దిగజారునట్లు నిండు కొలతతో మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏకొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువ బడును".

ఇచ్చుటలో ఒకడు ఎన్నడు పేదవాడై పోడు, ఏలయనగా మనుష్యుడేమి విత్తునో దానినే కోయును. దేవుని మహోచితమైన కృప వలన మానవుడు అత్యధికముగా ఆశీర్వదింపబడ్డాడు (కీర్త 37:25; రోమా 8:28; గలతీ 6:7).

- బిల్ నిక్స్

# పాపము
## (Sin)


*Basil Overton*

అన్ని దుష్కార్యముల కంటే పాపము చెడ్డది. సువార్తికునిగా పాపమును సరిగ్గా వివరించ గల శక్తి నాకుంటే బావుండునను కొంటాను. దేవుని సన్నిధినుండి పడిపోయిన దూతయే సాతానుడని కొందరంటారు. అయితే అయ్యుండవచ్చును(1 తిమో 3:16). అట్లే అయితే పాపము సాతానుని కంటే ఘోరమైనది. ఏలయనగా పాపమే అతని నట్లు చేసింది.

పాపము అను అంశమును గూర్చి బైబిలు వ్రాయబడింది. విమోచనను గూర్చి బైబిలు వ్రాయబడింది కదా? అని మీరన వచ్చును. అయితే దేనినుండి విమోచన? పాపమునుండి విమోచన!

పాపము యదార్థమైనది. బైబిలు లేఖకులెవరు దాని యదార్థతను గూర్చి శంకించలేదు. వేదాంతపరమైన వాదనలతో పాపము యొక్క వాస్తవికతను నిరూపించుటకు ప్రయత్నించలేదు. నిజానికి ఆయన చెప్పిందేదీ నిరూపించుటకు ప్రయత్నించలేదు. మానవులు పాపులు అని ఆయన సూక్ష్మంగా చెప్పేసారు. దాన్ని గూర్చిన వాదన యేమి అక్కర లేదు. (యోహాను 8:7,21,24,44). పాపులని యేసు ఎవరిని గూర్చి చెప్పారో వారు భక్తి పరులు; మత పరమైన అసత్యంలో యున్నవారు. యేసుఖండించిన పాపములలో ఘోరమైనవి భక్తిపరుల పాపములే! మతపరంగా దేవుని వాక్యానికి భిన్నంగా చేయు వారందరు పాపములో యున్నవారే.

ఎంత భక్తి ప్రదర్శించినా, అమాయకులుగా, నిష్కపటముగా యున్న అట్టి పాపములు పాపమే! దేవుని వాక్యానికి బదులు మానవ కల్పిత బోధలు, ఆచారములు, ఆజ్ఞలు ప్రవేశపెట్టడం గొప్ప పాపమే. దేవుని వాక్యానికి బదులు భక్తి, నిష్కాపట్యము పనికిరావు.దేవుని కుటుంబములో, ఆయన సంఘములో యున్నవాడు తప్పక నిష్కపటుడు, భక్తిపరుడే అయితే భక్తి నిష్కాపట్యము మాత్రమే సరిపోదు. అయితే మత పరంగా తప్పులో యున్నవాడు దేవుని వాక్యపు వెలుగులో సత్యమువైపు మార్పుచెందకపోతే దేవుని వాక్యానికి బదులు తన సొంత భక్తిని నిష్కాపట్యాన్ని అంగీకరించు వాడవుతాడు. పరలోక మార్గదర్శి మనకు బైబిలు ఒక్కటి మాత్రమే. దానికి బదులు ఇంకేదైనా పాటిస్తే ఘోరపాపములో యున్న వారమవుతాము. పౌలు క్రీస్తుసంఘాన్ని హింసించినప్పుడు




నిష్కపటుడే, మంచిమనసాక్షి గలవాడే, అయినను తప్పులో యుండెను(అపొ.కా. 22:3,4,23:1;26:9-11). తాను తప్పులో యున్నానని పౌలు తెలిసికొనగానే, దాని నుండి అతడు వెంటనే వైదొలగాడు.

దేవుడు చేయకూడదని చెప్పిన దానిని చేసినప్పుడు మానవులు పాపము చేయుదురు."పాపము చేయుప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును" (1యోహాను 3:4). దేవుని ఏ ఆజ్ఞను అతిక్రమించినా పాపమే. దీనిని నమ్ము. అనేకమంది పాపమును గూర్చి మరొక సంగతిని మరతురు, దేవుడు కోరుదానిని చేయని యెడల అది కూడ పాపమే. "కాబట్టి మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" (యాకోబు 4:17).

యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్మవలెనని బైబిలు బోధించుచున్నది. మానవులు తమ పాపముల విషయమై మారుమనస్సు పొంద వలెనని బైబిలు బోధించుచున్నది. మరియు వారు తమ విశ్వాసము నొప్పుకొనిన తరువాత పాప క్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందవ లెనని బోధించుచున్నది (యోహాను 8:24; అపొ.కా. 2:38;8:35-39;17:30). ప్రజలు అట్లులోబడినప్పుడువారు క్రీస్తు సంఘ సభ్యులగుదురు. అట్టివారిని గూర్చియే మనం బైబిలు నందు చదువగలము. మానవుడెం తమంచి వాడైనను, దేవుడు చేయమని చెప్పిన దానిని నతడు చేయక పోయిన యెడల, పాపము చేయును.


"ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, గాని దేవుని కృపావరము యేసుక్రీస్తునందలి నిత్యజీవము (రోమా 6:23).

- బేసిల్ ఓవర్టన్.

# ప్రభురాత్రి భోజనము

Hans J. Dedercheck

ప్రభురాత్రి భోజనం ప్రతి ఆదివారమున ఆచరించదగ ఆరాధనాంశములలో ఒకటి. ఆదివారమే ప్రభువు దినము. ప్రభు రాత్రి భోజనమును ప్రభువే ప్రతిష్ఠించారు. అందు వలన అది దైవ జనితవే. మరియు క్రైస్త వారాధనకు అది కేంద్ర బిందువై యున్నది. "యేసు ఒకరొట్టెపటు కొని దాని నాశీర్వ దించి విరిచి తన శిష్యుల కిచ్చి మీరు తీసికొని తినుడి; ఇదినా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నారక్తము అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" అని చెప్పెను (మత్తయి 26:26-28).




కల్వరిలో లోకపాపముల నిమిత్తము క్రీస్తు తన ప్రాణమును బలియిచ్చినందుకు సాక్ష్యముగా రొట్టె ద్రాక్షారసము లీయబడినవి. తత్ఫలితము ప్రతిసారి క్రైస్తవులు ప్రభు రాత్రి భోజనములో పాలు పొందునపుడెల్లా క్రీస్తు యొక్క అపారమైన త్యాగ మును జ్ఞాపకం తెచ్చుకొందురు. అపొ. పౌలు యిట్లు వ్రాసాడు: "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయే గదా? మనము విరుచురొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలు పుచ్చుకొనుట యేగదా? మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలు పుచ్చుకొనుచున్నాము. రొట్టె యొక్కటే గనుక అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము" (1కొరింథి10:16-17). ప్రభురాత్రి భోజనము ఒక సహవాసము.

మరల 1కొరింథీ 11:27-29లో పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు: "కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో లేక ఆయన పాత్రలోనిది త్రాగునో

వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను. అలాగు చేసి ఆరొట్టెను తిని ఆపాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తినిత్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగు చున్నాడు". ప్రభురాత్రి భోజనములో పాలు పొందువాడు ప్రభువుతో సహవాసము చేయుచున్నాడు. గనుక అతడు తన హృదయమును పరీక్షించుకొనవలెను. ఆరాధనలో క్రైస్తవుడు భయభక్తులు కలిగి యుండవలెను. లేని యెడల రొట్టె ద్రాక్షారసములలో పాలు పొందుట నిష్ప్రయోజనం. గనుక ప్రభురాత్రి భోజనం స్వీయ పరీక్షవంటిదే.

క్రీస్తు రాజ్యములో ప్రభురాత్రి భోజనము నాచరించాలి గనుక, క్రైస్తవులు,క్రీస్తుసంఘ సభ్యులు ఆయనతో సహవాసము కలిగి యుండే గొప్పభాగ్యము గలవారు. ఆయన బల్లచుట్టుయుండి వారాయనతో సహవసింతురు. ఆయన ఇట్లు అన్నారు: "నా తండ్రి నాకు రాజ్యమును నియమించి నట్లుగా నా రాజ్యములో నాబల్ల యొద్ధ అన్న పానములు పుచ్చుకొనునట్లు...... నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను"(లూకా 22:29-30). పరిశుద్ధులు అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులే సంఘము, క్రీస్తు రాజ్యము(కొలొస్స 1:2,13). క్రైస్తవులు ప్రభురాత్రి భోజనములో పాలు పొందుదురు ఏలయనగా"దేవుని కృపా మహదైశ్వర్య మును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగి యున్నది"(ఎఫెసీ 1:7).

రొట్టె, ద్రాక్షారసములు నిజముగా క్రీస్తు యొక్క రక్త, మాంసములవలె మారిపోతా యనే సిద్ధాంతము క్రీస్తునుండి ఉద్భవించినది కాదు. అది కేవలము మానవకల్పితమే. ప్రభురాత్రి భోజనములో రొట్టె క్రీస్తు మాంసముగాను ద్రాక్షారసము ఆయన రక్తముగాను నిజముగా మారిపోతాయనే అసత్యా సిద్ధాంతాన్ని కేథలిక్కులు ప్రవేశ పెట్టిరి.కాని బైబిలు మాత్రం అట్లు బోధించుటలేదు. ప్రభురాత్రి భోజనము ఆత్మీయ చింతన గలవారికొక ఆత్మీయవిందు (1కొ రింథి 11:23-34).

క్రొత్తనిబంధన ప్రకారం మొదటి శతాబ్ధపు క్రైస్తవులు ప్రభువు దినమైన ఆదివారమున రొట్టె విరుచుటకు కూడుకొనుచుండిరి (అపొ.కా.20:7). నేటి మన ఆరాధన కూడా వారి మాదిరి ననుసరించి క్రొత్తనిబంధన ప్రకారముండవలెను.

చివరిగా క్రైస్తవులు ప్రభురాత్రి భోజనంలో పాలు పొందునప్పుడు,"ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు''(1కొరింథి 11:26). నిజానికి ప్రభురాత్రి భోజనం సూక్ష్మమైన క్రైస్తవ ఆరాధనకు కేంద్రం, క్రీస్తునందలి విజయాన్ని ప్రకటించే ప్రతి ఆదివారం చేసే పండుగ!!

- హేన్స్ డెడర్‌షెక్

# విశ్వాస చిత్రములు

## (Pictures of Faith)

*O.P. Baird*

విశ్వాసము వలన దేవుని దీవెనలు ఎట్లు వస్తాయో అను విషయాన్ని గూర్చి ప్రజలకు వివిధ భావములు ఉన్నాయి. అయితే క్రైస్తవుడు కావాలంటే విశ్వాసము అవసరం అని అందరు అంగీకరిస్తారు. హెబ్రీ 11వ అధ్యాయము విశ్వాసం అనగా ఏమిటో, అనేకుల జీవితాలలో దేవుని ఆశీర్వాదముల కొరకు అదెట్లు పనిచేసిందో చెప్పుచున్నది.

**విశ్వాసము అనగా:** "విశ్వాసము అనునది నిరీక్షింపబడువాటి యొక్క నిజస్వరూపమును అదృశ్యమైనవి యున్న వనుటకు రుజువునైయున్నది" (హెబ్రీ 11:1). విశ్వాసము అవసరం. " ఏలయనగా విశ్వాసము లేకుండా దేవునికి యిష్టుడైయుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు తన్ను వెదుకువారికి ఫలములు దయచేయువాడనియు నమ్మవలెను"(హెబ్రీ11:6).

దీనిని బట్టి దేవుడు నిజంగా యున్నాడనియు, ఆయనను వెదుకువారికి ఫలములు దయచేయువాడనియు, నమ్ముటయే విశ్వాసము. దేవుని ఆత్మీయ ఆశీర్వాదములు భౌతికనేత్రములకు కనబడవు, మరియు ఈ జీవితానంతరము ఆయన ఇచ్చు బహుమానములు మనము ఊహించలేనంతగంభీరములు. దేవునియందును ఆయన కుమారుడైన యేసుక్రీస్తునందును విశ్వాసముంచువారు ఆ నిత్య ఆశీర్వాదములు పొందుదుమనే నిరీక్షణతో జీవింతురు. మరియు ఆయాశీర్వాదముల యొక్క నిర్ధారణను విశ్వాసము కలుగజేయును.

మిగిలిన అధ్యాయములో "విశ్వాస పటములు లేక చిత్రముల" యొక్క ఉదాహరణ మనకీయబడింది. దేవుని బిడ్డలు వివిధ ఆశీర్వాదముల నెట్లు పొందుదురో ఈ ఉదాహరణలు మనకు తెలియజేయును. ప్రతి విషయములోను ఆయాశీర్వాదము విశ్వాసము వలన అనుగ్రహించబడెను. "దానిని బట్టియే పెద్దలు సాక్ష్యము పొందిరి" (హెబ్రీ 11:2).

ఈ ఉదాహరణలలో గొప్ప ఉదాహరణ హెబ్రీ 11:30లో చిత్రీకరించబడినది. "విశ్వాసమును బట్టి యేడు దినముల వరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలెను". యెరికో పట్టణ గోడలు కూలిన సంఘటన యెహోషువ గ్రంథము 6వ అధ్యాయములో పాతనిబంధనలో మనకు వ్రాయబడినది. దేవుడు తమకు వాగ్దానము చేసిన దేశములోనికి ఇశ్రాయేలీయులు చేరినప్పుడు వారు ఎదుర్కొనిన మొదటి పట్టణము యెరికో. ఆ పట్టణము చుట్టు గొప్పప్రాకారములతో కాపాడబడుచుండేది. "అప్పుడు యెహోవా యెహోషువతో ఇట్లనెను –చూడుము; నేను యెరికోను దాని రాజును పరాక్రమము గల శూరులను నీ చేతికి అప్పగించు చున్నాను" అని చెప్పెను (యెహోషువ 6:2). దేవుడు ఆ పట్టణమును వారికనుగ్రహించెను. అందువలన దేవుని కృపను బట్టి వారు ఆ

పట్టణమును స్వాధీనపరచుకొనిరి.

దేవుడు యెహోషువకు, ఇశ్రాయేలీయులకు వారు ఆ పట్టణము చుట్టు రోజుకొకసారి చొప్పున ఆరు దినములు తిరుగవలెను. ఏడవ దినమున ఏడు మారులు తిరుగు చుండగా యాజకులు బూరలనూదవలెను, జనులందరు ఆర్భాటముతో కేకలు వేయవలెను, అప్పుడు ఆప్రాకారములు కూలునని చెప్పెను (యెహోషువ 6:3-5). వారట్లు చేసిరి, యెరికో గోడలు కూలెను, ఇశ్రాయేలీయులు దానిలో ప్రవేశించి పట్టణమును పట్టుకొనిరి (యెహోషువ 6:20). వారు దేవుని ఆజ్ఞకు లోబడవలసినదే,అయితేవారు ఆయనకృపను బట్టియే దానిని పట్టుకొనిరి. మరల ఆ పనినివారు విశ్వాసముతో చేయవలసి యుండెను (హెబ్రీ 11:30). ఇశ్రాయేలీయులును, యెహోషువయు నేటి మానవుల వలె ఆలోచిస్తే, పట్టణం చుట్టూప్రదక్షిణం చేయడం వలన జరిగేది యేమీ వుండదు; దాన్ని మన స్వయం కృషి చేతనే పట్టుకోవాలి అని చెప్పియుందురు. అయితే అట్టి ఆలోచన తప్పు అని హెబ్రీ 11:30 తెలియజేయు చున్నది. యెహోషువయు, ఇశ్రాయేలీయులును ఆపట్టణం చుట్టు ఏడురోజులు, ఎందుకు ప్రదక్షిణం చేసారంటే, దేవుడు వారినట్లు చేయమన్నారు, అట్లు చేస్తే పట్టణం వారికిస్తానన్నారు. గనుక వారాయనను విశ్వసించి విధేయత చూపారు, అంతే. దానిని కేవలం విశ్వాసపూర్వకంగా వాగ్దానము బట్టి సంపాదించారు. దేవుడు చెప్పింది నమ్ముతాము గోడలు వాటికవే కూలిపోతాయి అని అనలేదు. అది అవిశ్వాసమగును.

దీనిని పాపము నుండి క్షమాపణ పొందే దానితో పోల్చిచూద్దాం. మనం దేవుని కృప ద్వారావిశ్వాసము వలన రక్షించబడుదుము. "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే"(ఎఫెసీ 2:8-10).

దేవుని కృపవలన మనం రక్షణ పొందుతాము. అదొకవరము. అయితే ఆయన కృపావరము లోనికి విశ్వాసము ద్వారా ప్రవేశిస్తాము. "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలిచియుండి దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడు చున్నాము" (రోమా 5:1-2).

పాపక్షమాపణ పొందక ముందు పాపి విధేయత చూపుటకు దేవుడేమైనా ఆజ్ఞలు యిచ్చెనా? యేసు ప్రభువు మృతులలో నుండి లేచిన తరువాత రక్షింపబడిన వారి మొదటి ఉదాహరణ మనకు అపొ.కార్యములు రెండవ అధ్యాయములో యున్నది. పెంతెకొస్తు దినమున అపొ. పేతురు గొప్ప ప్రసంగము చేసెను. అతడును, మిగిలిన అపొస్తలులును సజీవుడైన, పునరుత్థానుడైన యేసును తాము చూచితిరని సాక్ష్యమిచ్చిరి. అతడు వారికిట్లు చెప్పెను: "మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను. వారు ఈమాటవిని హృదయములో నొచ్చుకొని-సహోదరులారా మేమేమి

చేతుమని పేతురును కడను అపొస్తలులను అడుగగా–"పేతురు, మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును, దూరస్థు లందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి"(అపొ.కా. 2:36-41).

యెరికో పట్టణము దగ్గర దేవుడాజ్ఞల నిచ్చెను, ఆశీర్వాదమును వాగ్ధానము చేసెను. వారాయాజ్ఞలకు లోబడి నప్పుడు ఆశీర్వాదములు వెంట వచ్చెను. విశ్వాసము వలన వారు వాటిని పొందిరి. పెంతెకొస్తు దినమున దేవుడాజ్ఞలనిచ్చెను. ఆశీర్వాదములు వాగ్ధానము చేసెను. ఆజ్ఞలకు ప్రజలు లోబడినప్పుడు ఆశీర్వాదము వెంటవచ్చెను. విశ్వాసము వలన వాటిని వారుపొందిరి.

యెహోషువ, ఇశ్రాయేలీయులు పాత నిబంధన కాలములో జీవించిరి. పెంతెకొస్తునాడు పేతురు క్రొత్తనిబంధన వర్తమానము నుపదేశించెను. ఈ రెండు నిబంధనల కాలములలో ఆజ్ఞలు వేర్వేరు గాని ఈ రెండు నిబంధనల కాలములో విశ్వాసము ఒక్కటే. నేటికిని ఆశీర్వాదములు పొందవలెనంటే విశ్వాసము కూడ అదే విధముగ పని చేయును. క్రొత్తనిబంధన ప్రజలకు విశ్వాసం అంటే ఏలాగుంటుందో చూపించాలను కొన్నప్పుడు ఆయన పాతనిబంధనలోని విశ్వాస చిత్రపటములను చూపించారు. అందువలన ఈ రెండు నిబంధనల కాలములలో విశ్వాసము యొక్క తత్వము ఒక్కటే.

అపొస్తలుల కార్యములలో రక్షణ పొందిన ప్రజల యితర ఉదాహరణ లున్నాయి. వీటన్నిటిలో ప్రజలు తమ విశ్వాసము నకు లోబడినప్పుడు ఒకే రకమైన ఫలితము లను పొందిరి. రక్షించబడిరి.

చదువరీ నీకు దేవునియందును, యేసుక్రీస్తునందును విశ్వాసమున్న యెడల, నీవు మారుమనస్సు పొంది ఇంకా బాప్తిస్మ ము పొందకుండా యుంటే, నీ విశ్వాసానికి నీవు ఇంకా లోబడలేదు. ఈ రోజే నీవు మారుమనస్సు పొంది, పాపక్షమా పణ నిమిత్తం బాప్తిస్మము పొందితే నిన్ను ప్రేమతో అంగీకరించడానికి క్రీస్తు నీ కొరకు కనిపెట్టు చున్నారు. విశ్వాసముతో ముందుకురా!!

- ఓ.పి. బెయిర్డ్



# ఆయనను శ్రద్ధగా వెదుకు కొద్దిమంది
## (The few that Diligently Seek Him)

*Don L. Norwood*



దేవునితో నిత్యము జీవించే అవకాశమును గూర్చి మన ప్రభువైన యేసుక్రీస్తు చెప్పిన మాటలను ఆలోచిస్తే అవి తీవ్రమైనవే, "జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొనువారు కొందరే" యని ఆయన చెప్పారు (మత్తయి 7:14). హెబ్రీ లేఖకుడు ఇట్లు చెప్పాడు: "దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు తన్ను వెదుకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6). "అందువలన సహోదరులారా, మీపిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి" యని పేతురు చెప్పాడు (2పేతురు 1:10).

అనేకులు కాదుగాని కొందరే ఇరుకును సంకుచితమైన మార్గమునెంచుకొంటారు. అది సంకుచితమైన మార్గము ఏలయనగా ఆ మార్గములో యున్నవాడు తన్నుతాను త్యజించుకొని సంపూర్తిగా క్రీస్తుకు సమర్పించుకోవాలి. (2 కొరింథీ 5:14). అది ఇరుకు మార్గము ఏలయనగా అందున్నవాడు మరణ పర్యంతము క్రీస్తు సువార్తను బట్టి నడుచుకోవాలి (రోమా 8:1; హెబ్రీ 3:12-14). ఆయనను యదార్థముగా ఎవరు వెదుకుదురో అట్టివారికే దేవుడు ఫలమునను గ్రహించును. దేవునిని, ఆయన పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవమని క్రీస్తు చెప్పెను (యోహాను 17:3). "

“మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనిన యెడల దీని వలననే ఆయనను ఎరిగి యున్నామని తెలిసి కొందుము”(1యోహాను 2:3).

మనము చేయుచున్న దానియందు అమితాసక్తి, జాగ్రత్త ప్రదర్శించుటయే శ్రద్ధయగును, ఎఫెసులోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: “దినములు చెడ్డవి గనుక మీరు సమయమును పోనీయక సద్వినియోగము చేసికొనుచు అజ్ఞానులవలె కాక జ్ఞానుల వలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి. ఇందు నిమిత్తము మీరు అవివేకులు కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో గ్రహించుకొనుడి” (ఎఫెసీ 5:15-17). “ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నాతండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించునని” యేసు చెప్పెను (మత్తయి 7:21). మరియు ఆయన “నేను చేయు బోధనాదికాదు; నన్ను పంపిన వానిదే” అనెను (యోహాను 7:16).

దేవుని శ్రద్ధగా వెదుకు కొద్దిమందిలో నీవుందువా?

- డాన్ నార్‌వుడ్

## Who is Jesus?

Was Jesus Christ only 'a good man'? Was He only a prophet? Was He one of the many so-called 'incarnations' of God?

The voice of God from heaven proclaimed Him, "This is *My beloved Son....*" (Matthew 3:17)

Jesus asked, "Do you believe in the Son of God?...You have both seen Him and it is He who is talking with you." (John 9:35,37) He also said, "I am the way, the truth, and the life. *No one comes to the Father except through Me.*" (John 14:6)

Was Jesus a liar? If so, He was not a *good* man. But if He spoke the *truth*, he was not merely a prophet, nor did He share His Lordship with others, for He declared in plain terms that our only avenue to the Father in heaven is through Himself.

Jesus' empty tomb speaks of Him alone: "...I know you seek Jesus who was crucified. He is not here; for *He is risen...*" (Matthew 28:5,6) No other human has conquered death.

**Next: Could God have a son?**

# దేవుడు కోరునది
## (What God Wants))

*Kenneth Davis*



ఎవరైనా మనల్ని అడిగితే దేవుడు కోరునదేదో దాన్ని చేస్తామని మనలో అందరు చెప్తారు. అయితే దేవుడు కోరునది నిజంగా చేయాలను కొనుచున్నామా? మనలో మనం ఆప్రశ్న అడిగితే మంచిది. దేవుడేమి చేయుమని కోరుచున్నాడో దాన్ని చేయుటకు నిశ్చయించు కొన్నవాడు క్రైస్తవుడు. దేవుడు మనల్ని చేయమన్నది చేయకుండా క్రైస్తవుల మని ఎట్లు చెప్పు కొంటాము?

సంఘములో దేవుడు కోరునదేమి? ఆయనకు నిజంగా సమర్పించుకొనిన సంఘమును క్రీస్తు కోరుచున్నారు. ఆయన వాక్యమునే బోధించునది, రక్షింపబడిన వారిని బలపర్చునది, ఆపదలలో యున్న వారికి సహాయపడునదియై యుండు సంఘమును ఆయన కోరుచున్నారు. అన్ని విషయములలోను సత్యములో నిలబడునట్టి సంఘమే దేవుని ఘనపరుచునది.

నా గృహంలో దేవుడేమి కోరుచున్నారు? ఆయన నామము ఘనపర్చబడుచు ఆయనకు ప్రధమ స్థానము నిచ్చు గృహాన్ని ఆయన కోరుకొనును. బిడ్డలు దేవుని ప్రేమించి ఆయనకు విధేయులగునట్లుగా తల్లిదండ్రులు వారికి శిక్షణ ఇయ్యాలని ఆయన కోరుచున్నారు.

నీ జీవితంలో దేవుడేమి కోరుచున్నారు? నశించిన వారిని ప్రేమించి వారికి సువార్త బోధించు వ్యక్తిగా నిన్ను ఆయన కోరు చున్నారు. స్థిరమైన నమ్మకమైన బిడ్డగా నీవుండాలని ఆయన కోరుచున్నారు. ఈ రోజు ఆయనతోను, రేపు లోకముతోను ఉండు వ్యక్తిని ఆయన కోరుటలేదు. నీవునాయన కోరు విధంగా మార్పు జెందావా?

- కెన్నెత్ డేవిస్

# Who Am I?

Can you identify me? Read each clue and think carefully. If you guess my name after the first clue, give yourself a score of 100 points. If you know who I am only after the fifth clue, your score is 60, etc. When you are sure of my identity, look up the passages of scripture following each clue to verify the facts from God's word. I am a good example to follow as a Christian.

1. **100** I was one of the apostles of Jesus. (Matthew 10:2-4)
2. **90** I said, "You are the Christ, the Son of the living God." (Matthew 16:16)
3. **80** When Jesus foretold His death, I said, "Far be it from You, Lord; this shall not happen to You!" (Matthew16:22)



4. **70** I was one of the three apostles who witnessed the transfiguration of Jesus. (Matthew 17:1)
5. **60** So strongly did I believe that Jesus was the Son of God, I told Him I would die for Him. (Matthew 26:35)
6. **50** Instead, out of fear, I denied that I ever knew Him. (Matthew 27:69-75)
7. **40** I was privileged to preach the first sermon, offering salvation from sin in the name of Christ. (Acts 2: 14)
8. **30** My words convinced the listeners, and I told them, "Repent, and let every one of you be baptized in the name of Jesus Christ for the remission of sins; and you shall receive the Holy Spirit. (Acts 2:38)
9. **20** I was arrested, along with the apostle John, because we preached the gospel. (Acts 4)
10. **10** The Holy Spirit directed me to write two letters to the church, in which I said, "Yet if anyone suffers as a Christian, let him not be ashamed, but let him glorify God in this name." (1 Peter 3:16)

**My Score** ______

See answer on inside back cover.

# సంఘము కొరకు ప్రభువు యొక్క ఆసక్తి

## (The Lord's ardent desire for the Church)

*Gary C. Hampton*

యేసుక్రీస్తు తాను చిందించిన రక్తముతో సంఘమును సంపాదించెను (అపొ.కా. 20:28). సంఘము క్రీస్తు యొక్క వధువు కూడాను (ఎఫెసీ 5:24). అందువలన సంఘము ప్రభువు యొక్క చిత్తమును తెలిసి కొనుట సమంజసము.

<u>ప్రపంచ దృక్పధము</u>

సంఘము ప్రపంచ దృకృధము కలిగి యుండాలని ప్రభువు కోరెను. "యేసువారి యొద్దకు వచ్చి-పరలోక మందును భూమి మీదను నాకు సర్వాధి కారమీయబడి యున్నది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి: తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశు ద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతు లను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవ లెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను'' (మత్తయి 28:18-20).

వారున్న చోటనే ఆరంభిచాలని ఆయన కోరినట్లు గమనించ వలెను. తదుపరి వారు తమచుట్టు యున్న ప్రాంతములకు వెళ్ళ వలెను. చివరిగా వారు రక్షణ సువార్తను సర్వలోకానికి ప్రకటించ వలెను (లూకా 24:46-47; అపొ.కా. 1:8).

<u>సహోదర ప్రేమతో నింపుదల</u>

సంఘము సహోదర ప్రేమతో నింపబడి యుండాలని ప్రభువు కోరెను. భూమిమీద



ఆయన జీవితం అంతమునకు వచ్చు సరికి ప్రభువు వారికిట్లు చెప్పెను. "మీరు ఒకరి నొకరు ప్రేమింప వలెనని మీకు క్రొత్త ఆజ్ఞ

ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించి నట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకరు ప్రేమగల వారైన యెడల దీనిని బట్టి మీరు నాశిష్యులని అందరు తెలిసి కొందురు" (యోహాను 13:34-35).


అట్టి ప్రేమ యెుక్క అవశ్యకతను గూర్చిపేతురు వక్కాణించాడు..."ప్రేమ అనేక పాపములను కప్పును గనుక అన్నిటికంటే ముఖ్యముగా ఒకని యెడల ఒకడు మిక్కటమైనప్రేమగలవారై యుండుడి" (1పేతురు 4:8). అదెట్లు సంభవించునో యాకోబు తెలియజేసాడు : "నా సహోదరు లారా, మీలో ఎవడైనను సత్యము నుండి తొలగిపోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్ళించిన యెడల పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్ళించువాడు మరణము నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను" (యాకోబు 5:19-20).

## తాను పరిగ్రహించే వధువు

ఎఫెసీ 5లో సంఘమునకు క్రీస్తుకు గల సంబంధమును వివరించుటకు పౌలు భర్త,భార్యల సంబంధము నుదహరించెను: "పురుషులారా మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొన వలెనని వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్ర పరచి పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను" (ఎఫెసీ 5:25-27). దేవుని కలసికొనుటకు సంఘము సంసిద్ధురాలై యుండవలెనని ఆయన కోరుచున్నాడు. మరణము సంభవించినను నమ్మకముగా యుండవలెనని ఆయన స్ముర్నలో యున్న సంఘమును ప్రోత్సహించెను. అప్పుడాయన వారికి జీవకిరీటమునను గ్రహించును (ప్రక 2:10). ఆయన ప్రత్యక్షత నపేక్షించువారందరికే ఆయన నీతిగల కిరీటమును బహుకరించునని పౌలు చెప్పాడు (2తిమో 4:6-8).

ఆయన సంఘ సభ్యులుగా యేసు యెుక్క కోరికను సంపూర్తిగా నెరవేర్చుటకు మనము కాంక్షించాలి. మనము ప్రపంచ దృకృథము నలవర్చుకోవాలి. సహోదరప్రేమ జ్వాలలను రేకెత్తించుతు యుండాలి. చివరిగా తండ్రి యొద్దకు ఆయన తీసికొని వెళ్ళగలిగే ప్రజలుగా యుండాలి. సంఘమే ఆయన ప్రేమించు, నమ్మకమైన, సిద్ధపడిన వధువు.

– గేరీ హాంప్టన్




# ఆదిమ సంఘము ఏల విజయవంతమాయెను
## (Why the Early Church was Successful)

*Jerry Jenkins*

క్రైస్తవులుకాని చరిత్రకారులు కూడ ఆదిమ సంఘాభివృద్ధిని గూర్చి ఆశ్చర్యచకితులైరి. ఆగొప్ప అభివృద్ధిని గూర్చి లూకా ఇట్లు వ్రాసాడు: "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆదినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి" (అపో.కా. 2:41). "వాక్యము వినిన వారిలో అనేకులు నమ్మిరి. వారిలో పురుషుల సంఖ్య ఇంచుమించు అయిదువేలు ఆయెను" (అపో.కా. 4:4). "పురుషులును, స్త్రీలును అనేకులు మరియెక్కువగ విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి" (అపో.కా. 5:14). "దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య యెరూషలేములో బహుగా విస్తరించెను" (అపో.కా. 6:7). మొదటి క్రైస్తవులు హింసవలన చెదరిపోవక ముందు కనీసము 25,000 మంది ఉండి యుండిరి. వారి విజయ రహస్యమేమిటి? చిన్నమందయైన 120 మంది శిష్యులు అంత విజయవంతమైన జైత్రయాత్ర నెట్లు కొనసాగించిరి? బహుశా అనేక కారణములుండ వచ్చునుగాని వాటిలో కొన్నిటిని దిగువ గమనించుదాం

## వారు సిలువ నీడలో నిలుచుండిరి

రెండు నెలల క్రితమే వారు తమ ప్రియతమ నాయకుడు సిలువ వేయబడుట చూచిరి. ఆయన ఘోరముగా హింసింపబడి, కొట్టబడి, అవమాన పర్చబడి చివరకు సిలువ వేయబడడం, చివరకు ప్రాణములు విడువడం దూరమునుండి గమనించిరి. అట్టి నిశ్చయత, భక్తి, ప్రేమలు వారి మనస్సులో మెదులు చుండగా వారు ఉత్సాహపూరితంగా ఆయన జీవిత చరిత్రను ప్రకటించిరి.



## ఆరాధనలో వారు నిలుకడగా యుండిరి

యెషయా ప్రవక్తవలె దేవుని ఆరాధించుటలో గల ఔన్నత్యాన్ని గంభీరతను ఈ మొదటి శతాబ్ధపు క్రైస్తవులు కనుగొనిరి. వారి ఆత్మలు పురికొల్పబడెను. గొప్ప ఉత్సాహముతో వారుపాటలు పాడారు, ప్రార్థించారు. ధనాన్ని అర్పించారు, పఠించారు, ప్రభురాత్రి భోజనం ద్వారా దేవునితో సహవసించారు. సమా జముగా కూడుటకు ఎవరు నిర్లక్ష్యం కలిగియుండిపోలేదు. "వారు అపొస్తలుల బోధయందును, సహవాసమునందును, రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుట

యందును ఎడతెగక యుండిరి" యని సూక్ష్మంగా చెప్పబడినది (అపో.కా. 2:42).

## జీవితంలో వారు పవిత్రులు

అననీయ సప్పీరాల క్రమ శిక్షణా రాహిత్యము వలన సంభవించిన పరిణామము ను బట్టి అందరికి భయము కలిగెను. మరియు "పురుషులును స్త్రీలును అనేకులు మరి యెక్కువగ విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి" (అపో.కా. 5:14). భక్తిగల జీవితాన్ని సంకుచితం చేసి సిద్ధాంత పవిత్రతను ఎక్కువ చేసి కొందరు ఈ రోజులలో చెప్పుచున్నా, ఆదిమక్రైస్తవులు మాత్రం ఈ రెండు లక్షణాలు కలిసి మెలిసియుండాలని కోరేవారు. పవిత్ర జీవితం ఆదిమ సంఘము యొక్క విశిష్టలక్షణం.

## వాక్య శక్తిని వారు గౌరవించిరి

వారి స్వశక్తివలననే అంతగొప్ప అభివృద్ధిని సాధించగలిగామని వారిలో ఎవడు తలంచ లేదు. వారు హింసల నెదుర్కొనుచు తమ త్యాగములను గూర్చిగాక ధైర్యముతో దేవుని వాక్యమును బోధించుచుండిరి (అపో.కా. 4:31;5:41). క్రీస్తు సంఘవ్యతిరేకులు హింసలను పెంచే కొలదీ వారి హృదయాల్లో పతిష్టమైన నిశ్చయ జ్వాలలు మరింత ప్రజ్వరిల్లేవి. ఆ స్త్రీ,పురుషులకొక గమ్యము, ఆశయముండెను. పొలములు పండి తెల్లబారి కోతకొరకు సిద్ధముగా యున్నవని వారెరు గుదురు. అందువలన దేవుని జతపని వారమని వారు తలంచేవారు! ఈ శతాబ్ధపు క్రైస్తవులు అనుసరించడానికి వారిచ్చిన మాదిరి గొప్పది!!

- జెర్రి జెన్‌కిన్స్

## The Strength of Love

Love would seem so
fragile, an intangible
thing between two
hearts, without measured
strength, vulnerable to
neglect and thoughtless
words, a gentle thing,
easily wounded,
easily killed . . . .

But deceptive strength lies
hidden in the gentleness,
for within are bands
like twisted steel,
spanning time and space,
absorbing hurts and
anger,
enduring, believing,
trusting, growing, living,
in spite of all . . . .

For pure love,
I think,
is anchored deep in the
strength of eternity . . . .

**Betty Burton Choate**
**— A World Apart**

# క్రొత్త నిబంధన క్రైస్తవ్యాన్ని పునరుద్ధరించుట

## (Restoring New Testament Christianity)

*Frank chesser*

యేసుక్రీస్తు ఈ మానవలోకములో అవతరించి నప్పుడు మానవజాతి యావత్తు రకరకాల గుంపులుగాను, మతములుగాను విభజింప బడియున్నట్లు గమనించెను, ఈ వివిధ గుంపులు తమ ఆచారములను, ప్రత్యేకతలను మానవ కల్పిత చట్టములను కొనసాగించుటకే ఆసక్తిని కలిగియుండిరి గాని దేవుని వాక్య ము కొరకుకాదు. తన శిష్యులుగనుక గుంపులు, శాఖలు, ఉప శాఖలుగా విభజింప బడితే, ఆది నుండియే వారు వినాశమవు తారని యేసు ఎరుగును.

అందువలన క్రొత్త నిబంధనలో దిగువ చెప్పబడిన హెచ్చరికలను కనుగొంటిమి: "తనకు తానే విరోధముగా వేరుపడిన ప్రతి రాజ్యము పాడైపోవును. తనుకు తానే విరోధముగా వేరుపడిన యేపట్టణమైనను, ఏ యిల్లయినను నిలువదు" (మత్తయి 12:25). "పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్కయు పెల్లగింప బడును" (మత్తయి 15:13). ఈ వాక్యమును బట్టి దేవునిచే గాక మానవులచే స్థాపింపబడిన ప్రతి మత సంబంధమైన సంస్థకూడ నాశనమగును.

అయితేయివ్విధమైన హెచ్చరికలున్నను, నేటికాలములో మతశాఖల తత్వము ఒక ఘోరమైన సమస్యగా యున్నది. అది క్రైస్తవ్యము యొక్క ప్రతిమూల సూత్రమునకు వ్యతిరేకముగా యున్నది. సూక్ష్మమైన దేవుని మార్గమును, బైబిలులో కనబడు సంఘమును మరుగుచేసి మానవుల మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయుటకు అది అపవాది యొక్క పనిముట్టు.

సంఘమును బైబిలు వర్ణించు అనేక పదములలో "రాజ్యము" ఒకటి. మత్తయి 16:18-19లో యేసు సంఘము, రాజ్యము అను పదములు పరస్పరముగా వినియోగించెను, సువార్తకు లోబడినందున కొలస్స యలోని క్రైస్తవులు ఆయన కుమారుని రాజ్యనివాసులు లేక సంఘ సభ్యులైరి (కొలస్స 1:13).

దేవుని వాక్యము రాజ్యము యొక్క విత్తనమై యున్నది (లూకా 8:11). జీవనోత్పత్తిని గూర్చిన దేవుని చట్టము ప్రకారము ప్రతి విత్తనము దాని జాతిఫలమును ఫలించును (ఆది 1:11). మామిడి చెట్లలో ఏపిల్ కాయలను ఎవడు కోరడు. ఆలాగే వానరులకు నరులుద్భ వించరు. ఆత్మీయవిషయాల్లో కూడ అదే సిద్ధాంతము వర్తించును. దేవుని పవిత్ర వాక్యము మానవ హృదయాల్లో విత్తబడినప్పుడు వారు క్రైస్తవులు మాత్రమే అవుతారు. క్రొత్తనిబంధనలో చెప్పబడిన క్రైస్తవులే అవుతారు. క్రొత్తనిబంధనలో కనబడు సంఘసభ్యులే అవుతారు. ఈ గొప్ప సత్యము మొదటి శతాబ్ధపు క్రైస్తవ్య స్థితిలో మనకు కనబడును.

క్రీస్తు పునరుత్థానము తరువాత మొదటి పెంతెకొస్తునాడు గొప్ప సువార్త ప్రసంగమును అక్కడి కూడిన జన సమూహము వినిరి. సర్వజనాళికి వర్తించు క్రీస్తుయొక్క గొప్ప ఆజ్ఞ అమలులోనికి వచ్చెను (అపో. కా. 2). అక్కడ యున్న వారి హృదయములు ఆనాడు సారవంతభూమి వలెయుండెను. తత్ఫలితముగా క్రొత్తనిబంధన క్రైస్తవ్యమారంభమాయెను. ఆత్మీయ విషయాల్లో తన శిష్యులు ఏకమై యుండాలని ప్రభువు చేసిన ప్రార్థనకు జవాబుగా ఆదిమ శిష్యులు విశ్వాసములోను ఆచరణలోను ఏకమై యుండిరి (అపో.కా. 2:41-47).

దాని తరువాత అధ్యాయము (అపో.కా. 3)లో పేతురు చేసిన మరియొక గొప్ప ప్రసంగము రికార్డు చేయబడెను. దాన్ని వినిన గొప్ప జనసమూహము క్రీస్తు సంఘముతో చేర్చబడిరి (అపో.కా. 4:4). అదే సువార్త విత్తనము విత్తబడెను, అదే విధేయత కోరబడెను అదే ఫలితములు సంభవించెను. "వారేక మనస్సుతోను ఏకతాత్పర్యముతోను" యుండిరని లేఖనములు చెప్పుచున్నవి (అపో. కా. 4:32). అపో. కా. 8వ అధ్యాయములో యెరూషలేముకు అవల మొదటి సువార్త ప్రసంగము చేయబడుట గమనించ గలము. అక్కడ స్థలం మార్చబడినను ఒకే సువార్త విత్తనము విత్తబడెను, ఒకే రకమైన ఫలితము సంభవించెను.

అనేకులు తలంచునట్లుగా గాక, ఒకడు ఏమతాన్ని అంగీకరిస్తాడో దానిలో గొప్ప వ్యత్యాసముంటాది. ఈ సత్యము సౌలు మార్పు జెందుటలో మనకు కనబడును. అతడు నిష్టగల యూదుడు, పరిసయ్యుడే అయినను అతడు కూడ మిగతా వారి వలె క్రైస్తవుడగుటకు ఒకే సువార్తకులోబడవలసి వచ్చెను.

సౌలు మార్పుజెందిన వెంటనే క్రొత్త నిబంధన క్రైస్తవ్యములో అతడు ప్రముఖ వ్యక్తి ఆయెను. అతని కృషివలన పెర్గమ, అంతియొకయ, ఈకొనియ, లుస్త్ర, దెర్బె, ఫిలిప్పయి, ఎఫెసు, థెస్సలోనికయ, కొరింథు మొదలగు స్థలాలలో క్రీస్తు సంఘములు నెలకొల్పబడెను.

ఈ స్థానిక సంఘములు తమపేరులోను, సిద్ధాంతములోను, ఆచరణలోను వేర్వేరుగా యున్న డినామినేషన్లా? ప్రతి సందర్భములోను ఒకే సువార్త బోధింపబడెను, ఒకే విత్తనము నాటబడెను, ఒకే పంట ఫలితమయ్యెను, విశ్వాసములోను ఆచరణలోను ఏకమైయున్న ఈ స్థానిక సంఘములను గూర్చి చెబుతు, "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16) అని చెప్పబడెను.

ఇప్పుడు క్రొత్తనిబంధన క్రైస్తవ్యము పునరుద్ధరించబడుట ఈలోకానికి అవసరం. యేసు వాగ్దానం చేసి నిర్మించిన సంఘము యొక్క నమూనాకు వెళ్ళుదం (మత్తయి 16:18; అపో.కా. 2). ఆయన దానికొరకే తనప్రాణము నర్పించెను (ఎఫెసీ 5:25). బైబిలు మాట్లాడు చోట మాట్లడుదాం, బైబిలు మౌనియైన చోట మౌనులమవుదాం. బైబిలు సంగతులను బైబిలు విధంగానే చేద్దాం; బైబిలు సంగతులను బైబిలు పేర్లతోనే పిలుద్దాం. యిదే డినామినేషన్లకు చెందని క్రొత్తనిబంధన క్రైస్తవ్యము!!

- ఫ్రెంక్ చెస్సర్

# సంఘసభ్యుడగుటను గూర్చి
## (On Becoming a Member of the Church)

*Maxie B.Boren*

క్రీస్తుచే పిలువ బడినది సంఘము. గ్రీకు భాషలో సంఘమను పదమునకు అదే అర్థము. సంఘమనగా పిలువబడినవారని అర్థము. ప్రజలు సువార్తవలన పిలువబడు చున్నారని బైబిలు బోధించు చున్నది (2థెస్స 2:14). అందువలన ఒకడు సువార్తవిని, విశ్వసించి దానికి విధేయత చూపినప్పుడు అతడు నిజంగా పిలుబడినవాడే.

సువార్త అనగా మంచివార్తయని అర్థము. ఆమంచివార్త దేవుడు మానవుల యెడల కనబరచు ప్రేమను కృపను, దయాదాక్షిణ్యముల ను చూపును. ఆయన తన ఏకైకకుమారుడైన యేసు క్రీస్తును సిలువపై మనపాపముల నిమిత్తము బలియిచ్చి గొప్ప త్యాగముచేసెను. అపొ.పౌలు 1కొరింథి 15:1-4లో సువార్తను విపులముగా నిర్వచించు చున్నాడు. దానిని విశ్వసించువారిని రక్షించుటకు ఆ వర్తమాన ములో దేవుడు శక్తినుంచాడు. దానిని విశ్వసించి క్రీస్తుకు లోబడినవారు రక్షించబడుదురు. రోమా 1:16; 2కొరింథీ 1:18-23 మరియు హెబ్రీ 5:8-9లను చదువుము.

ఒకడు పాపమునుండి రక్షించబడే విధానమే క్రీస్తు సంఘముతో చేర్చబడే విధానమని కూడ క్రొత్త నిబంధన బోధించుచున్నది. అపొ.కా. 2:22-41,47 వచనములు ఈ అంశముపై చాల విపుల ముగా యున్నవి. యెరూషలేములో, పెంతేకొస్తు దినమున పేతురు ప్రసంగ మును వినినవారు ఆ సువార్తను నమ్మి మేమేమి చేయాలి? యని ఆచూకి తెలిసికొనగోరారు. "మీరు మారుమనస్సు పొంది మీలో ప్రతివాడును యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుడి; అప్పుడు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురని" వారికి చెప్పబడింది (అపొ.కా. 2:38). కాబట్టి అతని వాక్యము నంగీకరించిన వారు బాప్తిస్మముపొందిరి. వీరు దేవుని కుటుంబ ముతో చేర్చబడిరి. "మరియు రక్షణపొందు చున్నవారిని అనుదినము ప్రభువు వారితో చేర్చుచుండెను" అని అపొ.కా. 2:47 చెప్పుచున్నది.

బాప్తిస్మము ఒకని క్రీస్తులో ప్రవేశింప జేయును. అది మారుమనస్సు పొందిన విశ్వాసి నీటిలో పూర్తిగా ముంచబడుటయే. గలతీ 3:26-27; రోమా 6:3-15, 17-18 లేఖనములు ఈ విషయాన్ని విపులీకరించుచున్నవి. బాప్తిస్మము క్రీస్తు శరీరములోనికని బైబిలు బోధించుచున్నది (1కొరింథీ 12:13). ఆ ఒకేశరీరమే క్రీస్తు సంఘము (ఎఫెసీ 1:20-23; 4:4; కొలస్స 1:18,24). అందువలన క్రీస్తులో ప్రవేశించుట అంటే ఆయన సంఘములో ప్రవేశించుటయే, ఆయన శరీరమే సంఘము. సంఘము క్రీస్తు యొక్క ఆత్మీయశరీరము!

క్రీస్తులో యుండుట యనగా ఆయన సంఘములో సభ్యుడుగా యుండుటయే. అనగా క్రైస్తవుడగుటయే.

- మేక్సీ బోరెన్

# దేవుని బిడ్డలను గుర్తించుట
## (Recognising the Children of God)

*Bill Mc Farland*

దేవుడు మనలను తన బిడ్డలని పిలుచుటలో పరసంబంధమైన ప్రేమను కనబరచెనని భక్తుడైన యోహాను గుర్తించెను (1యోహా 3:1). అయితే మనము దేవుని వలన జనింపజేయ బడిన వారమను దానికి రుజువుగా మన జీవితాలుండాలని కూడ అతడెరుగును. దేవుని బిడ్డలు ఎట్లు గుర్తించ బడ్డారు?

**1.నీతిని జరిగింతురు :** "ఆయన నీతిమంతుడని మీరెరిగి యున్నయెడల నీతిని జరిగించుచు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదుము" (1యో హా 2:29).

**2.పాపములో జీవించరు :** "దేవుని మూలముగా పుట్టిన ప్రతివానిలో ఆయన బీజము నిలుచును గనుక వాడు పాపము చేయడు; వాడు దేవుని మూలముగా పుట్టినవాడు గనుక పాపము చేయజాలడు" (1యోహా 3:9). దేవుని బిడ్డయైనవాడు పాపమును జీవనవిధానముగా ఎంచుకొనడు.


**3. ఒండొరులను ప్రేమింతురు :** "ప్రియులారా, మనము ఒకని నొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగు చున్నది. ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టిన వాడై దేవుని ఎరుగును" (1యోహా 4:7). దేవుడు ప్రేమయైయున్నాడు; ఆయన బిడ్డలు ఒండొరులను ప్రేమించాలి.

**4. క్రీస్తుకు ప్రతిష్ఠింప బడినవారు :** "యేసేక్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును" (1యోహా 5:1). యేసు నమ్మదగిన వాడని మనం ఆయనకు లోబడ బాధ్యులమని వారెరుగుదురు.

**5. దుష్టత్వాన్ని జయింతురు :** "దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయింతురు. లోకమును జయించిన విజయము మన విశ్వాసమే" (1యోహా 5:4).

**6. దేవుని యెడల నమ్మకముగా యుందురు:** "దేవుని మూలముగా పుట్టిన వాడెవడును పాపము చేయడని యెరుగుదుము; దేవుని మూలముగా పుట్టినవాడు తన్ను భద్రము చేసికొనును గనుక దుష్టుడు వాని ముట్టడు" (1యోహా 5:18).మనం దేవుని బిడ్డలు ఎట్లు కావాలో యోహాను తెలియపరచలేదు. మనం వాక్యము వలన జనింప చేయబడి సత్యమునకు లోబడినప్పుడది జరుగును(1పేతురు 1:22-23). అయితే యోహాను వ్రాసినదేమంటే మనం దేవుని వలన జనింప చేయబడితే మన జీవితాలు ఆసంగతిని ప్రదర్శించాలి.

- బిల్ మెక్‌ఫర్లాండ్.



# క్రీస్తు సంఘమును పరిశోధింప వలసిన కారణములు

## (Reason s why you should Investigate the Church of Christ)

*Ken Tyler*

**1. ఆదిక్రీస్తుచే నిర్మించబడెను :** యేసు పేతురుతో, "మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును" అని చెప్పెను (మత్తయి 16:18).

**2. నామములో ఆది లేఖ నార్థమైనది :** "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16).

**3. క్రీస్తు ఒక్కడు మాత్రమే దానికి శిరస్సు :** "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22-23).

**4. దాని నిర్మాణము లేఖ నార్థమైనది :** ఫిలిప్పీ పత్రిక ఆరంభవచనములను గమనించుము: "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసునందలి సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును, పరిచారకులకును క్రీస్తుయేసు దాసులైన పౌలును తిమోతియు శుభమని చెప్పి వ్రాయునది" (ఫిలిప్పీ 1:1).

**5.ఆరాధనలోఆదిలేఖ నార్థమైనది :** పాటలు పాడుట (ఎఫెసీ 5:19), ప్రార్థన (1థెస్స 5:17), ప్రభురాత్రి భోజనము (అపో.కా 20:7) మరియు కానుకలిచ్చుట ప్రతి ఆదివారమున జరుగును (1కొరింథీ 16:1-2).

**6. ఆది బోధించు రక్షణ సంకల్పము :** యేసుక్రీస్తు మొదటి శతాబ్ధపు క్రైస్తవులు బోధించినదే. వాక్యమును వినవలెను (రోమా 10:17), విశ్వసించవలెను (మార్కు 16:16), మారుమనస్సు పొందవలెను (అపో.కా. 17:30), యేసేక్రీస్తని ఒప్పుకొనవలెను(అపో.కా. 8:37) మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అపో.కా. 2:38).

7. క్రొత్తనిబంధనలో డినామినేషన్లను గూర్చి మనం చదువము గనుక క్రీస్తు సంఘము డినామినేషన్ కాదు. లేదా అనేక డినామినేషన్లలో ఒకటి కాదు. శరీరమొక్కటే (ఎఫెసీ 4:4). మరియు ఆశరీరము క్రీస్తుసంఘమే. ఎఫెసీ1:22-23 చదువుము.

పైనుదహరించిన సంగతులు క్రీస్తు సంఘమును గూర్చిన ప్రాముఖ్య విషయములు. మనం పరలోకానికి చేరుకోవాలంటే మనలో ప్రతి ఒక్కరు సంఘమును గూర్చి బైబిలు చెప్పు దానిని పాటించవలెను. దయచేసి క్రీస్తు సంఘమును పరిశోధించండి. క్రీస్తు స్థాపించిన సంఘము మేమే యని మీరు తప్పక గుర్తించ గలరు.

- కెన్ టైలర్.

# తెలివి యొక్క పాత్ర

## (The Part of wisdom)

*John Gipson*

విజ్ఞాన వికాస ప్రపంచములో మనం జీవిస్తున్నాము. దేనిని గూర్చి అయినా మనకు తెలియకపోతే దాన్ని గూర్చి ఎక్కడ తెలిసికోవాలో మనకు తెలుసు. గ్రంధములు వ్రాయుటకును కంప్యూటర్లు తయారు చేయుటకును అంతముండదు. ప్రతిచోట జ్ఞానము వున్నది. ప్రవక్తయైన దానియేలు ఇట్లు చెప్పాడు : "చాలమంది నలు దిశల సంచరించినందున తెలివి అధికమగును" (దానియేలు 12:4).

అయితే జ్ఞానవృక్షము జీవవృక్షము కాదని కవీశ్వరుడొకడన్నాడు.

జ్ఞానము సంతోషము కాదు. ఏలయనగా "విస్తారమైన జ్ఞానభ్యాసము చేత విస్తారమైన దుఃఖము కలుగును" అని జ్ఞానియైన ప్రసంగి చెప్పాడు (ప్రసంగి 1:18).

నన్ను అపార్ధము చేసికొనవద్దు. జ్ఞానమునకు నేను వ్యతిరేకిని కాను. దానికంటే శ్రేష్టమైనది వేరొకటియున్నది. అది పరలోక జ్ఞానము.

కొందరికి ఆశ్చర్యకరమైన బైబిలు జ్ఞానముకలదు. వారు ఏ అంశము మీదనైనా అధ్యాయము, వచనం, పుస్తకం వగయిరా అన్నీ ఇట్టెచెప్పేస్తారు. గాని దాన్ని వారి జీవితాల్లో అన్వయించరు, వారు వేదాంతములో డిగ్రీలుసంపాదించుకొన్నారు గాని నిజజీవితంలో ఫెయిల్ అయ్యారు. వారికి తెలివిలేదు, వివేచనలేదు, కొలస్స యలోని క్రైస్తవులు దేవుని చిత్తానుసారమైన జ్ఞానముతో నింపబడాలని అపొ.పౌలు కోరాడు. "మీరు సంపూర్ణ జ్ఞానమును, ఆత్మ సంబంధమైన వివేకము గలవారును, ఆయన చిత్తమును పూర్ణముగా గ్రహించినవారై" యుండాలని అతడు వారిని హెచ్చరించాడు (కొలస్స 1:9).

"అయితే జ్ఞానము ఎక్కడదొరుకును? వివేచన దొరుకుస్థలము ఎక్కడ నున్నది? నరులు దానివిలువనుఎరుగరు. ప్రాణులున్న దేశములో అది దొరు కును... ...దేవుడే దాని మార్గమును గ్రహించును దాని స్థలము ఆయనకే తెలియును......మరియు యెహోవా యందలి భయభక్తులు జ్ఞానమనియు దుష్టత్వము విడుచుటయే వివేకమనియు ఆయన నరులకు సెలవిచ్చెను'' (యోబు 28:12-28).

మీ చుట్టూ చూడండి. మన సంఘాలలోను, పాఠశాలలలోను, ప్రభుత్వములోను కూడ జ్ఞానులైన వార నేకులున్నారు. తెలివికి తక్కువవేమీలేదు. గాని పరలోక జ్ఞానమే కొదువ! క్రీస్తు సంఘములో ఈ రకమైన కొదువ లేకుండా యుందము.

- జాన్ గిప్సన్

# సేవించుటకు విమోచింపబడితిమి
## (DELIVERED TO SERVE)

Cecil May Jr.

"ప్రభువైన ఇశ్రాయేలు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన తన ప్రజలకు దర్శనమిచ్చి వారికి విమోచన కలుగజేసెను. తన సేవకుడైన దావీదు వంశమునందు మన కొరకు రక్షణ శృంగమును అనగా మన శత్రువుల నుండియు మనలను ద్వేషించు వారందరి చేతినుండియు తప్పించి రక్షణకలుగజేసెను. దీనిని గూర్చి ఆయన ఆదినుండి తన పరిశుద్ధప్రవక్తల నోట పలికించెను" (లూకా 1:68–75).

ఆత్మవశుడై యోహాను ప్రభువు వాగ్దానము చేసిన విమోచనను గూర్చి పలికెను. తన కుమారుడైన యోహాను ఆ విమోచకునికి మార్గము సరాళము చేయుటకు వచ్చెను. దేవుడు మనలను హేయక్రియలు జరిగించుటకును, పాపములో జీవించుచుండుటకును విమోచించలేదు గాని ఆయనను సేవించుటకు విమోచించెను (యిర్మియా 7:10; రోమా 6).

**భయములేకుండా దేవుని సేవించుటకు విమోచింపబడితిమి :**

"మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" అందువలన వినయ భయ భక్తులతో ఆయనను సేవించాలి (హెబ్రీ 12:28–29). గాని మనం ఆయనను గూర్చి 'భయకంపితుల' మవనక్కర లేదు. క్రీస్తు ద్వారా "మనము సమయోచితమైన సహాయము కొరకు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదము" (హెబ్రీ 4:16). మనం ఆయన ప్రేమకు పాత్రులము కాకపోయినను ఆయన మనలను ప్రేమించారు. తన కుమారుని మన కప్పగించారు. ఆయన కుమారుని ద్వారా మనం ఆయన బిడ్డలం గనుక, ఆయన ఏమేలును మనకు కొదువ చేయరు (రోమా 5:8–11). క్రీస్తు ద్వారా మనం అంగీకరింప బడ్డాము గనుక ఆయనను నిర్భయముగా సేవించగలము.

**దేవుని మనం పరిశుద్ధతతో సేవించుటకు విమోచింపబడితిమి :**

దేవుడు పరిశుద్ధుడు గనుక మనం ఆయనను పరిశుద్ధతతో సేవించాలి (1పేతు 1:15–16). పరిశుద్ధత రెండు విధములు. 1).దేవుని కొరకు ప్రత్యేకింప బడుట 2).పాపము నుండి ప్రత్యేకింపబడుట. ఒకగొర్రెపిల్ల దేవునికి బలి అర్పించబ డుటకు ప్రత్యేకింపబడినప్పుడది పరిశుద్ధ పరచబడెను. అయితే ప్రతిష్ఠింపబడాలంటే దానికి మచ్చగాని లోపముగాని యుండ కూడదు. "అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది. ప్రభువు తన వారిని ఎరుగును. అనుదినము ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును

దుర్నీతినుండి తొలగిపోవలెను" (2తిమోతి 2:19). "మీరు పరిశుద్ధులగుటయే అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము" (1థెస్స 4:3).

**మన దేవుని నీతిగా సేవించుటకు విమోచింపబడితిమి:**
క్రీస్తు యేసునందలి విశ్వాసము మూలమైనదైన నీతి యొకటి ఉన్నది (రోమా 3:22). అదిపాపక్షమాపణకు సమానము. మనము సరియైనది చేస్తు దేవుని సేవించాలి. "ఆయన నీతిమంతుడని మీరెరిగి యున్న యెడల నీతిని జరిగించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టియున్నాడని యెరుగుదుము" (1యోహాను 2:29). "నీతిని జరిగించు ప్రతివాడును నీతిమంతుడు" (1యోహాను 3:7). దేవుడే నీతిమార్గము నేర్పరచును."నీ ఆజ్ఞలన్నియు న్యాయములు" (కీర్తన 119:172).

**మన బ్రదుకు దినములన్నియు ఆయనను సేవించుటకు విమోచింపబడితిమి:** మనం పట్టుదలతో సేవించాలి. ధైర్యమును నిరీక్షణవలన ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా మనము చేపట్టి యుండాలి (హెబ్రీ 3:6). మనప్రభువు ఏ గడియలో వచ్చునో తెలియదు గనుక మెలకువగా యుందము. రక్షింపబడుటకు అంతము వరకు సహించుదాం (మత్తయి 24:13).

- సెసిల్ మే

# Portrait of One Winning Others to Christ

**Their Ears** are open to the cries for help from a lost and dying world.
**Their Eyes** are ever searching for a receptive heart in which to plant the word of God.
**Their Lips** are always ready and willing to proclaim the glory of God.
**Their Hands** are always turning the pages of God's word, seeking His will.
**Their Feet** are on the move to carry out the words of Christ in preaching the gospel to every creature.
**Their Hearts** are breaking with the urgency to reach the lost before it is too late.
**Their Heads** are bowed in prayer to the Father in heaven, seeking wisdom.
**Their Faces** glow with the hope that lives in them.
**Their Lives** are like the light of a city set upon a hill that cannot be hid.
**They are the Light** of the world. In Christ they live and move and have their being.

— Selected

# బాప్తిస్మము ఏల ముఖ్యము?

## (Why stress the Importance of Baptism)

William Woodson

ఒకడు దేవుని బిడ్డ ఎట్లుకాగలడో యనే అంశాన్ని అందరు తెలిసికోవాలి. ఇంకోమాటలో "రక్షణపొందుటకు నేనేమి చేయవలెను?" అనే ప్రశ్న యొక్క జవాబును వెదకి కనుగొనాలి (అపొ.కా. 16:30). ఈ ప్రశ్న ఇప్పటికింకను ఆధునికమైనదే, దీనికి బైబిలు యిచ్చు జవాబేమనగా: రక్షింపబడాలంటే ఒక వ్యక్తి క్రీస్తునందు విశ్వాసముంచాలి, ఆయన దేవుని కుమారుడని నమ్మాలి (అపొ.కా. 16:10-14), పాపముల విషయం మారుమనస్సు పొందాలి. (అపొ.కా. 17:30). యేసే దేవుని కుమారుడనే విశ్వాసాన్ని ఒప్పుకోవాలి (రోమా 10:9-10), పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాలి (మార్కు 16:16).

ఈసంగతులనుచర్చించునప్పుడు సాధారణంగా ఒకటి రెండు ప్రశ్నలు తరుచు అడుగబడతాయి : బాప్తిస్మమును గూర్చి ఎందుకునొక్కి వక్కాణించాలి? దిగువ నీయబడిన బైబిలు జవాబులలో ఆపశ్నకు చక్కగా జవాబీయబడినది:



బాప్తిస్మము :

- పాపికిని రక్షణకు మధ్యనున్నది (మార్కు 16:16)
- పాపికిని పాపక్షమాపణకు మధ్యనున్నది (అపొ.కా. 2:38)
- పాపికిని పాపములు కడుగు కొనుటకును మధ్యనున్నది (అపొ.కా 22:16)
- పాపికిని క్రీస్తు మరణమునకు మధ్యనున్నది. (రోమా 6:3)
- పాపికిని నూతన సృష్టియగుటకు మధ్యనున్నది (2కొరింథీ 5:17)
- పాపికిని క్రీస్తును ధరించుకొనుటకు మధ్యనున్నది (గల 3:27)
- పాపికిని పవిత్రపరచుకొనుటకు మధ్యనున్నది (ఎఫె 5:26)
- పాపికిని ప్రతిష్టింపబడుటకు మధ్యనున్నది (ఎఫె 5:26)
- పాపికిని క్రీస్తునందు నూతన జీవముకు మధ్యనున్నది (ఎఫె 2:6)
- పాపికిని పాపములు పాతిపెట్టబడుటకు మధ్యనున్నది (కొల 2:11,12)
- పాపికిని క్షమాపణకు మధ్యనున్నది (కొల 1:13)
- పాపికిని రాజ్యమునకు మధ్యనున్నది (యోహా 3:5)
- పాపికిని క్రీస్తు రక్తమునకు మధ్యనున్నది (యోహా 19:34)
- పాపికిని మంచి మనసాక్షికిని మధ్యనున్నది (1పేతు 2:21)
- పాపికిని క్రీస్తునందలి ఆశీర్వదములకు మధ్యనున్నది (అపొ.కా. 2:39)
- పాపికిని క్రీస్తు శరీరముకు మధ్యనున్నది (1కొరి 12:12)
- పాపికిని రక్షణకు మధ్యనున్నది (1పేతురు 3:21)
- పాపికిని కుమారత్వముకు మధ్యనున్నది (గల 3:26-27).

- విలియం వుడ్సన్

# క్రైస్తవునిగా ఎందుకు ఉండాలి?
## (WHY ONE SHOULD BE A CHRISTIAN? )

*Thomas Hartle*

**సంక్షిప్త ప్రసంగము**

(మత్తయి 7:21-24; కీర్తన 107:43)

**పరిచయం :**

1. ఒకడు క్రైస్తవుడుగా యుండుటకు అనేక కారణములున్నవి.
2. ప్రతివాడు క్రైస్తవునిగా యుండాలని కోరుకోవాలి.
3. దిగువకొన్ని మంచి కారణము లీయబడినవి.

**పాపి దేవుని కలసికొనుటకు అనర్హుడు గనుక క్రైస్తవుడుగా యుండాలి :**

పాపము వలన మానవుడు దేవునినుండి వేరైపోయాడు (యెషయా 59:1-2).
అందరుపాపము చేసినవారే (రోమా 3:23).
అందరు దేవుని నెదుర్కొనుటకు సిద్ధపడాలి (హెబ్రీ 9:27).
పరలోకంలో పాపము ప్రవేశింప జాలదు (ప్రక 21:7).
పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23).

**దేవుడు రక్షణనను గ్రహించాడు గనుక క్రైస్తవుడుగా యుండాలి :**

మనం నశించినను దేవుడు ఇంకా మనలను ప్రేమించుచున్నాడు (ఎఫెసీ 2:4).
పాపలోకము కొరకు దేవుడు తన కుమారుని యిచ్చారు (యోహాను 3:16).
క్రీస్తు రక్తము అవసరమాయెను (హెబ్రీ 9:22)
క్రీస్తు రక్తము పాపమును నివారించును (మత్త 26:28).
పాపము నుండి పవిత్రులుగా చేయుటకు క్రీస్తురక్తము చిందింపబడెను (1యోహాను 1:7).
ప్రభువు తన సంఘమును స్వరక్తమిచ్చి కొనెను (అపొ.కా. 20:28).

**దేవుడు రక్షణనను గ్రహించుచున్నందున క్రైస్తవుడు కావాలి :**

క్రీస్తు సువార్తలో శక్తి సార్వజనిక మైనది (మత్త 28:19-20).
ఆయన ఆహ్వానము అందరికీ ఇయ్యబడింది (మత్త 11:28; అపొ.కా. 10:34-35; యోహాను 1:11-12).
గొప్ప వాగ్దానముతో ఇయ్యబడినది (యెషయా 1:18, మార్కు 16:15-16).
దేవునికి లోబడు సమయము ఇదే (2కొరింథీ 6:2).

**ఈజీవితం అశాశ్వతం గనుక క్రైస్తవుడు కావాలి :**

ఈజీవితం అశాశ్వతం గాని తదనంతరం శాశ్వతం, జీవము ఆవిరివంటిది (యాకోబు 4:13-15)

జీవం నీడవంటిది (యోబు 14:1-2)
సర్వశరీరులు గడ్డినిపోలినవారు,
పువ్వువంటివారు (1పేతు 1:24).
జీవన్మరణముల మధ్య ఒక్క అడుగు
మాత్రమే యున్నది (1సమూ 20:3)
నిట్టూర్పులు విడుచుచు జీవితం
గడుపుదుము (కీర్తన 90:9)

**క్రీస్తును విసర్జించు వారికి శిక్ష గనుక క్రైస్తవుడు కావాలి :**

దేవుని తీర్పు ఖచ్చితం (హెబ్రీ 9:27)
తీర్పు దృశ్యం (మత్తయి 25:31-46)
నీతిమంతులు రక్షింపబడుటే దుర్లభము
(1పేతురు 4:17)
అవిధేయులు తప్పక శిక్షింపబడుదురు
(2థెస్స 1:7-9).
కలుగబోవు తీర్పు కొరకు భయముతో
ఎదురుచూడవలసి వచ్చును (హెబ్రీ
10:26-27).
నీవు నిజంగా శిక్షకోరుకొనుచున్నావా?

**ముగింపు :**

నీవుక్రైస్తవుడవు కాకపోతే ఇప్పుడే
క్రీస్తులోనికి ప్రవేశించు.
క్రీస్తునందు విశ్వాసముంచు, పాపముల
విషయమై మారుమనస్సు పొంది
పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము
పొందు (మార్కు 16:16; అపొ.కా.
2:38).
ఆఖరి క్షణం వరకు కనిపెట్టవద్దు.

- థామస్ హర్టల్

## Dangerous Thinking

**Perry N. Hall**

Paul thought he was doing God's will when he was rejecting Christ, persecuting Christians, and making havoc of the church (Acts 26:9; 1 Timothy 1:13). There are many today who shut out the light of God and think "within themselves," and reach the same conclusions Paul did.

There are many others who put themselves in this class of thinkers when they think that all that is necessary to be a Christian is to live a moral life, go by their own conscience, and "join the church of their choice." The way a man thinks is often his greatest hindrance. The Lord has said, *"My thoughts are not your thoughts . . . "*

Neither is sincerity a substitute for doing God's will. The way a person feels is no evidence of acceptance with God. Paul felt fine when he was helping to murder Christian men and women. Thinking he was right never made anybody right. We must be guided only by God's Word. We must obey only God's will. We must think only the thoughts of God. Only then will we be safe from dangerous thinking. †

**Perry N. Hall is a preacher, writer, and editor in Austin, Texas.**

# దేవుడు జత పర్చినవి
## (THINGS GOD HAS JOINED TOGETHER)

*J.C. Choate*

1. పాత క్రొత్తనిబంధనలు (2తిమో 3:16:17)
2. భార్య భర్తలు (మత్తయి 5:31,32)
3. క్రీస్తు ఆయన సంఘము (ఎఫెసీ 5:23)
4. శరీరము, శిరస్సు (కొలస్స 1:18)
5. విశ్వాసము, బాప్తిస్మము (మార్కు 16:16)
6. మారుమనస్సు బాప్తిస్మము (అపో.కా. 2:38)
7. విశ్వాసము క్రియలు (యాకో 2)
8. విధేయత రక్షణ (హెబ్రీ 5:8-9)
9. ఆరాధన ఆదివారము (అపో.కా. 20:7)
10. ఆత్మీయాశీర్వాదములన్నీ +క్రీస్తు (ఎఫెసీ 1:3)
11. విశ్వాసము నిరీక్షణ (ప్రక 2:10)
12. మరణం, తీర్పు (హెబ్రీ 9:27)

-జె.సి. ఛోట్.

## THE CLOCK

The Clock of Life is wound but once
And no man has the power to tell just when
The hands will stop at late or early hour
To lose one's wealth is sad indeed
To lose one's health is more
To lose one's soul is such a loss
That no man can restore.

# Verse Search

Supply the missing information from the gospel of John, chapter two.

1. This important event in the life of Jesus took place in the city of __________ in the province of __________. (V. 1)

2. What was the occasion? (V. 1)

3. __________ the __________ of Jesus was one of the guests. (V. 1)

4. "Now both __________ and _____ __________ were invited to the __________." (V. 2)

5. Why was it a crucial factor that the disciples witness Jesus' miracles? (Acts 1:21,22)

6. What was the problem at the wedding supper? (V. 3)

7. List six participants in the account.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | __________________ | (v. 3) | 2. | ______________ | (v. 3) |
| 3. | __________________ | (v. 5) | 4. | ______________ | (v. 9) |
| 5. | __________________ | (v. 9) | 6. | ______________ | (v. 11) |

8. This miracle showed that Jesus was the Lord of nature. (True) (False)

9. This was the first ( ), second ( ), third ( ) miracle Jesus performed. (V. 11)

10. A miracle is (1) a magic trick. (2) the setting aside of the laws of nature to perform an act instantaneously. (3) a delusion.

11. Why did Jesus drive the money changers from the temple? (V. 16)

______________________________________________

12. When asked for a proof of His authority to do such a thing, Jesus said, "Destroy _____ __________, and in __________ __________ _____ will __________ it up again." (V. 19)

13. He was speaking prophetically of His own __________ and of His __________________ from the dead. (V. 21, 22)

*(See inside of back cover for answers.)*

# స్త్రీ యొక్క విలువ : దీన్ని నేను చేసాను

## (The worth of a woman: I have done This)

*Betty Burton Choate*

గతకాలంలో ఈ లోకంలో యున్న సమస్యలను గూర్చి ఆలోచిస్తు, నేను పరలోకం వెళ్ళినప్పుడు హవ్వను కలసికొని తాను దేవునికి చూపిన అవిధేయతను గూర్చి చెబుతు ఈలోకం లో తాను తెచ్చి పెట్టిన సమస్యలన్నిటిని ఆమెకు జ్ఞాపకం చేస్తే బావుంటా దని యనుకొనేదా నను. ఆమె చేసిన పొరబాటు నుగూర్చి మనందోషా రోప ణ చేయా లను కొనడం సహజమే. ఈలోకంలో యు న్న శారీరక సమ స్యలు, రోగ ములు బాధలు నొప్పులు, సంతా నోత్పత్తి, మరణం వగయి రా.... అన్నీ ఆ మొదటి పాపపు ఫలిత మే.



అయితే నిజానికి హవ్వను చూస్తే నాకు జాలి వేస్తాది. బహుశా ఆమె చాల కాలం జీవించి యుంటాది. ఆదాము చనిపోవు సరికి అతని వయసు 930 సంవత్సర ములు. గనుక ఆమె చేసిన ఆఘోర తప్పిద మును గూర్చి ఆలోచించు కొనుచు ఆమె చాల కాలము జీవించి యుండవచ్చును. ఆదాము హవ్వలిద్దరు చేయి చేయి కలిపి యుండగా ఆ అందమైన వనం నుండి అగ్నిజ్వాలలు ధరించిన దూతచే తరిమివేయబడుట ఒకసారి ఆలోచించు. వాళ్ళు మరలా ఆ సుందరవనంలో ప్రవేశించే అర్హతను కోల్పోయారు. సరిగదా వారిచుట్టు ముండ్లపొదలు, గచ్చ పొదలు మొలుచుట మొదలు పెట్టాయి. దాన్నంతటిని చూచి హవ్వ, "దీన్ని నేను చేసాను!'' అని తలంచి యుండ వచ్చును.

వారియెదుటనే సాదుజంతువులు క్రూరమృగములుగా తయారైయుండగా, వాటి నుండి పారి పోతూ "దీన్ని నేను చేసాను" అని ఆమె తలంచి యుండ వచ్చు ను.

పాపమును గూర్చి బలి అర్పించబడేది. ఒక అమాయ కపు గొర్రెపిల్లను వధించు టకు ఆదాము కత్తిచాపియుండగా హవ్వ దీనిని నేనే చేసానని తలంచి యుండ వచ్చును. ఎంతో ఏడ్చియుండ వచ్చును.

ప్రవహించు చున్న వధింపబడిన గొర్రెపిల్ల రక్తమును ఆమె చూచి "దీనిని నేను చేసానని" తలంచి యుండకపోదు.

ఆదాము మొదటిసారిగా జబ్బుపడి నప్పుడు, ఆమె గుండె నిండా భయం కమ్ము కొన్నది. అతని బాధను కండ్లార చూచింది. అనుదినం అతని మంచము దగ్గర యుండి ఆ బాధ తొలగిపోవునట్లు ప్రార్థించుచు, కన్నీళ్ళు విడుచుచు, "నా ప్రియమైన భర్తకు దీన్నినేను చేసానని" తలంచియుండ వచ్చును.

కయీను హేబెలులు పుట్టి పెద్దవారగు చున్నప్పుడు హేబెలు యెడల కయీను కున్న అసూయను బట్టి ఆమె దుఃఖిచుట యే గాక, ''దీన్నినేను చేసానని'' తలంచియుండ వచ్చు ను. చివరిగా కయీను చేత పొడవబడి చంపబడి రక్తములో మునిగియున్న హేబేలు శరీరమును చూచి " దీన్నంతా నేనే చేసాన ని" తలంచి యుండవచ్చును. దీన్ని నేను చేసాను, లోకంలోనికి పాపము నేను తెచ్చానని ఆమె కుమిలి యుండవచ్చును. నా కుమారునికి మరణం సంభవించింది, సాతాను మాటలను నేను విన్నందు వలన యిదంతా జరిగింది! దీన్ని నేను,నేను చేసానని ఆమె వాపోయియుండవచ్చును.


అయితే, ఇప్పుడు నేను హవ్వను చూచి నప్పుడు నిందించే ఒక్కమాట కూడ ఆడను. ఏలయనగా అనేక వందలాది సంవత్సరముల నుండి తాను తెచ్చినపాపం వలన లోకము నకు జరుగుచున్న వినాశనమునుగూర్చి తన్ను తానేనిందించు కొనుచు యుండవచ్చును.

అయితే హవ్వ గనుక అవిధేయత చూపకపోతే, ఇంకొకరెవరో అవిధేయు లయ్యే వారు, పాపము తత్ఫలితముగా ప్రవేశించును. అయితే ఆ మొదటి పాపము వలన మనం అపరాధులముకాము. గాని దినదినము ప్రతి వారు వ్యక్తిగతముగా పాపము చేయుచునే యున్నాము. మన జీవితంలో యున్న పాపములు ఫలితము నేరుగా మనకే కలుగును.

అవును దిదినము మనపాప ఫలితము ననుభవిస్తూనే జీవించుచున్నాము. మన జీవితంలో ఎదుర్కొను సమస్యలను బట్టి "దీన్ని నేను చేసాను!" అని ఎన్నిసార్లు చెప్పవలసి యుండును? నేను దేవుని మార్గమును వెదకలేదు, నా బిడ్డలకు దాన్ని నేర్పలేదు, నా నిశ్చయతలు నిర్ణయములు తప్పు, అందువలన ఈ సమస్యలు...."దీన్ని నేనుచేసాను!" అని ఎన్నిసార్లు చెప్పవలసి యుండునో గదా!

హవ్వను చూచి ఆమె ఆ దినమందు వేరుగా ప్రవర్తించియుంటే బాగుండునేమో; తాను, మానవ జాతి చెల్లించు మూల్యము వేరుగా యుండును. మన జీవితాలను విపులంగా పరిశీలించుకోగలమా?

**- బెట్టీ బర్టన్ ఛోట్.**




# దేవుని కంటే జ్ఞానులమా?

*Tom Childers*

# Are We Wiser Than God?

Tom L. Childers



"మరియు ఆయన ఇట్లనెను - ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. వారిలో చిన్నవాడు-తండ్రీ ఆస్తిలో నాకు వచ్చు భాగమిమ్మని తన తండ్రినడుగగా, అతడు వారికి తన ఆస్తిని పంచి పెట్టెను" (లూకా 15:11-12).

ఈ ఉపమానంలో తండ్రి దేవుని సూచించుచున్నాడు. దేవుడు మానవుని నైతిక స్వేచ్ఛను గౌరవిస్తాడు. అయితే ఎప్పుడు మంచినే చేయాలని, ఎంచుకోవా లని ఆయన మానవులకు బోధిస్తారు, నేర్పుతారు, గాని అంతిమ నిర్ణయం మానవునిదే.

అదే రీతిగా తల్లిదండ్రులు వయసు వచ్చిన తమ పిల్లల నైతిక స్వేచ్ఛను గౌరవించాలి. వారు పెరుగుచున్న సమయం లో తల్లిదండ్రులు పిల్లలకు బోధించాలి, నేర్పించాలి, మంచిమాదిరిని నెలకొల్పాలి. వారు పిల్లలను హెచ్చరించాలి. నీతిగల జీవితాన్ని జీవించునట్లు క్రమశిక్షణలో పెంచాలి. అయితే పిల్లలు పక్షులవలె రెక్కలు కట్టుకొని గూడు విడిచిపోయే సమయం కూడవచ్చును. అప్పుడు బాధ్యత అంతా వారిదే అగును.

అట్టి సమయం సులువైనదికాదు. కొంతమంది తల్లిదండ్రులు, కొందరు పిల్లలు కూడ అట్టి సమయాన్ని ఎదుర్కొనలేక, తట్టుకోలేక కాలయాపన చేస్తారు. కొందరు అట్టి నిర్ణయాన్ని గైకొనరు. వారి జీవితం

దుర్భలం చేసి కొంటారు. ఎందువలన? "పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమై యుందురు'' అని బైబిలు చెప్పుచున్నది (ఆది.కా. 2:24).

తల్లిదండ్రులు తమ పిల్లలు విషయమై ఎల్లవేళలా నిర్ణయించాలని దేవుడు ఎన్నడు కోరలేదు. తమ పిల్లలను ఎల్లవేళలా పసిబిడ్డలుగా ఎంచే తల్లిదండ్రులు గొప్ప పొరబాటు చేయుదురు. పిల్లలు పెరగడానికి తమ విషయమైన నిర్ణయాలు గైకొనడానికి అట్టి తల్లిదండ్రులు వీలుకల్పించరు. బాధ్యతనెరుగని పిల్లలు సమాజంలో బ్రదుకనెరుగరు.

నిజమే, తల్లిదండ్రులు పిల్లల కంటే జ్ఞానం గలవారు, వారికేది శ్రేష్టమో నిర్ణ యించగలవారు. అదే రీతిగా దేవుడు కూడ మనకంటే ఎంతో గొప్ప జ్ఞానవంతుడు. అయినను ఎంచుకొనే స్వేచ్ఛను ఆయన మనకిచ్చారు.

నేడు మనం ఎదుర్కొనుచున్న గొప్ప సాంఘిక నైతిక సమస్య ఏమంటే ప్రజలు తమ బాధ్యతను అంగీకరించునట్లు చేయుటయే. కొందరు పనిచేయరు, కొందరు తమ కుటుంబాలను పోషించరు, కొందరు తమ తల్లిదండ్రుల మీదనే ఆధారపడి జీవిస్తారు. కొన్ని సందర్భాల్లో పిల్లల యొక్క సోమరితనం దీనికి కారణం, గాని కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ఎదుగనియ్యరు. బాధ్యతలునేర్పరు. పెద్దవారైననుసరే వారిని పోషిస్తూయుంటారు. పిల్లలు కూడ తమ కుటుంబ పోషణార్థం, జీవనోపాధి కొరకు తల్లిదండ్రులమీదనే ఆధారపడ్తారు. యిట్టి సందార్భాల్లో నిస్పృహజెందిన తల్లిదండ్రులు, నిరాశపర్చు పిల్లలు మనకు తప్పరు.

తప్పిపోయిన కుమారుని ఉపమానంలో తండ్రి యిచ్చే వర్తమానం యిది:

1. నేను నీతండ్రిని, నిన్ను ప్రేమించుచున్నాను, అయితే ఏది మంచిదో దాన్ని ఎంచుకొనేది, చేసేది నీవే.

2. యిదిగో నీ డబ్బు. దాని బాధ్యతనీదే; దానితో నీవేమి చేయాలో, చేయకూడదో ఇకమీదట నేను బోధించను.

3. నీవు సరిగ్గా ఎంచుకోకపోతే, దానిప్రతిఫలం నీవే అనుభవిస్తావు. నీకు సహాయకరంగా నేనుంటాను. గాని నీ పందులను మేపడానికి నా డబ్బును ఇయ్యను. అయితే నీ దుష్క్రియల బాధ్యతను నీ వంగీకరించి నప్పుడు క్షమాపణ, సహాయం తప్పక లభిస్తాయి.

వయస్సు వచ్చిన పిల్లలను మనం ప్రేమిస్తే వారు ఎంపిక చేసుకొన్న వాటిని గౌరవిస్తాము. వారి ఎంపిక సరియైనదికాకపోయినా, మన గుండెను బ్రద్దలు చేసేదైనా దాన్ని గౌరవిస్తాము.

- టామ్ ఛైల్డర్స్

# ఏలీ కుమారులనుండి పాఠములు
## *(Lessons from the sons of Eli )*

***Max Patterson***

ఇశ్రాయేలీయుల15మంది న్యాయాధిపతులలో ఏలీ 14వ వాడు. 1సమూయేలు గ్రంథము2,3అధ్యాయ ములు ఏలీ కుమా రుల తత్వాన్ని మనకు బయలు పరచును. వారు 'బెలియాలు' కుమారులని అంటే పనికి మాలిన వారని చెప్పబడినది. వారు ఎందుకు పనికిమాలిన వారయ్యారో కనీసం మూడు కారణాలియ్యబడినవి. తత్ఫలిత ముగా వారి క్రియలు ఖండింప తగిన వాయెను.

**మొదటిగా, ఏలీ కుమారులు యెహోవాను ఎరుగనివారు** (1సమూ 2:12). ఆయన చిత్తము చొప్పున చేయనిశ్చయించు కొననివాడు ఆయన చిత్తము నెరుగడు దానిప్రకారము చేయడు (యోహాను 7:17). దేవుని చిత్తమును నేర్పే బాధ్యత తల్లిదండ్రులదే (సామె 22:6). ఒకడు సత్యము నెరుగని యెడల అతడు స్వతంత్రుడెట్లు కాగలడు? (యోహాను 8:32). ఏలీ కుమారులు యెహోవాను ఎరుగనివారైరి గనుక ఘోర కృత్యములు జరిగించిరి.

**రెండవదిగా, ఏలీ కుమారులు దేవుని కర్పించు బలులను నిర్లక్ష్యపెట్టిరి :** (2సమూ 2:13-17). బైబిలులో దేవుని ఆరాధనను నిర్లక్ష్యంగా చేసినవారు లేకపోలేదు. ఆదికాండము 4లో కయీను, లేవీకాండము 10వ అధ్యాయములో నాదాబు,అబీహులు ఈ జాబితాలోనివారే. దేవుని చిత్తము నెరుగక పోయినప్పుడు ప్రతివాడును తన యిష్టాను సారముగా ప్రవర్తించును (న్యాయ 17:6).

**మూడవదిగా, ఏలీ కుమారులు అవినీతిపరులు** (1సమూ 2:22). వారికి ఆశానిగ్రహం అంటేయేమిటో తెలియనట్లున్నది. వారు కామాతురత గలిగి దుష్కార్య ములు చేసారు. వారు బహుశవిగ్రహారా ధికులై యిట్టి నీచ కార్యములు చేసి యుండవ చ్చును. వారు బహుశా పదియాజ్ఞలను పూర్తిగా మరచియుండ వచ్చును. నేటి మనలోకము టెలివిజన్, చలన చిత్రములు, ఆధునిక సంగీతము, అశ్లీల సాహిత్యము మొ॥లగు వాటి వలన కలుషితం చేయబడి యున్నది. అందుకే "మోసపోకుడి, దుష్ట సాంగత్యము మంచినడవడిని చెరుపునని" పౌలు హెచ్చరించాడు (1కొరింథీ 15:33).


ఏలీ కుమారుల యొక్క అక్రమ ప్రవర్తన కొక కారణమున్నది. అదేమనగా, "తనకుమారులు తమ్మునుతాము శాపగ్రస్తు

లగా చేసికొనుచున్నారని తానెరిగి యు అతడువారిని అడ్డగించలేదు" (1సమూ 3:13). పిల్లలను పెంచే గురుతర బాధ్యత తల్లిదండ్రులదే, అంటే వారిని క్రమ శిక్షణలో యుంచాలి. వారికి కావలసి నదెల్లా చేయరాదు. కావలసినదల్లా ఇచ్చేయ నక్కర్లేదు. ప్రభువు యొక్క క్రమ శిక్షణలో పిల్లలను పెంచుటలో విఫలమైనప్పుడు (ఎఫెసీ 6:4). దేవుని కంటే మన పిల్లలనే ఎక్కువ ఘనపరచు వారమగుదుము (1సమూ 2:29).అంటే దేవుని యెడల అపనమ్మకము కలిగిన వారమవుదుము.

తల్లిదండ్రులు యిచ్చు క్రమశిక్షణ నేడు అత్యవుసరం. దుష్టత్వం జరిగించుటకు మనుష్యులు తొందరపడతారు(యిర్మి 17:9). ప్రపంచములో జరుగుచున్న అనేక దుష్కార్యములను గూర్చి వినడం, చూడడం వలన ఈదౌష్ట్యము ఇంకా ఎక్కువ గుచున్నది. అందువలన కుటుంబ క్రమ శిక్షణ అత్యవుసరం. అది దేవుని యెడలను, మన పిల్లల యెడలను మన బాధ్యత అయ్యున్నది. ద్వితీ 6:3-9; 21:18-21;సామె 19:18; 23:13-14; 29:15-16; 22:6; ఎఫెసీ 6:4ను కూడ చూడండి. కుటుంబ క్రమశిక్షణ లేకపోతే తల్లిదండ్రు లకు, పిల్లలకు, చివరకు దేశానికి నష్టమే (1సమూ 4:11,18,22 లను చూడుము).

తల్లిదండ్రులు బిడ్డలపైతగు క్రమ శిక్షణను అమలు పర్చాలి. పిల్లలు కూడ తల్లిదండ్రు లను గౌరవిస్తు వారికి లోబడాలి. తల్లి దండ్రులు పిల్లలను ప్రభువు యొక్క శిక్షలోను బోధలోను పెంచితే అదే పిల్లలు తమ తల్లిదండ్రులను ఘనపరు స్తారు.

- మేక్స్ పేటర్సన్.



# కాలము గడిచిపోవు చున్నది
# (TIME IS RUNNING OUT !)

*Dale Grissom*

మనం ఆత్మలను సంపాదించుటలో విజయం సాధించాలంటే కొన్ని సంగతులు అవుసరం.

1. నశించిన ఆత్మలను రక్షించాలనే హృదయాభిలాష మొదట మనకుండాలి. ఆయభిలాష పెరగాలంటే దాన్ని అలవరచుకోవాలి. ఆత్మలను వెదకడానికి అది మనలను నడిపించాలి. మనం దినమంతా పనిచేసుకొన్నా, ఎవరికో ఒకరికి క్రీస్తును గూర్చి చెప్పడానికి మనం ఆసక్తి కలిగి యుండాలి.

2. ఆత్మలను సంపాదించేవారు జాలి గలిగియుండాలి, ప్రేమకలిగి యుండాలి. నశించిన వారి యాత్మలను రక్షించుటలో విజయానికీ, విఫలానికీ తేడా మనం ప్రజలను ఏ రీతిగా ఎదుర్కొను చున్నామో దానిపై ఆధారపడి యుంటాది. దయచాల ప్రాముఖ్యం. దయ గలిగి మాట్లాడితే ప్రజలు సాఫీగా వింటారు. ఇతరులు మనతో సంభాషించునప్పుడు ఎట్లుండాలని కోరుకొంటామో అట్లే మనము కూడా యుండాలి. వారిప్రశ్నలకు తగురీతిగ జవాబు వచ్చువరకు మనం బోధించాలి. మనం సున్నిత భావాలు గలవారితో మాట్లాడు చున్నాం గనుక సున్నితంగానే యుండాలి.

3. మనం ఆత్మవిశ్వాసము కలిగి యుండాలి. క్రీస్తును గూర్చి క్రైస్తవ్యమును గూర్చి వినడానికి ప్రజలు ఆసక్తి కలిగియున్నారని మనం నమ్మాలి. మనం ఎవరికి సువార్త బోధించుచున్నామో, వారు చివరకు బాప్తిస్మము పొంది ప్రభువులో ప్రవేశిస్తారని నమ్మాలి. వారిప్రశ్నలకు జవాబియ్యగలమని, వారు అర్థం చేసుకొని రక్షింపబడాలంటే యేమిచేయువలెనో తెలిసికొందురని నమ్మాలి. యిది జరిగినప్పుడు వారు తప్పక ప్రభువుకు లోబడ్తారు; దేవుడు ప్రతిఫలం దయ చేస్తారు.

మనకున్నా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. క్రీస్తుకు వెలుపల అనేకులు అనుదినం మరణించుచున్నారు. సువార్తవినే తరుణం అట్టివారికి కల్పించబడాలి. సహోదరులారా, సమయం ఉండగా సువార్త బోధించే తరుణం నీవు నేను కలిగియున్నాము. నశించిపోవుచున్న లోకానికి సువార్త తీసుకెళ్ళడానికి ఆయన సేవకులైన మనకు బాధ్యత అప్పగింప బడింది. కోత విస్తారముగా యున్నది గాని పనివారు కొందరే. ఆత్మలు సంపాదించు వానిగా యుండుటకు నీవు నిశ్చయించుకోవలెను. నీతోకూడా పరలోకమునకు మరికొందరు చేరుకొనునట్లు చూడవలెను. కాలం గడిచిపోతోంది. పగలున్నంతవరకు మనం పని చేయాలి!


\- డేల్ గ్రిస్సమ్

# పసిపాపకు బాప్తిస్మమిచ్చుదమా?
## (SHALL WE BAPTISE OUR BABY?)

Jimmy Jividen

శిశు బాప్తిస్మము కొందరికి చాల ఆకర్షణీయంగా యుండవచ్చును. కుటుంబ సభ్యులంతా కలసి వస్తారు, పారంపర్యాన్ని పాటిస్తారు. శిశు బాప్తిస్మములో క్రొత్త శిశువు యొక్క జననాన్ని సంబరంగా జరిపించే తరుణం అది. దాన్ని తల్లిదండ్రులెందుకు నిరాకరించాలి? ఆ సందర్భాన్ని మతపరంగా ఎందుకు జరిగించ కూడదు?

శిశు బాప్తిస్మాన్ని గూర్చి ఎన్ని ఆకర్షణ సంగతులు చెప్పబడినా, అవేమీ దేవుని నుండి కలుగలేదు. దానికి లేఖనముల యనుమతిలేదు. యూదులు తమ మగ శిశువులకెట్లు సున్నతి చేసేవారో బైబిలు చెప్పుచున్నది. అయితే శిశు బాప్తిస్మము యొక్క మాదిరిగాని, ఆజ్ఞగాని క్రొత్త నిబంధనలో ఎక్కడా లేదు. క్రైస్తవులు దాన్ని ఎన్నడు జరిగించలేదు. విశ్వాసులు బాప్తిస్మము పొందినట్లు క్రొత్త నిబంధనలో రికార్డు చేయబడింది. శిశు బాప్తిస్మమును దాని తరువాత ఎప్పుడో మానవులు ప్రవేశపెట్టారు. అదొక అసత్య సిద్ధాంతముపై ఆధారపడి సృష్టింపబడిన ఆచారము. అయితే మానవకల్పితా చారములను యేసు ఖండించారు; "మనుష్యులు కల్పించు పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించు చున్నారు" (మత్తయి 15:9).



"పసిపిల్లలు పాపముతో పుట్టుదురను" అసత్య బోధను బట్టి శిశు బాప్తిస్మము ఆరంభమైనట్లు చరిత్ర చెప్పుచున్నది. ఆదాము యొక్క పాపము మానవ జాతినంతటినీ, పసిపిల్లలను సహా కళంకితులను చేసింది. గనుక ఆదాము యొక్క ఆదిమ పాపమును తొలగించుటకు పసిపిల్లలు బాప్తిస్మము పొందాలని మానవులు ఒక అబద్ధాన్ని ప్రకటింప మొదలిడారు. పసిపిల్లలు బాప్తిస్మము పొందకపోతే వారు శిక్షింపబడుదురని తలంచారు. నేటి కాలములో ఈ సిద్ధాంతాన్ని కొందరు మార్చి చెబుతారు, మరికొందరు దాన్ని నేరుగా తిరస్కరిస్తారు.

మరికొంత ఆధునిక కారణం యేమంటే విచక్షణ పూర్వక వయసు రాకముందే శిశు బాప్తిస్మములో దేవుని కృప ఆ శిశువుకు ప్రసాదించే సంస్కారమది యని కొందరు చెబుతారు. మానవుని ప్రతిక్రియతో

సంబంధము లేకుండానే యుండు సంపూర్ణమైన దేవుని క్రియ అది అనివారు చెబుతారు. అయితే అట్టి దేదీ లేఖనాల్లో మనకు కనబడదు. క్రొత్త నిబంధన ప్రకారము బాప్తిస్మము ఒక ఆజ్ఞ. దానికి మానవుని ప్రతిక్రియ అవసరం (అపొ.కా. 2:38; 10:48; 22:16). బాప్తిస్మము విశ్వాసులకే యని నిర్ధారణయగుచున్నది (మార్కు 16:16; అపొ.కా. 16:31-33).

క్రొత్తగా జన్మించిన శిశువు నశించిన వాడు కాదని విజ్ఞత ఘోషించుచున్నది. శిశువుకు మంచి చెడుగులు తెలియవు గనుక పాపము చేయలేదు. “చిన్న పిల్లలను ఆటంక పరచక నాయొద్దకు రానియ్యుడి; పరలోక రాజ్యము ఈలాటివారిదని” యేసు చెప్పెను (మత్తయి 19:14).

శిశు బాప్తిస్మమునకు లేఖనార్థమైన అధికారంలేదు. మతపరంగా అదితప్పు.

- జిమ్మీ జివిడెన్



# The Resurrection or Consequences!

## IF CHRIST BE NOT RISEN

**Our Preaching is Vain**
Acts 17:2-3; 23:6; 4:2

**Your Faith is Also Vain**
1 Cor. 15:2; Col. 2:12; 1 Thes. 4:14

**We Are False Witnesses**
Acts 1:8, 22; 4:33; 13:30-31

**Ye Are Yet In Your Sins**
Acts 13:37-38; 1 Pet. 3:21; Rom. 8:1

**Those Asleep Are Perished**
2 Cor. 4:14; Jno. 11:25; 6:39-40

**We Are Most Miserable**
1 Thes. 4:14ff; 1 Pet. 1:3; Eccl. 3:19

1 Cor. 15:11-22




OUR OWN RESURRECTION

Rom. 6:16-18
Rom. 6:3-6

## BUT NOW IS CHRIST RISEN

**First Fruits of the Dead**
Acts 26:23; 1 Cor. 6:14; 1 Thes. 4:14

**Raised for Our Justification**
Rom. 4:24-25; 6:5; 1 Pet. 3:18-21

**Saved by His Resurrection**
Rom. 5:8-10; 6:5; 1 Pet. 3:18-21

**Declared to be Son of God**
Rom. 1:4; 14:9; Acts 13:32-33

**Begotten unto Lively Hope**
1 Pet. 1:3; 1:21; Col. 2:12

**Power to Change Our Lives**
Phil. 3:10; 2 Cor. 5:14-15; Col. 3:1-4


# ప్రమాదకర ఆలోచన

(Dangerous thinking)

*Perry Hall*

పౌలు క్రీస్తును నిరాకరించుచు, క్రైస్త వులను, సంఘాన్ని హింసించుచుండి నప్పుడు సరియే చేయుచున్నానని తలంచా డు (అపో.కా. 26:9; 1తిమో 1:13). నేడు కూడ సౌలువలె అనేకులు దేవుని వెలుగును బహిష్కరించి, తమ్మును గూర్చితావే ఆలోచించుకొంటూయున్న వారున్నారు.

మరికొందరు మేధావులమను కొనుచు క్రైస్తవుడనగా నైతికంగా మంచిగా జీవిస్తే



చాలు, మనసాక్షిని బట్టి నడుచుకొంటేచాలు, నీ కిష్టమైన సంఘములో చేరితేచాలని తలస్తారు. మానవుని ఆలోచన సరళియే అనేక సార్లు గొప్ప అభ్యతరం కావచ్చును. అందుకే "నాతలంపులు మీ తలంపులు వంటివి కావని" దేవుడు చెప్పారు.

దేవుని చిత్తాన్ని జరిగించాలంటే నిష్కాపట్యము ఒక్కటి మాత్రమే చాలదు. అనుకొన్నంత మాత్రాన దేవుడొకని అంగీకరించేయడు. క్రైస్తవ పురుషులను స్త్రీలను హింసించునప్పుడు, చంపించు నప్పుడు సౌలు మంచినే చేస్తున్నానని తలంచేడు. నేను రైటు అను కొన్నంత మాత్రాన ఒక రైటయిపోదు. మనం దేవుని వాక్యం వలన మాత్రమే నడింపించబడాలి. దేవుని తలంపులను తలంచాలి. అప్పుడు మాత్రమే ప్రమాదకరమైన ఆలోచనలనుండి బయడపడగలము!!

- పెర్రీహాల్.

# ఆకలి గొని యుండుడి
## (Stay Hungry)

*Bobby G. Dockery*

**పరిచయం:**

1. "ఇప్పుడు ఆకలిగొను చున్నమీరు ధన్యులు" అని యేసు చెప్పెను (లూకా 6:21)
నేటికాలంలో ఆకలిగొని యుండుట ధన్యకరమనడం ఆశ్చర్యంగానే యుంటాది.
నిజానికి అనేకులు ఆకలిగొని యున్నవారున్నారు.
నేటికిని, రేపటికిని కడుపునిండా తినడానకి తిండి యుంటే అదే గొప్ప ధన్యతయని అనేకులు భావిస్తారు.

2. **అయితే మన ఆకలి మనల్ని పైకెత్తవచ్చు లేదా కృంగదీయ వచ్చని యేసు బోధించారు.**
ఈలోకంలో ఏ యేసంగతుల విషయం ఆకలిగొని యున్నామో, దానిని బట్టి రాబోవు లోకంలో దేనితో నింపబడియుంటామో గ్రహించు కోవచ్చును.
కాని సంగతుల విషయమై ప్రాకులాడుట మానవాళికున్న గొప్ప సమస్య.
హవ్వ నిషేధింప బడిన ఫలము కొరకు ఆకలి గొన్నది, అది ఆమెకొక శాపమయ్యింది.
ఏశావు కలగూర వంటకము కొరకు ఆకలిగొనెను. తత్ఫలితముగా అతని జ్యేష్టత్వమును కోల్పోయెను (ఆది.కా. 25:28-34).
దావీదు వేరొకని భార్యకొరకు ఆకలిగొనెను. అయితే గొప్ప, సిగ్గుతో వేదనతో, పశ్చాత్తాపముతో జీవితం గడపవలసి వచ్చెను.
అయితే సరియైన ఆకలి కూడకలదు. మనం వేటికొరకు ఆకలిగొనాలో బైబిలు బోధించుసంగతులను గమనించుదాము:

3. **దేవుని కొరకు ఆకలిగొనాలి :**
దేవుడు మాత్రమే తీర్చగల ఆకలిని మనలో ప్రతివానిలో ఉంచెను (కీర్తన 42:1-2; 34: 8-9).
మన సృష్టికర్తతో సహవాసము కలిగి యుండే గొప్ప ఆవశ్యకత మనం కలిగి యున్నాము అనేకులు ఈ ఆకలి విషయం గజిబిజిగా యున్నారు. దాన్ని గుర్తించలేక యున్నారు.
అందువలనఅదీ,యిదీచేయ మొదలిడుదురు. ఆత్మీయాకలి తీరక యుందురు.
దేవుడు మనల్ని సృజించారు. ఆయన్ను కనుగొనే వరకు ఆయనను గూర్చిన ఆకలి తీరదు.

4. **సత్యము కొరకు ఆకలి :**
సత్యము మనలను స్వతంత్రులనుగా చేయునని యేసు చెప్పెను (యోహాను 8:32).
బయలు పరచబడిన సత్యమును గూర్చిన ఆకలి కోల్పోవుటయే నేడున్న గొప్ప ఆత్మీయ

సమస్యయై యున్నది. అందువలననే బైబిలు స్టడీ యెడల ప్రజలకు నిర్లక్ష్యం. దేవుని వాక్యాన్ని గూర్చిన ఆకలి స్వల్పమే (1పేతురు 2:2-3).
అనేకులు బైబిలు స్టడీకి గైర్హాజరవుతారు. ఎంతోవిచారం! (హెబ్రీ 10:24-25; 2తిమో 2:15).

**5. నీతికొరకు ఆకలి :**

"నీతికొరకు ఆకలి దప్పులు గలవారు ధన్యులు వారుతృప్తి పరచబడుదురని" యేసు చెప్పెను (మత్తయి 5:6).

మనుష్యుడు రొట్టె వలన మాత్రమే జీవించడు (లూకా 4:4). నీతి కొరకు పరిశుద్ధమైన ఉన్నతమైన ఆకలి తప్పక యుండాలి.

నీతియనగా నీతి కలిగి జీవించుట కూడాను. దేవునితో సరియైన సంబంధము కలిగి యుండుట (ఎఫెసీ 2:11-16).

మనం నీతి కలిగి యుండాలి, నీతిని జరిగించాలి.

**6. పరలోకం కొరకు ఆకలి :**

హెబ్రీ 11:8-16 చదువుము.

దేవుని పట్టణం కొరకు ఆకలి గొన్నవారి యొక్క ఛాయ చిత్రములు మనకు ఇక్కడ లభించును.

ఈలోకం మనదికాదు ఇక్కడ యాత్రికులమే.

విచారం యేమంటే అనేకులు ఇక్కడే నిత్యము ఉంటామనే తలంపుతో జీవించు చున్నారు.

అయితే దేవుని ప్రజలు ఈలోకంలో సంతృప్తిజెందలేరు.

దేవుడు దేనికి శిల్పియు నిర్మాణకుడై యున్నాడో, పునాదులు గల ఆ పట్టణం కొరకు వారికి ఆకలి యున్నది (2కొరింధీ 5:1-4).

**ముగింపు :**

మనం ఆత్మీయాకలి గొని యున్నంత కాలము ఆత్మీయాభివృద్ధి సాధ్యమవుతాది.

మన ఆకలిని బట్టి మన జీవితం, గమ్యం నిర్ణయించబడతాది.

మనం దేన్ని గూర్చి ఆకలి గొంటామో దాన్ని బట్టి మనం యేమిటో నిర్ణయించబడతాది.

గనుక "ఆకలిగొని యున్న మీరు ధన్యులు".

- బాబీ డోక్రీ

# అనేక సంఘములు
## ( Too Many Churches)

ఒక వూరిలో ఒక మనుష్యుడు క్రైస్తవ్యములో ఒక సంగతి అతనిని బాధ పెట్టుచున్నట్లు నాకొకసారి చెప్పాడు. "ఎందువలన లనేక సంఘంములున్నవి?'' యని అతడు నన్నడిగెను. ఈ ప్రశ్నను నీవెన్నడయినా ఆలోచించా వా? ఈ సంఘములన్నియు దేవునికి ఇష్టపూర్వకమైనవా యని నీవెన్నడయినా ఆలోచించావా? డినామినేషనులు ఎక్కడనుండి వచ్చినవి? అవన్నియును సరియైనవయితే బైబిలు కూడ సత్యమా? మనము ఈ జీవితాన్ని ఒక్కసారి మాత్రమే సాగించగలము గనుక ఈ ప్రశ్నలకు సరియైన జవాబును కనుగొని సత్యమందు మనము నిలిచి యుండవలెను.

**ఐక్యత అవసరము**

"మరియు నీవునన్నుపంపితివని లోకము నమ్మునట్లు, తండ్రీ, నాయందు నీవును నీయందు నేనును ఉన్నలాగున వారును మనయందు విశ్వాసముంచు వారందరును ఏకమైయుండవలెనని వారి కొరకును ప్రార్థించలేదు; వారి వాక్యమువలన నా యందు విశ్వాముంచు వారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించు చున్నాను" (యోహాను 17:20, 21).

క్రీస్తుకును ఆయన తండ్రికినిగల ఏకత్వమును క్రీస్తు యొక్క అనుచరులు కలిగి యుండవలెను. మనము పాలన పద్ధతిలోను, బోధలోను, ఆరాధనలోనుఏకమై యుండవ లెనని ఆయన ప్రార్థనను బట్టి మనము గ్రహించు కొనగలము. డినామినేషన్ల వలె విభజింపబడిపోవుట క్రీస్తు ప్రార్థనకు వ్యతిరేకముగా యుండుటయే.

'' సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక యేకమనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసు క్రీస్తుపేరట మిమ్మును వేడుకొను చున్నాను''(1కొరింథీ1:10). కొరింథులో సంఘము చీలికలాయెను. గాని అది దేవుని అనుమతి బడయలేదు. అందువలన వారు ఏకభావముతో మాటలాడవలెననియు వారికి బోధింపబడెను." సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము" (కీర్తన133:1).

**ఒకే ఒక్క సంఘము**


" నా సంఘమును కట్టుదును" అని యేసు చెప్పెను(మత్తయి 16:18). అపొస్తలుల కార్యములు అను పుస్తకమును లూకా వ్రాయుసరికి ఒకే ఒక్క సంఘము ఉండెను. "మరియు రక్షింపబడుచున్న ప్రతివారిని ప్రభువు ప్రతిదినము సంఘంముతో చేర్చుచుండెను"(అపొ.కా.2:47). ప్రభువు కట్టుదునని చెప్పిన సంఘమే అప్పటికి నిలిచి యుండెను. అది క్రీస్తు సంఘము. ఆదిలో ఒకేఒక్క సంఘముండెను గనుక ఒకడు చేర్చబడు నిమిత్తము మరొక సంఘ మేమియు లేదు.

– సత్య వాక్కు

# మీ వలలు వేయుడి
## (LET DOWN YOUR NETS)

Tim Nichols

లూకా సువార్త 5వ అధ్యాయములో పేతురు యొక్క గొప్ప విశ్వాస పరీక్షను గూర్చి మనం కనుగొన గలము. పేతురు అంతకు ముందు రాత్రంతయు చేపల కొరకు వలలు వేస్తు కష్టపడి పనిచేసినను యేమీ దొరకక యుండెను. గనుక బహుశ అతడు తన వలలు బాగు చేసికొనుచుండెను. యేసు వచ్చి " నీవు దోనెను లోతునకు నడిపించి చేపలు పట్టుటకు మీ వలలు వేయుడని " పేతురుతో చెప్పెను. అంతకు ముందు ఆయన పేతురు యొక్క దోనెను ఎక్కి దరినుండి కొంచెము త్రోయుమని అతనినడిగి కూర్చుండి దోనెలోనుండి జనసమూహములకు బోధించెను. ఆయన బోధించుట చాలించిన తరువాత పేతురుతో పైవిధముగా చెప్పెను. చేపలు పట్టుటకు మీవలలు వేయుడని చెప్పగానే పేతురు కొంచెము శంకించాడు. అతడు అనుభవజ్ఞుడైన జాలరి. రాత్రంతా కష్టపడెను గాని వారికేమియు దొరక లేదు. ఈసంగతి ప్రభువుకు అతడు చెప్పిన తరువాత అతడు విశ్వాసముతో ప్రభువు మాట చొప్పున వలలు వేసెను. ప్రభువు



చెప్పెనుగనుకఅతడట్లు చేసెను. "సీమోను, ఏలినవాడా, రాత్రి అంతయు వేము ప్రయాసపడితిమి గాని మాకేమియు దొరకలేదు; అయినను నీమాట చొప్పున వలలు వేతుమని " చెప్పెను.

దాని ఫలితం, అమోఘం, ఆశ్చర్యం!! వారు విస్తారమైన చేపలు పట్టిరి. అందుచేత

వారి వలలు పిగిలిపోవుచుండెను. వారు వేరొక దోనెలో యున్న తమపాలివారు వచ్చి తమకు సహాయము చేయుమని సంజ్ఞలు చేయగా వారు వచ్చి రెండు దోనెలు మును గునట్లు నింపిరి! పేతురు అది చూచి విస్మయ మొంది, యేసు మోకాళ్ల యెదుట సాగిలపడి, ప్రభువా నన్ను విడిచి పొమ్ము నేను పాపాత్ముడ నని చెప్పెను. " అందుకు యేసు భయపడకు ము, ఇప్పటినుండి నీవు మనుష్యులను పట్టు వాడవై యుందువని సీమోనుతో చెప్పెను". వారు దోనెలను దరికి చేర్చి సమస్తమును విడిచిఆయనను వెంబడించిరి.

యిది జరిగిన తరువాత పేతురు అనేకసార్లు యిటు అటు ఊగిసలాడినను, అతడా దోనెలో నేర్చుకొనిన పాఠమును పదేపదే జ్ఞప్తికి తెచ్చెకొనెను. పెంతెకొస్తు దినమున హాజరైన జన సమూహములకు పేతురు బోధించెను. దేవుడు నిజానికి పేతురుకును, మిగిలిన అపొస్తలులకును " మీ సువార్త వలలు వేయుడి"యని అక్కడ చెప్పినట్లున్నది! సువార్త కొరకు అది అనుకూల సమయం, స్థలం కాదని పేతురు జవాబియ్య వచ్చును. ఏలయనగా కొన్ని దినముల క్రితమే యేసుకు ఆస్థలంలో మరణ శిక్షవిధించబడినది. మరియు ఆయనను క్రూరముగా హింసించిన ప్రజల యెదుటే అతడు నిలబడియున్నాడు. గనుక క్రైస్తవులుగా మారడానికి అంతగా పనికి వచ్చే ప్రజలు వారు కారు! అయితే దేవుని యొక్క ఆజ్ఞను బట్టి అతడు సువార్త వలను వేసాడు, అది ఇంచుమించు మూడు వేల ఆత్మలతో నిండెను.

అపొ.కార్యములు 10వ అధ్యాయ ములో సువార్త వలను అన్యజనులకు పేతురు విసరడం మనం చూస్తాము. అతడట్లు చేయ డానికదే సమయమని దర్శనం ద్వారా అతనికి తెలియజేయబడింది. అతడావలను వేసాడు. కొర్నేలి యింటివారందరితో అది నిండిన దాయెను.

రెండువేల సంవత్సరముల క్రితము పేతురు వేసిన సువార్త వల నేటికిని దృఢముగానే యున్నది(రోమా1:16). పేతురు ముసలివాడై చివరి కాలములో యిట్లు వ్రాసాడు; " సర్వ శరీరులు గడ్డిని పోలిన వారు, వారి అంద మంతయు గడ్డి పువ్వులవలె నున్నది గడ్డి ఎండును. దాని పువ్వురాలును, అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడును నిలుచును. మీకు ప్రక టింపబడిన సువార్త యీవాక్యమే" (1పేతురు 1:24).

పురాతన సువార్త వల నీ చేతిలో యుండాలి. దాన్ని నీవు వేయాలి! ఎప్పుడు? సమయమందు అసమయమందు దాన్ని వేయాలి (2తిమో4:2). ఎక్కడ ఎవరికి? ప్రతిజనమునకు, ప్రతివంశమునకు ఆయా భాషలు మాటలాడువారికిని ప్రతి ప్రజకు వేయాలి(ప్రకట14:6).అవిశ్వాసులు అభ్యంతరం చెబుతారు. నేటి ఆధునిక లోకంలో పురా తన సువార్త పనిచేయదంటారు. సువార్తకును ఆధు నిక మానవునికి మధ్య సాంస్కృతిక అగాధము చాల యున్నదంటారు. గనుక సువార్త వలను మార్చాలంటారు. గాని ఈపురాతన సువార్త వల పరలోకంలో తయారు చేయబడింది. అది నిత్యము నిలుచును. మన ప్రభువు నీవు ఆ వలను వేయాలని తత్ఫలితాన్ని ఆయనకు వదలి వేయాలని కోరుచున్నారు. ఆయన మాట చొప్పున నీవేమి చేస్తావు?

- టిమ్ నికల్స్

# సంతోషముగా జీవించుట యెట్లు?
## *How to Live Happily*

**Bobby Dockery**



సంతోషదాయక జీవితాన్ని జీవించుట కొరకు దిగువ కొన్ని సలహాలను నేను కనుగొన్నాను;

**1. ఆత్మీయ జీవితాన్ని జీవించు :** నీ ముఖ్యావసరతలను సరియైన క్రమంలో ఉంచుకో, సంతోషాన్ని అందించలేని సంగతులను గుర్తించు, మరియు అనందమే అత్యవసరం అనే సూత్రం ఏమంత సరికాదని గమనించు.

**2. ఒక్కొక్క రోజు జీవించు** (Live one day at a time): ప్రతి దినం దేవుడనుగ్రహించు తరుణాలకు, ఆనందానికి ఆయనకు కృతజ్ఞత చెల్లించు. ప్రతి దినం శోధనలుంటాయి. గాని వాటిని జయించడానికి దేవుడు తగిన సహాయాన్నిస్తారు. తరువాత మన భయాందోళనలు సాధారణంగా నిజ రూపముదాల్చవని కూడ గుర్తించు.

**3. నీ అంతరాత్మను అధిగమించవద్దు:** మన అపరాధ భారమును తేలిక చేసు కోవాలంటే, దేవుని కృప మీద ఆధారపడి అనుదినం క్రీస్తు రక్తములో యున్న పవిత్ర పరచే శక్తిపై ఆధారపడాలి. నీ అపరాధభారమును ఆయనకు అప్పగించి, క్షమాపణనొంది సుఖముగా రాత్రి వేళ నిద్రించు.

4. నీ అంతరాత్మనుండి గత అపరాధములను, నిరాశను, వైఫల్యాలను తొలగించు, నీవు దేవుని బిడ్డవైతే ఆయన నిన్ను క్షమించాడు!

**- బాబీ డోక్రీ**

# మౌనమా? లేక విధేయతా?
## (SILENCE OR SUBJECTION?)

*Dayton Keesee*

" స్త్రీలు సంఘములో "

" స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను; వారు లోబడి యుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది." (1కొరింథీ 14:34).

దేవుని వాక్యము రక్షించుటకు శక్తిగలదిగనుక, దానిని మనం సరిగ విభజించుట అత్యవసరము(రోమా1:16; 2తిమోతి 2:15). ఒక్కోసారి కొన్ని లేఖనభాగాలు అర్థం చేసికొనుటలో మనకు కొంత శ్రమ కల్పించునట్లు కనబడ్తాయి. అలంకార భాష, అపొస్తలుల ఉదాహరణ, కారణాధారములనుండి ఊహించుట మొదలగు వాటి వలన కొన్ని సందర్భాలలో ఆందోళన వ్యక్తమగుచున్నది. 1కొరింథీ 14:34 సంఘములో స్త్రీల యొక్క స్థానమును గూర్చి చెప్పుచున్నందున దీన్ని గూర్చి చాలచోట్ల ఆందోళనయున్నది.

" స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను; వారు లోబడి యుండవలసినదే గాని మాటలాడుటకు వారికి సెలవు లేదు". స్త్రీలు సంఘములో మౌనముగా యుండాలి అనే మాట కే మనం ప్రాధాన్యత యిస్తే, చాల సమస్యలుద్భవిస్తాయి, మరియు క్రీస్తునందున్న స్త్రీలకు అపచారము జరుగును, ఉదాహరణకు వారు ఆరాధనలో పాటలు పాడలేరు, ఏలయనగా సంఘములో స్త్రీలు మౌనముగా యుండాలి!

**లేఖనమేమి చెప్పుచున్నది?**

పై లేఖన భాగములో **లేదు,గాని** అను రెండు మాటలను గమనించాలి. ఉదాహరణకు, "నేను యింటికి వెళ్ళుట లేదు గాని కళ్లాసుకు వెళ్ళుచున్నాను, అని చెబితే, నేనసలే యింటికి వెళ్ళనని మీరనుకొనరు గదా?" క్షయమైన ఆహారము కొరకు కష్టప డకు" యని యేసు చెప్పెను (యోహా 6:67). దీన్ని బట్టిమనం ఆహారం కొరకు పనిచేయరాదని యేసు చెప్పెనా? ఆయన వర్తమానం అదికాదు (1తిమో 5:8). ఈరకమైన లేఖనభాగాలను మత్తయి 6:19; రోమా12:2; 1కొరింథీ 1:17; 1పేతురు3:3లో కూడ మీరుచూడగలరు.

దీనినిబట్టి 1కొరింథీ 14:34లో ప్రాధాన్యత మౌనమునకు కాదుగాని, లోబడి యుండుటకు ఇయ్యబడింది. సహజముగా స్త్రీలుపురుషులకు లోబడి యుండాల్సినదే (1కొరింథీ 11:3). భార్యవలె యింటిలోను (ఎఫెస్సీ 5:22), సంఘములోను (1కొరింథీ 14:34) కూడ ఆమె

పురుషునికి లోబడి యుండాలి. ఇప్పుడు కొన్ని ప్రశ్నలు.

1. ఆరాధనలో స్త్రీలు పాటలు పాడినను లోబడియుండగలరా? అవును.

2. పురుషులున్న బైబిలు క్లాసులో స్త్రీలు ప్రశ్నలు వేసినను లోబడియుండగలరా? అవును

3. స్త్రీలు క్లాసులో ప్రశ్నలకు జవాబీ యవచ్చా? అవును. అపొ.కా. 18:24-26 చూడండి.

4. పురుషులున్న చోట ఆమె బాప్తిస్మము పొందక ముందు తన విశ్వాసమును ఒప్పు కొనవచ్చునా? అవును

పైన చెప్పబడిన సందర్భాలలో అన్నింటికి 'అవును' అని జవాబిచ్చాం. ఏలయనగాఆమె ఆసందర్భాలలో మాట్లాడినను లోబడినదై యుండును.

అయితే ఒక స్త్రీ పురుష లున్న చోట ప్రభురాత్రి భోజన మును జరిపించ వచ్చునా? బైబిలు క్లాసు నడిపించ వచ్చునా? లేదాపాటలు నడిపించ వచ్చు నా? లేదా వాక్యోపదేశముచేయ వచ్చునా? (2తిమో 4:2-5; తీతు1:5చూడుము). వీటన్నిటికి కూడదు అని జవాబీయాలి, పై కార్యము లలో దేనిని స్త్రీ చేసినా ఆమె అధికారము చెలాయించు స్థానములో యుండును. పురుషునిపై ఆమె అధికారము చెలాయించ కూడదు, ఏలయనగా; 'ఆమె లోబడియుండ వలసినదే... ఈలాగు ధర్మ శాస్త్రమును చెప్పుచున్నది; స్త్రీలు లోబడి యుండాలి అనే దానికి పౌలు ఇక్కడ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చియున్నాడు. లోబడి యున్న ప్పుడు మాట్లాడుటకు వారికి స్వాతంత్ర్య మున్నది. గాని లోబడియుండేషరతును మీరినప్పుడు వారు మౌనముగా యుండాలి. లోబడియుండే ఈగీతను స్త్రీలు గుర్తించి గీతను దాటకుండాయుండాలి. మరియు ఆ హద్దులలోనే మాట్లాడుటకు వారికి గల స్వాతంత్ర్యమును కూడ పురుషులు గుర్తించా లి. సామర్థ్యముగల సహోదరీలు ఆయన పరిచర్యలో పాలుపుచ్చుకొనలేక పోవడం విచారం. మరియు క్రీస్తుయొక్క నిబంధన కాలం చేసేసిందని తలంచి లేఖనములు ఉపదేశించునట్లు లోబడక యుండు స్త్రీలను గూర్చి కూడ చాల విచారం.

దేవుని వాక్యాన్ని చదువునప్పుడు **'లేదు' 'కాని'** అను ఈరెండు మాటలను జ్ఞాపకముంచుకొనుము. దేవుని వాక్యాన్ని సరిగ్గా అర్థం చేసికొనడానికి అది నీకు సహాయం చేయగలదు.

**- డేటన్ కీసీ**

# నీవు ఏ శాఖకు చెందిన వాడవు ?
## (To Which Mission Do you Belong?)

*Gordon Hogan*

(మత్తయి 15:13)

(పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతి మొక్క పెల్లగింపబడును)

1960లో నా కుటుంబం మరియు నా సహ దైవసేకుని కుటుంబం కలిసి జర్మనీ నుండి పాకిస్థాన్ వైపు ప్రయాణిస్తుండగా మాకు ఒక ఆసక్తికరమైన అనుభవం ఎదురైనది. లెబానోను సరిహద్దు వద్ద మా పాస్‌పోర్టులను వారు యధావిధిగా పరిశీలుస్తుండగా "మీరు ఏ పని చేస్తారు" అని మమ్మల్ని ప్రశ్నించారు. దానికి సమాధానంగా "మేము దేవుని వాక్యోపదేశకులం" అని చెప్పగానే వారు "మీరు ఏ శాఖకు చెందిన వారు? కేథలిక్ క్రైస్తవులా లేక ప్రొటెస్టియంట్ క్రైస్తవులా" అని అడిగారు. ఇలాంటి ప్రశ్న మా 32 ఏళ్ళ ఆసియా పరిచర్యలో ఎన్నోసార్లు మళ్ళీ మళ్ళీ వినవలసి వచ్చినది. అసలు దీనికి కారణాలు ఏమిటో గమనిద్దాం.

అసలు ఇలాంటి ధోరణి ఎక్కడ నుంచి ఉద్భవించింది? దేవుని వాక్యము నుంచి మాత్రం పుట్టినవి కావు. అపోస్తలుడైన పౌలు క్రైస్తవులైన ఎఫెసియులకు వ్రాస్తూ "శరీర మొక్కటే ఆత్మయు ఒక్కటే ఆ ప్రకారమే మి పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి" అనిచెప్పెను(ఎఫెసీ 4:4). మరియు ఆయన సంఘ పెద్దల యొద్ద సెలవు తీసుకుంటూ చేసిన ప్రసంగంలో (అపొ.కా. 20:28-29) "దేవుడు తన స్వరక్త మిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులునుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీ మట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును, వారు మందను కనికరింపరు" అనిపలికెను. ఈ హెచ్చరిక క్రీ॥శ॥ 300లో నెరవేరినది. కారణం మానవులు దేవుని వాక్యం నుండి వైదొలగి తమ సొంత ఆచారాలను అవలంబించి ఈ హెచ్చరిక నిజమవుటకు కారణమయ్యారు.

16వ శతాబ్దంలో కొంతమంది మత పెద్దలు రోమన్ కేథలిక్ విధానంలోని క్రూరత్వాన్ని భరించలేక తిరుగుబాటు చేసి ప్రొటెస్టాంట్లుగా ఉద్భవించారు.

సాధారణంగా ఇప్పుడు క్రైస్తవులు అనంగానే మీరు కేథలిక్కా లేక ప్రొటస్టాంట్లు అని అడగటం సాధారణ మయిపోయింది. కాని బైబిలు మాత్రం ఎప్పుడు ఇటువంటి విధానాల బట్టి మాట్లాడలేదు. కేవలం మానవులు ఈ రకమైన శాఖలు లేక విధానాలు మొలకెత్తుటకు కారకులైనారు.

కానీ ప్రియ సహోదరి, సహోదరులారా మనం జాగ్రత్తగా గమనించినట్లైతే ఈ విధా నాలను దేవుడు విత్తాడా లేక మాన వుడా? అనే విషయాన్ని ఆలోచించ గలుగుతాం.

ఎన్నో మతశాఖలు - ఆదాము నుంచి మనకు పాపము వారసత్త్వముగా సంక్రమించి నదని, కనుక బాప్తిస్మము తీసుకోవాలని బోధలు చేస్తూఉంటారు. అయితే దేవుని యొక్కబోధ ఇదా? అలాగైతేమనము బైబిలులో ఈవాక్యం చదివిఉండాలి కానివెదికిన ఇటు వంటి ఏఅంశం మనకు కన్పించదు. కనుక ఇది ఖండింపదగినది. పాపము వారసత్వము వలన కాదని బైబిలు ఖచ్చితముగా చెబుతోంది (యెహెజ్కేలు 18:20). క్రొత్త నిబంధన ఏమి చెబుతుందంటే ఒకడు సువార్తను విని నమ్మి బాప్తిస్మము పొందవ లెనని చెబుతుంది (మార్కు 16:15, 16).

రక్షణ నిమిత్తము బాప్తిస్మము అవసరము లేదని చాల మంది చెబుతారు. అయితే దేవుని కుమారుడు రక్షణ నిమిత్తము బాప్తిస్మము అవశ్యమని చెబుతారు. ఇది మనకు మార్కు 16:15, 16, అపొ.కా. 2:38లో కన్పిస్తుంది. అపొస్తలుడైన పౌలు 1 పేతురు 3:21లో "బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించు చున్నదని" చెబుతాడు.

మీరు ప్రభురాత్రి భోజనంలో ప్రతి ఆదివారం పాల్గొంటారా? లేక ఏదో నెలకు ఒకసారి రెండుసార్లు లేక సంవత్సరంలో ఒకటి రెండు సార్లు పాలుపొందుతారా?

కానీ బైబిలు మనకు స్పష్టంగా ఏమి చెబుతుందంటే ప్రతి ఆదివారం అనగా వారంలో మొదటి రోజున తప్పకుండా ఆయన జ్ఞాపకార్థం దీనిని అచరించ వలసినదిగా తెలుస్తోంది (అపొ.కా. 20:7).

ముగింపు : నీవు మరి ఏ శాఖకు చెందుతావు? నేను ఏ శాఖకు చెందను. కాని "నేను రక్షణలోనికి నడిపించే ప్రభువైన "క్రీస్తు సంఘమునకు " చెందిన వాడిని.


- గోర్డన్ హోగన్

"సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు మీలో కక్షలులేక ఏకమనస్సుతోను ఏక తాత్పర్యముతోను మీరు సన్నద్ధులై యుండవలెననియు మన ప్రభువైన యేసు పేరట మిమ్మును వేడుకొ నుచు న్నాను. నాసహోదరులారా మీలో కలహములు కలవనిమిమ్మును గూర్చి క్లోయె ఇంటివారివలన నాకు తెలియవచ్చెను. మీలో ఒకడు నేను పౌలువాడను ఒక నేను అపొల్లో వాడను మరియొకడు నేను కేఫావాడను ఇంకొకడు నేను క్రీస్తువా డనని చెప్పుకొనుచున్నారని నాతాత్ప ర్యము.క్రీస్తు విభజింపబడి యున్నాడా? పౌలు నామ మున మీరు బాప్తిస్మము పొందితిరా?" ( 1కొరింథీ 1:10-13).

# క్రీస్తు సంఘమనగా నేమి?

## (What is the Church of Christ?)

"మనుష్యకుమారుడెవడని జనులు చెప్పుకొనుచున్నారని" (మత్త 16:13) యేసు తన శిష్యులను ప్రశ్నించినప్పుడు, పేతురు " నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను''. అందుకు యేసు పేతురును దీవించి " ఈ బండ మీద (అతడు గుర్తించిన దేవుని కుమారుడైన క్రీస్తు అను బండ మీద) నా సంఘమును కట్టుదును" అని చెప్పెను (మత్తయి 16:18).



క్రొత్త నిబంధన పరిశీలిస్తే క్రీస్తే సంఘమును స్థాపించెనని సత్యాన్వేషులు గ్రహించగలరు. అపొ॥కా॥ 2వ అధ్యాయములో మూడు వేల మంది బాప్తిస్మము పొంది సంఘముగా చేర్చబడినట్లు వ్రాయబడింది. (అపొ॥ కా॥ 2:47).

క్రీస్తు సంఘము ఆయన చేత స్థాపించబడి, ఆయనే శిరస్సుగా, రక్షకునిగా కలిగిన సంఘము. క్రొత్త నిబంధన ఆరంభ దినాల్లోనే అనేక ప్రాంతాలలో, అనేక నగరాల్లో క్రీస్తు సంఘము స్థాపించబడింది. అపొస్తలులు, ఆదిమ క్రైస్తవులు ఏప్రాంతానికి వెళ్ళినను అక్కడప్రజలు వాక్యమును విశ్వసించి, విధేయులయ్యారో అక్కడ సంఘము ఏర్పడింది (అపొ॥కా॥ 4:21 ప్రక 1:11). స్థానిక సంఘములు వేరు వేరుగా ఆయా ప్రాంతాలలో ఉన్నప్పటికిని అన్నియు క్రీస్తు శరీరమై యున్నవి. ఆ కాలంలో దైవావేశము కలిగిన అపొస్తలులు, ప్రవక్తలు బోధించిరి. మరియు వారి కొరకు అపొస్తలులు వ్రాసిన పత్రికలు, గ్రంథములు వంపబడగా ఆ లేఖన భాగములను బట్టి అవినడిపింపబడెను. ఈ పత్రికలన్నియు ఒక చోటికి చేర్చి క్రొత్త నిబంధన గ్రంథముగ మనము నేడు చదువుచున్నాము. భూమి మీద సంఘమునకు నేడు అధికార యుక్తమైన దేవుని వాక్యము ఇదే.

మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తి గల దేవునికి క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక. ఆమెన్ ( ఎఫెసీ 3:20,21).

# మనుష్యులు ఎక్కువ లోబడే ఆజ్ఞ
## (The Most Obeyed Commandment)

*Bob Plunket*

లూకా 9:21లో మనుష్యులు ఎక్కువ లోబడే ఆజ్ఞ మనకు కన్పించును. అక్కడ పేతురు యేసే క్రీస్తని ఒప్పుకొనగా, "ఆయన ఇది ఎవరితోను చెప్పవద్దని వారికి ఖండితముగా ఆజ్ఞాపించెను". ఇక్కడ యేసు తానెవరో ఎవరితోను ఎందుకు చెప్పవద్దన్నారు? పేతురు చేసిన గొప్ప ఒప్పుకోలు అనంతనం యేసు ఎందు నిమిత్తము తన శిష్యులను అలాగు కోరారు? పేతురును, మిగతా శిష్యులును యేసు ఎవరో అప్పటికింకా పూర్తిగా ఎరుగనందున ఆయన అట్లు ఆజ్ఞాపించారని కొందరనుకొంటారు. మత్తయి 16:22లో దీని తాలూకు కొంత రుజువున్నది. క్రీస్తు సిలువ మరణాన్ని అపార్థము చేసికొన్నందున పేతురు అక్కడ గద్దించబడతాడు. క్రీస్తు వారు అన్ని విషయాలను సమయానికి జరిపించుచువచ్చారు. అప్పటికి ఆయన సమయం ఇంకా పూర్తిగా రాలేదు.

సంఘములో నేడు ఆందోళన కరమైన నిశ్శబ్ధం వున్నది. అనేకులు ఆరాధన స్థలాన్నుంచి బయల్వెడలిన తరువాత క్రీస్తును గూర్చి అసలు నోరు విప్పరు. ఆరాధనలో వారు పొందిన అనుభూతి తమదైనందిన జీవితాలలో కన్పరచరు. యితరులతో దాన్ని పంచుకోరు. దేవుని గూర్చి క్రీస్తును గూర్చి తమ ఇరుగు పొరుగు వారితో గాని, బిడ్డలతో గాని, లేదా యితరులతో గాని ఎన్నడు సంభాషించరు. "ఎవనితోను చెప్పవద్దు" అన్న ఆజ్ఞకు మనుష్యులు ఈనాడు ఎందుకు లోబడుదురంటే దాని వలన వారు ఎవరితోను వాదించ నక్కర్లేదు. ప్రశ్నలకు జవాబీయ నక్కర్లేదు, ఎవరితోను వాదించ నక్కర్లేదు, విభేదించనక్కర్లేదు. అనేకులు క్రీస్తును బట్టి తమ స్నేహాన్ని భగ్నం చేసుకోవాలనుకొనరు.

అయితే ఈ యాజ్ఞ అపొస్తలులకు తాత్కాలమునకే ఇయ్యబడినదని మనం గమనించాలి. అది కొంత కాలము మట్టుకే. మనం ఇప్పుడు క్రీస్తును గూర్చి చెప్పాలి. క్రీస్తును పంచుకోవాలి, ఆయన సువార్తను లోకమంతటా చాటించాలి. ఆదిమ సంఘము గొప్ప బోధకులు వలన మాత్రమే గాక సామాన్య సభ్యులు క్రీస్తును గూర్చి తమ పొరుగువారికి చెప్పుట వలన గొప్పగా అభివృద్ధి చెందెను. వారు నిశ్శబ్ధంగా యుండలేకపోయిరి. వారు మేము కన్న వాటిని విన్నవాటిని చెప్పక యుండలేమనిరి(అపొ.కా. 4:20). అలాగే మనము కూడా!

- బాబ్ ప్లంకెట్

# ఒనేసిఫోరును ఎరుగుదువా?

## (Do you Know Onesiphorus?)

*Leon Barnes*

ఒనేసిఫోరు అనునదొక వింతపేరు! నేను ఎన్నడు వినలేని పేర్లు గలవారిని కొంత మందిని కలిసాను. గాని యిది అందులో ఒకటి కాదు. అయితే నీవతనిని గూర్చి తెలిసికోవాలి. 2తిమోతి 1:16-18 లో పౌలు తిమోతికి అతని గూర్చి వ్రాసాడ; "ప్రభువు ఒనేసిఫోరు ఇంటివారియందు కనికరము చూపునుగాక. అతడు రోమాకు వచ్చినప్పుడు నా సంకెళ్లను గూర్చి సిగ్గుపడక శ్రద్ధగా



నన్నువెదకి కనుగొని అనేక పర్యాయములు ఆదరించెను. మరియు అతడు ఎఫెసులో ఎంతగా ఉపచారము చేసెనో అది నీవు

బాగుగా ఎరుగుదువు. ఆ దినమందు అతడు ప్రభువు వలన నికరము పొందునట్లు ప్రభువు అనుగ్రహించును గాక".

మొదటి శతాబ్ధపు క్రైస్తవులను గూర్చి తెలిసికొనగోరినచో ఒనేసిఫోరును గూర్చి వ్రాయబడిన దంతా ఇంతే! గాని ఎంతగొప్ప మాదిరియో! అతన్ని గూర్చి చెప్పబడినవి అనుకరించదగినవి.

యితరులు అటుయిటు పోవుచుండగా అతడు దైవజనుడైన పౌలు చెంత నిలిచాడు. దానినతడు ఎట్లు చేసాడో నాకు తెలీదు. చెర సాలలో అతడు పౌలు కొరకు ఉతికిన దుస్తులు, భోజనం తెస్తూ యుండేవాడని పిస్తాది. అదే సందర్భంలో వారిద్దరు కూర్చొని సరదాగా ముచ్చట్లాడు కొను చున్నట్లు కూడా ఊహించుకోగలం.

పౌలుకు వేయబడిన సంకెళ్లను ఒనేసిఫోరు లెక్కచేసినట్లు కనబడదు. కొందరైతే వాటిని గూర్చి సిగ్గుపడ్డారు. "నేను సంకెళ్ళను చూడలేను" అని అంటూ కొంద రు సహోదరులు వెనుదిరిగారు. గాని ఒనేసిఫోరు వచ్చేవాడు. యితరులు దూరము నుండి ప్రార్థించడానికి ఎంచుకొంటే అతడు ప్రేమ, దయకనబరిచాడు.

నేటి సంఘములో ఒనేసిఫోరు లాంటి వారనేకులున్నారు. లోకం వారినెరుగదు, గుర్తించదు. గాని యితరులు తప్పించుకొంటూ వుంటే,వారుపరిచర్య చేస్తూనే వుంటారు. తీర్పు దినమందు ప్రభువు వారి యెడల తప్పక కనికరము చూపును. అట్టి వారిలో నీ వొకడవా?

\- లియోన్ బార్న్స్

## Your Name

You had it from your father,
'T was the best he had to give,
And right gladly he bestowed it.
It's yours the while you live.

You may lose the watch he gave you
And another you may claim,
But remember, when you're tempted,
To be careful of his name.

It was fair the day you got it,
And a worthy name to bear,
When he took it from his father
There was no dishonor there.

Through the years he proudly wore it,
To his father he was true.
And that name was clean and spotless
When he passed it on to you.

Oh, there's much that he has given
That he values not at all;
He has watched you break your playthings
In the days when you were small.

You have lost the knife he gave you
And you've scattered many a game,
But you'll never hurt your father
If you're careful of his name.

It is yours to wear forever,
Yours to wear the while you live.
Yours, perhaps, some distant morning,
Another boy to give.

And you'll smile as did your father
With a smile that all can share,
If a clean name and a good name
You are giving him to wear.

– Copied

# దేవుని బిడ్డ పతన మవగలడా?

## (Can a Child of God be Lost ?)

*David Tarbet*

పౌలు గలతీయులకు పత్రిక వ్రాయు సరికి వారి పరిస్థితిని బట్టి యెటు తోచక యుండెను (గలతీ 4:20). ఒక ప్రక్కను వారు సువార్తను వినిరి, ఆత్మను పొందిరి (గలతీ 3:3). మరొక ప్రక్కను వారి ఆత్మలను ప్రమాదములోనికి నడిపించు చుండిరి. దిగువ సంగతులను గమనించుము :

1. క్రీస్తులో నున్న కొందరు సహోదరులు "కపట సహోదరులు" (గలతీ 2:4).

2. కొందరు విశ్వాసులు తమ రక్షణ కొరకు ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలపై ఆధారపడు చుండిరి. అయితే "ధర్మశాస్త్రము విధించిన క్రియలకు సంబంధులందరు శాపమునకు లోనై యున్నారు" (గలతీ 3:10).

3. వారి విషయమై పౌలు పడిన శ్రమ వ్యర్థమై పోవునేమో యని పౌలు భయపడెను (గలతీ 4:11).

4. నిజానికి క్రీస్తు వారి హృదయాల్లో లేరు. అందువలన వారికే శ్రమలు (గలతీ 4:19).

5. వారు కృపలో నుండి తొలగిపోయారు (గలతీ 5:4).

6. వినుగక, అలయక యున్న విశ్వాసులు తగిన కాలమందు పంటకోతురు అను నిర్ధారణ ఇయ్యబడెను (గలతీ 6:8-9).

ఈ క్రైస్తవులను గూర్చి అపొస్తలుడు ఆందోళన జెంది యుంటే, నీ ఆత్మను గూర్చి నీవు ఆందోళన జెందనక్కర్లేదా? నమ్మకముగా యుండుట అత్యవుసరము. మరణ పర్యంతము నమ్మకముగా యున్న వానికే నిత్యజీవ కిరీటము వాగ్దానం చేయబడింది (ప్రక 2:10). ఒకసారి రక్షింపబడితే, ఎప్పటికే రక్షింపబడినట్లే అను బోధ బైబిలులో లేదు.

**- డేవిడ్ టార్బెట్.**

"ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించు నంతమట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించు చున్నది. మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్ప గించవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా ఉన్నది".

(హెబ్రీ 4:12,13)

# బైబిలు అద్భుతములు
## (Bible Miracles)

*A.A. Meeks, Sr.*

అద్భుతములు అనగా యేమిటి? ఆదికాండము మొదటి అధ్యాయములో "ఆది యందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అని కనబడతాది (ఆది.కా. 1:1). దేవుడు సృష్టిని జరిగించినప్పుడు దానిని నియంత్రించుటకు గాను చట్టములను లేక సూత్రముల నేర్పరచెను. ప్రతి జీవి తమ తమ జాతి ప్రకారము ఫలము నిచ్చుట, అభివృద్ధి జెందుట (ఆది.కా. 1:11, 12, 21, 24, 25), సూర్యుడు పగటి నేలుట, చంద్రుడు రాత్రినేలుట (ఆది.కా. 1:16). మొదలగునవి అట్టి సూత్రములలో కొన్ని. ఈ సూత్రములు, ఇట్టి అనేక సూత్రముల వలన దేవుని సృష్టి అంతయు పరిపూర్ణ క్రమములో నడుచునట్లు దేవుడు వాటి నిచ్చెను. వీటినే మనం "పకృతి సూత్ర ములు" (The Laws of Nature) అంటాము.

దేవుడు ఆదిలో యిచ్చిన ప్రకృతి చట్టము లు నేటికింకను అమలులోనే యున్నాయి. పగటిని సూర్యుడును, రాత్రిని చంద్రుడును ఏలును. ఇంకా అనేక ప్రకృతి సూత్రములు దేవుడు ఆదిలో యిచ్చినట్లే నేటికిని పనిచే యు చున్నవి. వాటిలో ఎవ్విధమైన మార్పు లేదు.


అయితే కొన్ని సందర్భాలలో ఆయా కాలములో పలుకారణముల వలన దేవుడు తన ప్రకృతి చట్టమును ప్రక్కన బెట్టి కొన్ని సంఘటనలు జరిగించారు. ఈ సంఘటనలు ప్రకృతి చట్టమునకు అనుగుణంగా యుండేవికావు. అట్టిది ఏదైనా జరిగినప్పుడు దాన్ని "అద్భుతం" అని కరక్టుగానే మనం వర్ణిస్తాము. గనుక అద్భుతం అంటే, ప్రకృతి చట్టమునకు విరుద్ధముగా, అతీతంగా జరిగిన ఏదైనా ఒక సంఘటన. మరల, ఏదైనా ఒక అసాధారణ సంగతి, ఎప్పుడో ఒకసారి జరిగే సంగతి, లైదా తరచు జరగని సంగతి ఏమైన వుంటే అది అద్భుతం కాదు. భూకంపములు, తుఫానులు, సూర్య చంద్ర గ్రహణములు మొదలగునవి తరచు జరుగక పోయినా అవి అద్భుతములు కావు.

పాత క్రొత్త నిబంధనలలో జరిగిన అనేక అద్భుతములు వివరణ మన కున్నది. గొర్రెలు మేపు వాని చేతి కర్ర పాము ఆయెను. ఆ పాము మరల చేతి కర్రవలె మారెను (నిర్గమ 4:2-4). ఎర్ర సముద్రము రెండు పాయలుగా చీలి మధ్యను ఆరిన నేల ఏర్పడెను. దాని గుండా జన సమూహములు ఆవలికి తరలిపో గల్గిరి (నిర్గ 14:21). ఒకని గొడ్డలి నీటి మీద తేలెను (2 రాజులు 6:5-6). కుష్ట రోగి ఒకడు యొర్దాను నదిలో ఏడు మారులు మునుగగా శుద్ధుడాయెను (2 రాజులు 5).

ఒక విధవరాలి తొట్టిలో పిండి, బుడ్డిలో యున్న నూనె వాడుచున్న కొలది తరిగిపోలేదు (1 రాజులు 17:9-16). యివి కొన్ని ఉదాహరణలు. ప్రకృతి చట్టములకు అతీ తంగా భిన్నముగా వాటిని దేవుడు జరిగించా డు గనుక అవి అద్భుతములు.

యేసు ప్రభువు భూమి మీద యుండగా అనేక అద్భుత కార్యములు చేసారు. గలిలయ సముద్రముపై ఆయన తుపానును అణచారు (మత్త 8:23-27). అయిదు రొట్టెలు రెండు చిన్న చేపలతో ఆయన అయిదు వేలమందికి ఆహారము పెట్టారు (యోహాను 6:1-13). పుట్టు గ్రుడ్డి వానికి ఆయన చూపునిచ్చారు (యోహాను 9). ప్రజలకున్న అనేక రకములైన రోగములను ఆయన బాగుచేసారు (మత్త 8:16). మూడు సందర్భాలలో చనిపోయిన వారిని ఆయన బ్రదికించారు (మత్త 9:18-26; లూకా 7:11-15; యోహాను 11). యివి సహజ సిద్ధమైన సంఘటనలు కావు. ప్రకృతిని చేసిన దేవుడు, ప్రకృతి సూత్రములను ఒక్కోసారి ప్రక్కన బెట్టి, ప్రకృతికి భిన్నమైనవి జరిగేలాగున చేసారు. యివి అద్భుతములు.

దేవుడు కొన్ని సందర్భాలలో తన ప్రకృతి చట్టమును ప్రక్కన బెట్టి అద్భుత కార్యములు ఎందుకు జరిగించారు? తాను చేసిన అద్భుతములను యేసు ఎందుకు చేసారు?



అపొస్తలులు కూడ ఎందువలన అద్భుతములు చేయగలిగారు? ఈ అద్భుతములు ప్రయోజనమును గూర్చి బైబిలు యేమి చెప్పుచున్నదో చూద్దాం.


**అద్భుతముల ప్రయోజనం :**

బైబిలులో మనం చదివే అద్భుతములలో భౌతిక సంబంధమైన ఆశీర్వాదములు కలవనుటలో సందేహములేదు. నయమాను యొక్క కుష్టరోగం పోయింది. సారెపతు విధవరాలి యొక్క ఆహార సమస్య తీరింది, గ్రుడ్డి వానికి చూపు లభించింది; మరియ మార్తలకు తమ సహోదరుడు సజీవుడై లభించాడు. అనేకులు తమ రోగముల నుండి విముక్తి పొందారు, యేసు శిష్యులు తుఫాను

నుండి బయటపడ్డారు. అయితే యిట్టి భౌతిక ఆశీర్వాదములు కొరకే అద్భుతములు జరిగించ బడెనా? చూద్దాం.

యెహాను 20:30-31లో ఇట్లు చెప్పబడినది : "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంధమందు

చెప్పెను" (యోహాను 3:2). యేసు యొక్క మిత్రుడును మరియు మార్తల యొక్క సోదరుడగు లాజరు రోగియై యున్నాడనే వర్తమానము యేసు వినినప్పుడు తానున్న చోటనే యింక రెండు దినములు నిలచెను (యెహాను 11:6). లాజరు



వ్రాయబడి యుండ లేదుగాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీారు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందు నట్లును ఇవి వ్రాయబడెను".

యూదుల అధికారియైన నికొదేమను పరిసయ్యుడు యేసు నొద్దకు వచ్చి, "బోధకుడా నీవు దేవుని యొద్ద నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుము; దేవుడతనికి తోడై యుంటేనే గాని నీవు చేయుచున్న సూచక క్రియలను ఎవడును చేయలేడని

చనిపోయినప్పుడు యేసు తన శిష్యులతో, "మీారు నమ్మునట్లు నేనక్కడ ఉండలేదని మీా నిమిత్తము సంతోషించు చున్నాను" అని చెప్పెను (యోహాను 11:15). చివరకు యేసు చనిపోయిన లాజరు యొద్దకు వెళ్లు సరికిని అప్పటికే అతని శవము నాలుగు దినములు సమాధిలో యుండెను. గాని యేసు అతనిని సజీవునిగా లేపెను. "కాబట్టి ఆయన చేసిన కార్యములు చూచిన యూదులలో అనేకులు

ఆయన యందు విశ్వాసముంచిరి" యని చెప్పబడింది (యోహాను 11:45).

అపో.కా. 2:22లో యెరూషలేములో గుమిగూడిన జనసమూహముతో పేతురు ఇట్లు చెప్పెను : "ఇశ్రాయేలు వారలారా, యీ మాటలు వినుడి, దేవుడు నజరేయుడగు యేసను చేత అద్భుతములను మహత్కార్యములను సూచక క్రియలను మీ మధ్య చేయించి...... మీకు కనబరచెను; ఇది మీరే యెరుగుదురు".

యేసు చెప్పిన సూచక క్రియల యొక్క ముఖ్యఉద్దేశము ఆయన దేవుని కుమారుడని ప్రజలు నమ్మునట్లు అవి చేయబడెను. ఆయన తన్నుగూర్చి చెప్పుకొనుచున్నట్లు నిజముగా ఆయన దేవుని కుమారుడే యని ఆయన చేసిన అద్భుతములు రుజువు పరచెనని యోహాను తెలియ జేయు చున్నాడు. అద్భుతములు వాటి ప్రయోజనమును సంపూర్తి చేసెను. వాటి వలన ప్రజలు విశ్వసించగలిగిరి.

యేసు యొక్క అపొస్తలులు కూడ అద్భుతములు చేయగల్గిరి (అపో.కా. 3:1-11; 9:36-42; 14:8-10). అపోస్తలులు దేవుని వలన ఆమోదింపబడిన వారని, పంపబడిన వారని, వారి వర్తమానము నిజముగా దేవుని వర్తమానమే యని ప్రజలు విశ్వసించునట్లు అపొస్తలులు ద్వారా అద్భుతములు జరిగించబడెను.

మార్కు 16:15-18లో యేసు, తన శిష్యులు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించాలని ఆజ్ఞాపించెను. వారు దయ్యములను వెళ్లగొట్టుదురని, క్రొత్త భాషలు మాటలాడుదురని, రోగులను స్వస్థపరచు దురని మొదలగు సూచక క్రియలు వారి వలన జరుగునని యేసు వారికి చెప్పెను. 20వ వచనములో, "వారు బయలు దేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యము స్థిరపరచు చుండెను, ఆమేన్" అని వ్రాయబడి యున్నది. హెబ్రీ 2:3-4లో," ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియల చేతను, మహత్కార్యముల చేతను నానా విధములైన అద్భుతముల చేతను వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను వారితో కూడ సాక్ష్య మిచ్చు చుండగా వినిన వారి చేత మనకు ధృడపరచబడెను" అని చెప్పబడెను.


గనుక వాక్యమును స్థిరపరచుటకు, ధృడపరచుటకు అద్భుతములు చేయబడెను. వాక్యము గ్రంధస్థము చేయబడి మనకీయబడింది.

కొందరు నేడు కూడ అద్భుతములు చేయు చున్నట్లు చెప్పుకొనుచున్నారు. అట్లయితే వారు నిజంగా చేస్తున్నారా? వారు అద్భుతములు చేయుచున్నట్లు నీవను

కొనుచున్న యెడల నిన్ను నీవే దిగువ రీతిగా ప్రశ్నించుకో :

1. యిది నిజంగా అద్భుతం అని చెప్పగలిగే అద్భుతాన్ని నేనెన్నడయినా చూచానా?

2. ఎవడైనా తుఫానును గద్దించి దానిని ఆపడం ఎన్నడైనా చూసానా?



3. నేనెరిగిన పుట్టు గ్రుడ్డివాడు ఎన్నడయినా అద్భుత రీతిగా చూపుపొందుట చూసానా?

4. నలుబది సంవత్సరములు మట్టుకు నేనెరిగిన కుంటివాడెవడైనా అద్భుత రీతిగా స్వస్థపరచబడుట చూసానా?

5. చనిపోయిన నాలుగు దినములు మట్టుకు సమాధిలో యున్నవాడు తిరిగి లేపబడుట ఎన్నడైనా చూసానా?

యేసును ఆయన అపొస్తలులును అనేక జనసమూహములు యెదుట అద్భుతములు చేసారు. వారు కండ్లారా చూసారు, దేవుని మహిమ పర్చారు. అవి నిజంగా అద్భుతములని ఆ ప్రజలకు తెలుసు. అయితే అట్టి రుజువులేమీ నేడు కొందరు జరిగించు చున్న అద్భుతములకు లేనే లేవు.

యేసు చెప్పిన అద్భుతములు ద్వారా ప్రజలాయన యందు విశ్వాసముంచునట్లు వాటి రికార్డు గ్రంథములో మనకున్నది. క్రొత్త నిబంధనలో అపొస్తలులు యొక్క మాటలు అద్భుత రీతిగా అందించబడి దృఢపర్చబడ్డాయి. అద్భుతముల యొక్క ప్రయోజనం - యేసు దేవుని కుమారుడని నిరూపించడానికి, ఆయని చిత్తాన్ని బయలు పర్చడానికి, దాన్ని దృఢపర్చడానికి. ఇవన్నీ సంపూర్తి చేయబడ్డాయి. అందువలన అద్భుతములు యొక్క ప్రయోజనం నేడు లేదు.

1 కొరింథీ 13:8-10లో అపొ.పౌలు, "పూర్ణమైనది వచ్చినప్పుడు" అద్భుతములు అంతమవుతాయని చెప్పాడు. అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలుకడగా ఉండు వాడెవడో వాడు విని మరచువాడు కాక క్రియను చేయువాడై యుండి తన క్రియలో ధన్యుడగును" అని యాకోబు క్రొత్త నిబంధనను గూర్చి చెప్పాడు (యాకోబు 1:25). ''పూర్ణమైనది వచ్చినప్పుడు'' అనగా సంపూర్ణమైన క్రొత్త నిబంధన వచ్చేసింది. అది క్రీస్తు యొక్క సంపూర్ణనియనుము, క్రొత్త నిబంధన (యోహాను 16:12-13; 2పేతురు 1:3). అది ఒక్కమారే అప్పగింపబడింది (యూదా:3). నేడు ప్రజలు దానిలోకి తేరి చూచి దేవుని చిత్తాన్ని, ఆయనతో యుండుటకు నిత్య జీవమార్గాన్ని తెలిసికొన గలరు.

- ఎ.ఎ. విూక్స్

# గొప్ప సంగతులు
## (Great Thing)


- *J.C.Choate*

| | | | |
|---|---|---|---|
| 1. | దేవుడు | - | సృష్టికర్త (ఆది.కా. 1:1) |
| 2. | క్రీస్తు | - | రక్షకుడు (రోమా 5:8) |
| 3. | సంఘము | - | క్రీస్తు శరీరము (ఎఫెసీ 1:22,23) |
| 4. | సువార్త | - | దేవుని శక్తి (రోమా 1:16) |
| 5. | రక్తము | - | విమోచన (రోమా 1:7) |
| 6. | క్రైస్తవుడు | - | శ్రేష్టనామము (1పేతురు 4:16) |
| 7. | ఆత్మ | - | దేవునిది (ఆదికా. 2:7) |
| 8. | బైబిలు | - | మార్గదర్శి (1తిమో 3:16,17) |
| 9. | పాపము | - | నాశనము చేయునది (రోమా 6:23) |
| 10. | సాతాను | - | అపవాది, విరోధి (1పేతురు 5:8) |
| 11. | మరణము | - | శత్రువు (1కొరింథీ 15:26) |
| 12. | పరలోకము | - | నిత్యగృహము (యోహాను 14:1-3) |
| 13. | నరకము | - | నిత్యమరణము (మత్త 25:41) |

- జె.సి.చోట్.

# Answers to Puzzles

## The Book of Mark for adults




(From Page 30)

## Who Am I?

(From Page 44)




## *Verse Search – 2* (From Page 62)

1. Cana; Galilee
2. A wedding
3. Mary; mother
4. Jesus; His disciples; wedding
5. In order to qualify to be His apostles.
6. They ran out of wine.
7. (1) Jesus (2) Mary (3) the servants (4) the master of the feast (5) the bridegroom (6) the disciples
8. True
9. First
10. (2)
11. They were making God's house a place of buying and selling.
12. This temple; three days I; raise
13. death; resurrection

**FOR FURTHER INFORMATION, PLEASE CONTACT:**

## HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

**TELUGU** : Sunday, Monday, Wednesday & Thursday, **2:00P.M.-2:15 P.M.**

**T.V.** : Every Saturday 6:30 a.m.on Teja Channel. Every Tuesday 6.30a.m. MAA - TV Speaker : **Joshua Gootam,** P.O.Box 80, **Kakinada**-533001.

**HINDI** : Sunday 6:45 p.m. 7:00 p.m. and Thursday, 6.45 p.m. 7:00 p.m. Speaker, **Sunny David,** P.O.Box 3815, New Delhi-110049

**TAMIL** : Monday, Tuesday, Wednesday, Thursday, Friday 5:30 p.m. to 5:45 p.m. Speaker, **P.R.Swamy,** P.O. Box 8405, Bangalore-560084.

**MALAYALAM** : Friday, 3:45 p.m.. - 4:00 p.m. Speaker : **P.K.Varghese,** P.O.Box 5540 Thrivandrum-695043 (Kerala).

**PAITE** : Sunday 8-00 pm.Speaker, **KamlianPao,** P.O.Box 56, Churachandpur, Manipur-795128

Please write to these addresses for Bible correspondence courses,magazines, and other Christian literature in your language.

***ALL OF THESE PROGRAMMES ARE SPONSORED BY CHURCHES OF CHRIST.***